
BIBLE Nestam

Disciples of JESUS

yehOshuva

# Telugu English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

# Table of Contents

adhyaayamu 1 ....3
adhyaayamu 2 ....8
adhyaayamu 3 ....14
adhyaayamu 4 ....19
adhyaayamu 5 ....24
adhyaayamu 6 ....28
adhyaayamu 7 ....35
adhyaayamu 8 ....42
adhyaayamu 9 ....50
adhyaayamu 10 ....56
adhyaayamu 11 ....66
adhyaayamu 12 ....72
adhyaayamu 13 ....77
adhyaayamu 14 ....84
adhyaayamu 15 ....88
adhyaayamu 16 ....97
adhyaayamu 17 ....100
adhyaayamu 18 ....105
adhyaayamu 19 ....111
adhyaayamu 20 ....119
adhyaayamu 21 ....122
adhyaayamu 22 ....130
adhyaayamu 23 ....139
adhyaayamu 24 ....144


BIBLE Nestam

*Disciples of JESUS*

# yehOshuva

# adhyaayamu 1

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 1:1 యెహోవా సేవకుడైన మోషే మృతినొందిన తరువాత, యెహోవా నూను కుమారుడును మోషే పరిచారకుడునైన యెహోషువకు ఈలాగు సెలవిచ్చెను నా సేవకుడైన మోషే మృతినొందెను.

yehO 1:1 yehOvaa saevakuDaina mOshae mRtinoMdina taruvaata, yehOvaa noonu kumaaruDunu mOshae parichaarakuDunaina yehOshuvaku eelaagu selavichchenu naa saevakuDaina mOshae mRtinoMdenu.

యెహో 1:2 కాబట్టి నీవు లేచి, నీవును ఈ జనులందరును ఈ యొర్దాను నది దాటి నేను ఇశ్రాయేలీయుల కిచ్చుచున్న దేశమునకు వెళ్లుడి.

yehO 1:2 kaabaTTi neevu laechi, neevunu ee janulaMdarunu ee yordaanu nadi daaTi naenu iSraayaeleeyula kichchuchunna daeSamunaku veLluDi.

యెహో 1:3 నేను మోషేతో చెప్పినట్లు మీరు అడుగుపెట్టు ప్రతి స్థలమును మీకిచ్చుచున్నాను.

yehO 1:3 naenu mOshaetO cheppinaTlu meeru aDugupeTTu prati sthalamunu meekichchuchunnaanu.

యెహో 1:4 అరణ్యమును ఈ లెబానోను మొదలుకొని మహానదియైన యూఫ్రటీసు నది వరకును హిత్తీయుల దేశమంతయు పడమట మహా సముద్రమువరకును మీకు సరిహద్దు.

yehO 1:4 araNyamunu ee lebaanOnu modalukoni mahaanadiyaina yoophraTeesu nadi varakunu hitteeyula daeSamaMtayu paDamaTa mahaa samudramuvarakunu meeku sarihaddu.

యెహో 1:5 నీవు బ్రదుకు దినములన్నిటను ఏ మనుష్యుడును నీ యెదుట నిలువలేక యుండును; నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుందును.

yehO 1:5 neevu braduku dinamulanniTanu ae manushyuDunu nee yeduTa niluvalaeka yuMDunu; naenu mOshaeku tODaiyuMDinaTlu neekunu tODaiyuMdunu.

యెహో 1:6 నిన్ను విడువను నిన్ను ఎడబాయను, నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము. వారికిచ్చెదనని నేను వారి పితరులతో ప్రమాణము చేసిన యీ దేశమును నిశ్చయముగా నీవు ఈ ప్రజల స్వాధీనము చేసెదవు.

yehO 1:6 ninnu viDuvanu ninnu eDabaayanu, nibbaramu galigi dhairyamugaa nuMDumu. vaarikichchedanani naenu vaari pitarulatO pramaaNamu chaesina yee daeSamunu niSchayamugaa neevu ee prajala svaadheenamu chaesedavu.

యెహో 1:7 అయితే నీవు నిబ్బరము గలిగి జాగ్రత్తపడి బహు ధైర్యముగానుండి, నా సేవకుడైన మోషే నీకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రమంతటి చొప్పున చేయవలెను. నీవు నడుచు ప్రతి మార్గమున చక్కగా ప్రవర్తించునట్లు నీవు దానినుండి కుడికి గాని యెడమకు గాని తొలగకూడదు.

yehO 1:7 ayitae neevu nibbaramu galigi jaagrattapaDi bahu dhairyamugaanuMDi, naa saevakuDaina mOshae neeku aaj~naapiMchina dharmaSaastramaMtaTi choppuna chaeyavalenu. neevu naDuchu prati maargamuna chakkagaa pravartiMchunaTlu neevu daaninuMDi kuDiki gaani yeDamaku gaani tolagakooDadu.

యెహో 1:8 ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు.

yehO 1:8 ee dharmaSaastragraMthamunu neevu bOdhiMpaka tappipOkooDadu. daanilO vraayabaDina vaaTanniTi prakaaramu chaeyuTaku neevu jaagrattapaDunaTlu divaaraatramu daani dhyaaniMchina yeDala nee maargamunu vardhillajaesikoni chakkagaa pravartiMchedavu.

యెహో 1:9 నేను నీకాజ్ఞ యిచ్చియున్నాను గదా, నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము, దిగులు పడకుము జడియకుము. నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుండును.

yehO 1:9 naenu neekaaj~na yichchiyunnaanu gadaa, nibbaramu galigi dhairyamugaa nuMDumu, digulu paDakumu jaDiyakumu. neevu naDuchu maargamaMtaTilO nee daevuDaina yehOvaa neeku tODaiyuMDunu.

యెహో 1:10 కాగా యెహోషువ ప్రజల నాయకులకు ఈలాగు ఆజ్ఞాపించెను మీరు పాళెములోనికి పోయి జనులతో ఈ మాట చెప్పుడి

yehO 1:10 kaagaa yehOshuva prajala naayakulaku eelaagu aaj~naapiMchenu meeru paaLemulOniki pOyi janulatO ee maaTa cheppuDi

యెహో 1:11 మీరు స్వాధీనపరచుకొనుటకు మీ దేవుడైన యెహోవా మీకిచ్చుచున్న దేశమును స్వాధీనపరచుకొనబోవుటకై మూడు దినములలోగా మీరు ఈ యొర్దానును దాటవలెను. గనుక ఆహారమును సిద్ధపరచుకొనుడి.

yehO 1:11 meeru svaadheenaparachukonuTaku mee daevuDaina yehOvaa meekichchuchunna daeSamunu svaadheenaparachukonabOvuTakai

mooDu dinamulalOgaa meeru ee yordaanunu daaTavalenu. ganuka aahaaramunu siddhaparachukonuDi.

యెహో 1:12 మరియు రూబేనీయులకును గాదీయులకును మనష్షే అర్ధగోత్రపు వారికిని యెహోషువ యీలాగు ఆజ్ఞాపించెను.

yehO 1:12 mariyu roobaeneeyulakunu gaadeeyulakunu manashshae ardhagOtrapu vaarikini yehOshuva yeelaagu aaj~naapiMchenu.

యెహో 1:13 యెహోవా సేవకుడైన మోషే మీ కాజ్ఞాపించిన సంగతి జ్ఞాపకము చేసికొనుడి, ఎట్లనగా మీ దేవుడైన యెహోవా మీకు విశ్రాంతి కలుగజేయుచున్నాడు; ఆయన ఈ దేశమును మీకిచ్చును.

yehO 1:13 yehOvaa saevakuDaina mOshae mee kaaj~naapiMchina saMgati j~naapakamu chaesikonuDi, eTlanagaa mee daevuDaina yehOvaa meeku viSraaMti kalugajaeyuchunnaaDu; aayana ee daeSamunu meekichchunu.

యెహో 1:14 మీ భార్యలును మీ పిల్లలును మీ ఆస్తియు యొర్దాను అవతల మోషే మీకిచ్చిన యీ దేశమున నివసింపవలెను గాని, పరాక్రమవంతులును శూరులునైన మీరందరు యుద్ధసన్నద్ధులై మీ సహోదరులకు ముందుగా

yehO 1:14 mee bhaaryalunu mee pillalunu mee aastiyu yordaanu avatala mOshae meekichchina yee daeSamuna nivasiMpavalenu gaani, paraakramavaMtulunu Soorulunaina meeraMdaru yuddhasannaddhulai mee sahOdarulaku muMdugaa

యెహో 1:15 నది దాటి, యెహోవా మీకు దయచేసినట్లు మీ సహోదరులకును విశ్రాంతి దయచేయువరకు, అనగా మీ దేవుడైన యెహోవా వారికిచ్చు దేశమును స్వాధీనపరచుకొనువరకు మీరును సహాయము చేయవలెను. అప్పుడు తూర్పున యొర్దాను ఇవతల యెహోవా సేవకుడైన మోషే మీకిచ్చిన మీ స్వాస్థ్యమైన దేశమునకు మీరు తిరిగివచ్చి దాని స్వాధీనపరచుకొందురు.

yehO 1:15 nadi daaTi, yehOvaa meeku dayachaesinaTlu mee sahOdarulakunu viSraaMti dayachaeyuvaraku, anagaa mee daevuDaina yehOvaa vaarikichchu daeSamunu svaadheenaparachukonuvaraku meerunu sahaayamu chaeyavalenu. appuDu toorpuna yordaanu ivatala yehOvaa saevakuDaina mOshae meekichchina mee svaasthyamaina daeSamunaku meeru tirigivachchi daani svaadheenaparachukoMduru.

యెహో 1:16 అందుకు వారు నీవు మా కాజ్ఞాపించినదంతయు మేము చేసెదము, నీవు మమ్ము నెక్కడికి పంపుదువో అక్కడికి పోదుము;

yehO 1:16 aMduku vaaru neevu maa kaaj~naapiMchinadaMtayu maemu chaesedamu, neevu mammu nekkaDiki paMpuduvO akkaDiki pOdumu;

యెహో 1:17 మోషే చెప్పిన ప్రతి మాట మేము వినినట్లు నీ మాట విందుము; నీ దేవుడైన యెహోవా మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుండును గాక.

yehO 1:17 mOshae cheppina prati maaTa maemu vininaTlu nee maaTa viMdumu; nee daevuDaina yehOvaa mOshaeku tODaiyuMDinaTlu neekunu tODaiyuMDunu gaaka.

యెహో 1:18 నీమీద తిరుగబడి నీవు వారికి ఆజ్ఞాపించు ప్రతి విషయములో నీ మాట వినని వారందరు మరణశిక్ష నొందుదురు; నీవు నిబ్బరము గలిగి ధైర్యము తెచ్చుకొనవలెనని యెహోషువకు ఉత్తరమిచ్చిరి.

yehO 1:18 neemeeda tirugabaDi neevu vaariki aaj~naapiMchu prati vishayamulO nee maaTa vinani vaaraMdaru maraNaSiksha noMduduru; neevu nibbaramu galigi dhairyamu techchukonavalenani yehOshuvaku uttaramichchiri.


BIBLE Nestam

Disciples of JESUS

# yehOshuva

## adhyaayamu 2

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 2:1 నూను కుమారుడైన యెహోషువ వేగులవారైన యిద్దరు మనుష్యులను పిలిపించి మీరు పోయి ఆ దేశమును ముఖ్యముగా యెరికోను చూడుడని వారితో చెప్పి, షిత్తీమునొద్దనుండి వారిని రహస్యముగా పంపెను. వారు వెళ్లి రాహాబను నొక వేశ్య యింట చేరి అక్కడ దిగగా

yehO 2:1 noonu kumaaruDaina yehOshuva vaegulavaaraina yiddaru manushyulanu pilipiMchi meeru pOyi aa daeSamunu mukhyamugaa yerikOnu chooDuDani vaaritO cheppi, shitteemunoddanuMDi vaarini rahasyamugaa paMpenu. vaaru veLli raahaabanu noka vaeSya yiMTa chaeri akkaDa digagaa

యెహో 2:2 దేశమును వేగు చూచుటకు ఇశ్రాయేలీయుల యొద్దనుండి మనుష్యులు రాత్రివేళ ఇక్కడికి వచ్చిరని యెరికో రాజునకు వర్తమానము వచ్చెను.

yehO 2:2 daeSamunu vaegu choochuTaku iSraayaeleeyula yoddanuMDi manushyulu raatrivaeLa ikkaDiki vachchirani yerikO raajunaku vartamaanamu vachchenu.

యెహో 2:3 అతడు నీయొద్దకు వచ్చి నీ యింట చేరిన ఆ మనుష్యులను వెలుపలికి తీసికొనిరమ్ము; వారు ఈ దేశమంతటిని వేగు చూచుటకై వచ్చిరని చెప్పుటకు రాహాబు నొద్దకు మనుష్యులను పంపగా

yehO 2:3 ataDu neeyoddaku vachchi nee yiMTa chaerina aa manushyulanu velupaliki teesikonirammu; vaaru ee daeSamaMtaTini vaegu choochuTakai vachchirani cheppuTaku raahaabu noddaku manushyulanu paMpagaa

యెహో 2:4 ఆ స్త్రీ ఆ యిద్దరు మనుష్యులను తోడుకొని వారిని దాచిపెట్టి మనుష్యులు నాయొద్దకు వచ్చిన మాట నిజమే,

yehO 2:4 aa stree aa yiddaru manushyulanu tODukoni vaarini daachipeTTi manushyulu naayoddaku vachchina maaTa nijamae,

యెహో 2:5 వారెక్కడనుండి వచ్చిరో నేనెరుగను; చీకటి పడుచుండగా గవిని వేయబడు వేళను ఆ మనుష్యులు వెలుపలికి వెళ్లిరి, వారెక్కడికి పోయిరో నేనెరుగను; మీరు వారిని శీఘ్రముగా తరిమితిరా పట్టుకొందురు

yehO 2:5 vaarekkaDanuMDi vachchirO naeneruganu; cheekaTi paDuchuMDagaa gavini vaeyabaDu vaeLanu aa manushyulu velupaliki veLliri, vaarekkaDiki pOyirO naeneruganu; meeru vaarini Seeghramugaa tarimitiraa paTTukoMduru

యెహో 2:6 అని చెప్పి తన మిద్దెమీదికి ఆ యిద్దరిని ఎక్కించి దానిమీద రాశి వేసియున్న జనుపకట్టెలో వారిని దాచిపెట్టెను.

yehO 2:6 ani cheppi tana middemeediki aa yiddarini ekkiMchi daanimeeda raaSi vaesiyunna janupakaTTelO vaarini daachipeTTenu.

యెహో 2:7 ఆ మనుష్యులు యొర్దాను దాటు రేవుల మార్గముగా వారిని తరిమిరి; తరుమపోయిన మనుష్యులు బయలువెళ్లిన తోడనే గవిని వేయబడెను.

yehO 2:7 aa manushyulu yordaanu daaTu raevula maargamugaa vaarini tarimiri; tarumapOyina manushyulu bayaluveLlina tODanae gavini vaeyabaDenu.

యెహో 2:8 ఆ వేగులవారు పండుకొనక మునుపు, ఆమె వారున్న మిద్దెమీదికెక్కి వారితో ఇట్లనెను.

yehO 2:8 aa vaegulavaaru paMDukonaka munupu, aame vaarunna middemeedikekki vaaritO iTlanenu.

యెహో 2:9 యెహోవా ఈ దేశమును మీకిచ్చుచున్నాడనియు, మీవలన మాకు భయము పుట్టుననియు, మీ భయమువలన ఈ దేశనివాసులందరికి ధైర్యము చెడుననియు నేనెరుగుదును.

yehO 2:9 yehOvaa ee daeSamunu meekichchuchunnaaDaniyu, meevalana maaku bhayamu puTTunaniyu, mee bhayamuvalana ee daeSanivaasulaMdariki dhairyamu cheDunaniyu naenerugudunu.

యెహో 2:10 మీరు ఐగుప్తు దేశములోనుండి వచ్చినప్పుడు మీ యెదుట యెహోవా యెఱ్ఱసముద్రపు నీరును ఏలాగు ఆరిపోచేసెనో, యొర్దాను తీరముననున్న అమోరీయుల యిద్దరు రాజులైన సీహోనుకును ఓగుకును మీరేమి చేసితిరో, అనగా మీరు వారిని ఏలాగు నిర్మూలము చేసితిరో ఆ సంగతి మేము వింటిమి.

yehO 2:10 meeru aiguptu daeSamulOnuMDi vachchinappuDu mee yeduTa yehOvaa ye~r~rasamudrapu neerunu aelaagu aaripOchaesenO, yordaanu teeramunanunna amOreeyula yiddaru raajulaina seehOnukunu Ogukunu meeraemi chaesitirO, anagaa meeru vaarini aelaagu nirmoolamu chaesitirO aa saMgati maemu viMTimi.

యెహో 2:11 మేము వినినప్పుడు మా గుండెలు కరిగిపోయెను. మీ దేవుడైన యెహోవా పైన ఆకాశమందును క్రింద భూమియందును దేవుడే. మీ యెదుట ఎట్టి మనుష్యులకైనను ధైర్యమేమాత్రము ఉండదు.

yehO 2:11 maemu vininappuDu maa guMDelu karigipOyenu. mee daevuDaina yehOvaa paina aakaaSamaMdunu kriMda bhoomiyaMdunu daevuDae. mee yeduTa eTTi manushyulakainanu dhairyamaemaatramu uMDadu.

యెహో 2:12 నేను మీకు ఉపకారము చేసితిని గనుక మీరును నా తండ్రి యింటికి ఉపకారము చేసి నాకు నిజమైన ఆనవాలును ఇచ్చి

yehO 2:12 naenu meeku upakaaramu chaesitini ganuka meerunu naa taMDri yiMTiki upakaaramu chaesi naaku nijamaina aanavaalunu ichchi

యెహో 2:13 నా తండ్రియు నా తల్లియు నా అన్నదమ్ములును నా అక్కచెల్లెండ్రును వారికి కలిగి యున్నవారందరును చావకుండ బ్రదుకనిచ్చి రక్షించునట్లుగా దయచేసి యెహోవా తోడని ప్రమాణము చేయుడనెను.

yehO 2:13 naa taMDriyu naa talliyu naa annadammulunu naa akkachelleMDrunu vaariki kaligi yunnavaaraMdarunu chaavakuMDa bradukanichchi rakshiMchunaTlugaa dayachaesi yehOvaa tODani pramaaNamu chaeyuDanenu.

యెహో 2:14 అందుకు ఆ మనుష్యులు ఆమెతో నీవు మా సంగతి వెల్లడి చేయనియెడల మీరు చావకుండునట్లు మీ ప్రాణములకు బదులుగా మా ప్రాణమిచ్చెదము, యెహోవా ఈ దేశమును మాకిచ్చునప్పుడు నిజముగా మేము నీకు ఉపకారము చేసెదమనిరి.

yehO 2:14 aMduku aa manushyulu aametO neevu maa saMgati vellaDi chaeyaniyeDala meeru chaavakuMDunaTlu mee praaNamulaku badulugaa maa praaNamichchedamu, yehOvaa ee daeSamunu maakichchunappuDu nijamugaa maemu neeku upakaaramu chaesedamaniri.

యెహో 2:15 ఆమె యిల్లు పట్టణపు ప్రాకారముమీద నుండెను, ఆమె ప్రాకారము మీద నివసించునది గనుక త్రాడువేసి కిటికి ద్వారా వారిని దింపెను.

yehO 2:15 aame yillu paTTaNapu praakaaramumeeda nuMDenu, aame praakaaramu meeda nivasiMchunadi ganuka traaDuvaesi kiTiki dvaaraa vaarini diMpenu.

యెహో 2:16 ఆమె మిమ్మును తరుమబోయినవారు మీకెదురుగా వచ్చెదరేమో, మీరు కొండలకు వెళ్లి తరుమబోయిన వారు తిరిగి వచ్చువరకు మూడుదినములు అచ్చట దాగియుండుడి, తరువాత మీ త్రోవను వెళ్లుడని వారితో అనగా

yehO 2:16 aame mimmunu tarumabOyinavaaru meekedurugaa vachchedaraemO, meeru koMDalaku veLli tarumabOyina vaaru tirigi vachchuvaraku mooDudinamulu achchaTa daagiyuMDuDi, taruvaata mee trOvanu veLluDani vaaritO anagaa

యెహో 2:17 ఆ మనుష్యులు ఆమెతో ఇట్లనిరి యిదిగో మేము ఈ దేశమునకు వచ్చువారము గనుక నీవు మాచేత చేయించిన యీ ప్రమాణము విషయమై మేము నిర్దోషులమగునట్లు

yehO 2:17 aa manushyulu aametO iTlaniri yidigO maemu ee daeSamunaku vachchuvaaramu ganuka neevu maachaeta chaeyiMchina yee pramaaNamu vishayamai maemu nirdOshulamagunaTlu

యెహో 2:18 నీవు మమ్మును దించిన ఈ కిటికీకి ఈ ఎఱ్ఱని దారమును కట్టి, నీ తండ్రిని నీ తల్లిని నీ అన్నదమ్ములను నీ తండ్రి యింటివారినందరిని నీయింట చేర్చుకొనుము.

yehO 2:18 neevu mammunu diMchina ee kiTikeeki ee e~r~rani daaramunu kaTTi, nee taMDrini nee tallini nee annadammulanu nee taMDri yiMTivaarinaMdarini neeyiMTa chaerchukonumu.

యెహో 2:19 నీ యింటి ద్వారములలోనుండి వెలుపలికి వచ్చువాడు తన ప్రాణమునకు తానే ఉత్తరవాది, మేము నిర్దోషులమగుదుము. అయితే నీయొద్ద నీ యింటనున్న యెవనికే గాని యే అపాయమైనను తగిలినయెడల దానికి మేమే ఉత్తరవాదులము.

yehO 2:19 nee yiMTi dvaaramulalOnuMDi velupaliki vachchuvaaDu tana praaNamunaku taanae uttaravaadi, maemu nirdOshulamagudumu. ayitae neeyodda nee yiMTanunna yevanikae gaani yae apaayamainanu tagilinayeDala daaniki maemae uttaravaadulamu.

యెహో 2:20 నీవు మా సంగతి వెల్లడి చేసినయెడల నీవు మాచేత చేయించిన యీ ప్రమాణము విషయములో మేము దోషులము కామనిరి.

yehO 2:20 neevu maa saMgati vellaDi chaesinayeDala neevu maachaeta chaeyiMchina yee pramaaNamu vishayamulO maemu dOshulamu kaamaniri.

యెహో 2:21 అందుకు ఆమె మీ మాటచొప్పున జరుగును గాక అని చెప్పి వారిని వెళ్లనంపెను. వారు వెళ్లిన తరువాత ఆమె ఆ తొగరుదారమును కిటికీకి కట్టెను.

yehO 2:21 aMduku aame mee maaTachoppuna jarugunu gaaka ani cheppi vaarini veLlanaMpenu. vaaru veLlina taruvaata aame aa togarudaaramunu kiTikeeki kaTTenu.

యెహో 2:22 వారు వెళ్లి కొండలను చేరి తరుమువారు తిరిగి వచ్చువరకు మూడు దినములు అక్కడ నివసించిరి. తరుమువారు ఆ మార్గమందంతటను వారిని వెదకిరి గాని వారు కనబడలేదు.

yehO 2:22 vaaru veLli koMDalanu chaeri tarumuvaaru tirigi vachchuvaraku mooDu dinamulu akkaDa nivasiMchiri. tarumuvaaru aa maargamaMdaMtaTanu vaarini vedakiri gaani vaaru kanabaDalaedu.

యెహో 2:23 ఆ యిద్దరు మనుష్యులు తిరిగి కొండలనుండి దిగి నది దాటి నూను కుమారుడైన యెహోషువ యొద్దకు వచ్చి తమకు సంభవించినదంతయు అతనితో వివరించి చెప్పిరి.

yehO 2:23 aa yiddaru manushyulu tirigi koMDalanuMDi digi nadi daaTi noonu kumaaruDaina yehOshuva yoddaku vachchi tamaku saMbhaviMchinadaMtayu atanitO vivariMchi cheppiri.

యెహో 2:24 మరియు వారు ఆ దేశమంతయు యెహోవా మన చేతికి అప్పగించుచున్నాడు, మన భయముచేత ఆ దేశనివాసులందరికి ధైర్యము చెడియున్నదని యెహోషువతో ననిరి.


yehO 2:24 mariyu vaaru aa daeSamaMtayu yehOvaa mana chaetiki appagiMchuchunnaaDu, mana bhayamuchaeta aa daeSanivaasulaMdariki dhairyamu cheDiyunnadani yehOshuvatO naniri.

BIBLE Nestam
*Disciples of JESUS*

# yehOshuva

# adhyaayamu 3

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 3:1 యెహోషువ వేకువను లేచినప్పుడు అతడును ఇశ్రాయేలీయులందరును షిత్తీమునుండి బయలుదేరి యొర్దానుకు వచ్చి దానిని దాటకమునుపు అక్కడ నిలిచిరి.

yehO 3:1 yehOshuva vaekuvanu laechinappuDu ataDunu iSraayaeleeyulaMdarunu shitteemunuMDi bayaludaeri yordaanuku vachchi daanini daaTakamunupu akkaDa nilichiri.

యెహో 3:2 మూడు దినములైన తరువాత నాయకులు పాళెములో తిరుగుచు జనులకు ఈలాగున ఆజ్ఞాపించిరి

yehO 3:2 mooDu dinamulaina taruvaata naayakulu paaLemulO tiruguchu janulaku eelaaguna aaj~naapiMchiri

యెహో 3:3 మీరు మీ దేవుడైన యెహోవా నిబంధన మందసమును యాజకులైన లేవీయులు మోసికొనిపోవుట చూచునప్పుడు మీరున్న స్థలములోనుండి బయలుదేరి దాని వెంబడి వెళ్లవలెను.

yehO 3:3 meeru mee daevuDaina yehOvaa nibaMdhana maMdasamunu yaajakulaina laeveeyulu mOsikonipOvuTa choochunappuDu meerunna sthalamulOnuMDi bayaludaeri daani veMbaDi veLlavalenu.

యెహో 3:4 మీకును దానికిని దాదాపు రెండువేల కొలమూరల యెడముండవలెను. మీరు వెళ్లు త్రోవ మీరింతకు ముందుగా వెళ్లినది కాదు, మీరు దానిని గురుతుపట్టవలెను గనుక ఆ మందసమునకు సమీపముగా మీరు నడవరాదు.

yehO 3:4 meekunu daanikini daadaapu reMDuvaela kolamoorala yeDamuMDavalenu. meeru veLlu trOva meeriMtaku muMdugaa veLlinadi kaadu, meeru daanini gurutupaTTavalenu ganuka aa maMdasamunaku sameepamugaa meeru naDavaraadu.

యెహో 3:5 మరియు యెహోషువ రేపు యెహోవా మీ మధ్య అద్భుతకార్యములను చేయును గనుక మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనుడని జనులకు ఆజ్ఞ ఇచ్చెను.

yehO 3:5 mariyu yehOshuva raepu yehOvaa mee madhya adbhutakaaryamulanu chaeyunu ganuka mimmunu meeru pariSuddhaparachukonuDani janulaku aaj~na ichchenu.

యెహో 3:6 మీరు నిబంధన మందసమును ఎత్తికొని ప్రజల ముందర నడువుడని యాజకులకు అతడు సెలవియ్యగా వారు నిబంధన మందసమును ఎత్తికొని ప్రజల ముందర నడచిరి.

yehO 3:6 meeru nibaMdhana maMdasamunu ettikoni prajala muMdara naDuvuDani yaajakulaku ataDu selaviyyagaa vaaru nibaMdhana maMdasamunu ettikoni prajala muMdara naDachiri.

యెహో 3:7 అప్పుడు యెహోవా యెహోషువతో ఇట్లనెను నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుందునని ఇశ్రాయేలీయులందరు ఎరుగునట్లు నేడు వారి కన్నులయెదుట నిన్ను గొప్పచేయ మొదలుపెట్టెదను.

yehO 3:7 appuDu yehOvaa yehOshuvatO iTlanenu naenu mOshaeku tODaiyuMDinaTlu neekunu tODaiyuMdunani iSraayaeleeyulaMdaru erugunaTlu naeDu vaari kannulayeduTa ninnu goppachaeya modalupeTTedanu.

యెహో 3:8 మీరు యొర్దాను నీళ్లదరికి వచ్చి యొర్దానులో నిలువుడని నిబంధన మందసమును మోయు యాజకులకు ఆజ్ఞాపించుము.

yehO 3:8 meeru yordaanu neeLladariki vachchi yordaanulO niluvuDani nibaMdhana maMdasamunu mOyu yaajakulaku aaj~naapiMchumu.

యెహో 3:9 కాబట్టి యెహోషువ మీరు ఇక్కడికి వచ్చి మీ దేవుడైన యెహోవా మాటలు వినుడని ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించి

yehO 3:9 kaabaTTi yehOshuva meeru ikkaDiki vachchi mee daevuDaina yehOvaa maaTalu vinuDani iSraayaeleeyulaku aaj~naapiMchi

యెహో 3:10 వారితో యిట్లనెను సర్వలోకనాధుని నిబంధన మందసము మీకు ముందుగా యొర్దానును దాటబోవుచున్నది గనుక

yehO 3:10 vaaritO yiTlanenu sarvalOkanaadhuni nibaMdhana maMdasamu meeku muMdugaa yordaanunu daaTabOvuchunnadi ganuka

యెహో 3:11 జీవముగల దేవుడు మీ మధ్య నున్నాడనియు, ఆయన నిశ్చయముగా మీ యెదుటనుండి కనానీయులను హిత్తీయులను హివ్వీయులను పెరిజ్జీయులను గెర్గేషీయులను అమోరీయులను యెబూసీయులను వెళ్లగొట్టుననియు దీనివలన మీరు తెలిసికొందురు.

yehO 3:11 jeevamugala daevuDu mee madhya nunnaaDaniyu, aayana niSchayamugaa mee yeduTanuMDi kanaaneeyulanu hitteeyulanu hivveeyulanu perijjeeyulanu gergaesheeyulanu amOreeyulanu yebooseeyulanu veLlagoTTunaniyu deenivalana meeru telisikoMduru.

యెహో 3:12 కాబట్టి ప్రతి గోత్రమునకు ఒక్కొక మనుష్యుని ఇశ్రాయేలీయుల గోత్రములలోనుండి పన్నిద్దరు మనుష్యులను ఏర్పరచుకొనుడి.

yehO 3:12 kaabaTTi prati gOtramunaku okkoka manushyuni iSraayaeleeyula gOtramulalOnuMDi panniddaru manushyulanu aerparachukonuDi.

యెహో 3:13 సర్వలోకనాధుడగు యెహోవా నిబంధన మందసమును మోయు యాజకుల అరకాళ్లు యొర్దాను నీళ్లను ముట్టగానే యొర్దాను నీళ్లు, అనగా ఎగువనుండి పారు నీళ్లు ఆపబడి యేకరాశిగా నిలుచును.

yehO 3:13 sarvalOkanaadhuDagu yehOvaa nibaMdhana maMdasamunu mOyu yaajakula arakaaLlu yordaanu neeLlanu muTTagaanae yordaanu neeLlu, anagaa eguvanuMDi paaru neeLlu aapabaDi yaekaraaSigaa niluchunu.

యెహో 3:14 కోత కాలమంతయు యొర్దాను దాని గట్లన్నిటిమీద పొర్లి పారును; నిబంధన మందసమును మోయు యాజకులు జనులకు ముందు వెళ్లగా యొర్దానును దాటుటకై జనులు తమ గుడారములలోనుండి బయలుదేరిరి.

yehO 3:14 kOta kaalamaMtayu yordaanu daani gaTlanniTimeeda porli paarunu; nibaMdhana maMdasamunu mOyu yaajakulu janulaku muMdu veLlagaa yordaanunu daaTuTakai janulu tama guDaaramulalOnuMDi bayaludaeriri.

యెహో 3:15 అప్పుడు ఆ మందసమును మోయువారు యొర్దానులో దిగిన తరువాత మందసమును మోయు యాజకుల కాళ్లు నీటి అంచున మునగగానే

yehO 3:15 appuDu aa maMdasamunu mOyuvaaru yordaanulO digina taruvaata maMdasamunu mOyu yaajakula kaaLlu neeTi aMchuna munagagaanae

యెహో 3:16 పైనుండి పారు నీళ్లు బహు దూరమున సారెతానునొద్దనున్న ఆదామను పురమునకు దగ్గర ఏక రాశిగా నిలిచెను. లవణసముద్రమను అరాబా సముద్రమునకు పారునవి బొత్తిగా ఆపబడెను.

yehO 3:16 painuMDi paaru neeLlu bahu dooramuna saaretaanunoddanunna aadaamanu puramunaku daggara aeka raaSigaa nilichenu. lavaNasamudramanu araabaa samudramunaku paarunavi bottigaa aapabaDenu.

యెహో 3:17 జనులు యెరికో యెదుటను దాటగా యెహోవా నిబంధన మందసమును మోయు యాజకులు యొర్దానుమధ్య ఆరిన నేలను స్థిరముగా నిలిచిరి. జనులందరు యొర్దానును దాటుట తుదముట్టువరకు ఇశ్రాయేలీయులందరు ఆరిన నేలమీద దాటుచు వచ్చిరి.


yehO 3:17 janulu yerikO yeduTanu daaTagaa yehOvaa nibaMdhana maMdasamunu mOyu yaajakulu yordaanumadhya aarina naelanu sthiramugaa nilichiri. janulaMdaru yordaanunu daaTuTa tudamuTTuvaraku iSraayaeleeyulaMdaru aarina naelameeda daaTuchu vachchiri.

BIBLE Nestam
Disciples of JESUS

# yehOshuva

## adhyaayamu 4

# English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 4:1 జనులందరు యొర్దానును దాటుట తుదముట్టిన తరువాత యెహోవా యెహోషువతో నీలాగు సెలవిచ్చెను

yehO 4:1 janulaMdaru yordaanunu daaTuTa tudamuTTina taruvaata yehOvaa yehOshuvatO neelaagu selavichchenu

యెహో 4:2 ప్రతి గోత్రమునకు ఒక్కొక మనుష్యుని చొప్పున పన్నిద్దరు మనుష్యులను ఏర్పరచి

yehO 4:2 prati gOtramunaku okkoka manushyuni choppuna panniddaru manushyulanu aerparachi

యెహో 4:3 యాజకుల కాళ్లు నిలిచిన స్థలమున యొర్దాను నడుమనుండి పండ్రెండు రాళ్లను తీసి వాటిని ఇవతలకు తెచ్చి, మీరు ఈ రాత్రి బసచేయు చోట వాటిని నిలువబెట్టుడని వారికాజ్ఞాపించుము

yehO 4:3 yaajakula kaaLlu nilichina sthalamuna yordaanu naDumanuMDi paMDreMDu raaLlanu teesi vaaTini ivatalaku techchi, meeru ee raatri basachaeyu chOTa vaaTini niluvabeTTuDani vaarikaaj~naapiMchumu

యెహో 4:4 కావున యెహోషువ ఇశ్రాయేలీయులలో సిద్ధపరచిన పన్నిద్దరు మనుష్యులను, అనగా ప్రతి గోత్రమునకు ఒక్కొక్క మనుష్యుని పిలిపించి

yehO 4:4 kaavuna yehOshuva iSraayaeleeyulalO siddhaparachina panniddaru manushyulanu, anagaa prati gOtramunaku okkokka manushyuni pilipiMchi

యెహో 4:5 వారితో ఇట్లనెను యొర్దాను నడుమనున్న మీ దేవుడైన యెహోవా మందసము నెదుట దాటిపోయి, ఇశ్రాయేలీయుల గోత్రముల లెక్క చొప్పున ప్రతివాడును ఒక్కొక రాతిని తన భుజముమీద పెట్టుకొని తేవలెను.

yehO 4:5 vaaritO iTlanenu yordaanu naDumanunna mee daevuDaina yehOvaa maMdasamu neduTa daaTipOyi, iSraayaeleeyula gOtramula lekka choppuna prativaaDunu okkoka raatini tana bhujamumeeda peTTukoni taevalenu.

యెహో 4:6 ఇకమీదట మీ కుమారులు ఈ రాళ్లెందుకని అడుగునప్పుడు మీరు యెహోవా మందసము నెదుట యొర్దాను నీళ్లు ఏకరాశిగా ఆపబడెను.

yehO 4:6 ikameedaTa mee kumaarulu ee raaLleMdukani aDugunappuDu meeru yehOvaa maMdasamu neduTa yordaanu neeLlu aekaraaSigaa aapabaDenu.

యెహో 4:7 అది యొర్దానును దాటుచుండగా యొర్దాను నీళ్లు ఆపబడెను గనుక యీ రాళ్లు చిరకాలము వరకు ఇశ్రాయేలీయులకు జ్ఞాపకార్థముగా నుండునని వారితో చెప్పవలెను. అది మీకు ఆనవాలై యుండును,

yehO 4:7 adi yordaanunu daaTuchuMDagaa yordaanu neeLlu aapabaDenu ganuka yee raaLlu chirakaalamu varaku iSraayaeleeyulaku j~naapakaarthamugaa nuMDunani vaaritO cheppavalenu. adi meeku aanavaalai yuMDunu,

యెహో 4:8 అందుకే దీని చేయవలెను. యెహోషువ ఆజ్ఞాపించినట్లు ఇశ్రాయేలీయులు చేసిరి. యెహోవా యెహోషువతో చెప్పినట్లు వారు ఇశ్రాయేలీయుల గోత్రముల లెక్కచొప్పున యొర్దాను నడుమనుండి పండ్రెండు రాళ్లను తీసి తాము బసచేసిన చోటికి తెచ్చి అక్కడ నిలువబెట్టిరి.

yehO 4:8 aMdukae deeni chaeyavalenu. yehOshuva aaj~naapiMchinaTlu iSraayaeleeyulu chaesiri. yehOvaa yehOshuvatO cheppinaTlu vaaru iSraayaeleeyula gOtramula lekkachoppuna yordaanu naDumanuMDi paMDreMDu raaLlanu teesi taamu basachaesina chOTiki techchi akkaDa niluvabeTTiri.

యెహో 4:9 అప్పుడు యెహోషువ నిబంధన మందసమును మోయు యాజకుల కాళ్లు యొర్దాను నడుమ నిలిచిన చోట పండ్రెండు రాళ్లను నిలువబెట్టించెను. నేటివరకు అవి అక్కడ నున్నవి.

yehO 4:9 appuDu yehOshuva nibaMdhana maMdasamunu mOyu yaajakula kaaLlu yordaanu naDuma nilichina chOTa paMDreMDu raaLlanu niluvabeTTiMchenu. naeTivaraku avi akkaDa nunnavi.

యెహో 4:10 ప్రజలతో చెప్పవలెనని యెహోవా యెహోషువకు ఆజ్ఞాపించినదంతయు, అనగా మోషే యెహోషువకు ఆజ్ఞాపించినదంతయు, నెరవేరువరకు యాజకులు మందసమును మోయుచు యొర్దాను నడుమ నిలుచుండగా జనులు త్వరపడి దాటిరి.

yehO 4:10 prajalatO cheppavalenani yehOvaa yehOshuvaku aaj~naapiMchinadaMtayu, anagaa mOshae yehOshuvaku aaj~naapiMchinadaMtayu, neravaeruvaraku yaajakulu maMdasamunu mOyuchu yordaanu naDuma niluchuMDagaa janulu tvarapaDi daaTiri.

యెహో 4:11 జనులందరు దాటిన తరువాత వారు చూచుచుండగా యెహోవా మందసము మోయు యాజకులు దాటిరి.

yehO 4:11 janulaMdaru daaTina taruvaata vaaru choochuchuMDagaa yehOvaa maMdasamu mOyu yaajakulu daaTiri.

యెహో 4:12 మరియు ఇశ్రాయేలీయులు చూచుచుండగా రూబేనీయులును గాదీయులును మనష్షే అర్థగోత్రపు వారును మోషే వారితో చెప్పినట్లు యుద్ధసన్నద్ధులై దాటిరి.

yehO 4:12 mariyu iSraayaeleeyulu choochuchuMDagaa roobaeneeyulunu gaadeeyulunu manashshae ardhagOtrapu vaarunu mOshae vaaritO cheppinaTlu yuddhasannaddhulai daaTiri.

యెహో 4:13 సేనలో ఇంచుమించు నలువది వేలమంది యుద్ధసన్నద్ధులై యుద్ధము చేయుటకు యెహోవా సన్నిధిని యెరికో మైదానములకు దాటివచ్చిరి.

yehO 4:13 saenalO iMchumiMchu naluvadi vaelamaMdi yuddhasannaddhulai yuddhamu chaeyuTaku yehOvaa sannidhini yerikO maidaanamulaku daaTivachchiri.

యెహో 4:14 ఆ దినమున యెహోవా ఇశ్రాయేలీయులందరి యెదుట యెహోషువను గొప్ప చేసెను గనుక వారు మోషేను గౌరవపరచినట్లు అతని బ్రదుకు దినములన్నిటను అతని గౌరవపరచిరి.

yehO 4:14 aa dinamuna yehOvaa iSraayaeleeyulaMdari yeduTa yehOshuvanu goppa chaesenu ganuka vaaru mOshaenu gauravaparachinaTlu atani braduku dinamulanniTanu atani gauravaparachiri.

యెహో 4:15 యెహోవా సాక్ష్యపు మందసమును మోయు యాజకులకు యొర్దానులోనుండి యివతలికి రండని

yehO 4:15 yehOvaa saakshyapu maMdasamunu mOyu yaajakulaku yordaanulOnuMDi yivataliki raMDani

యెహో 4:16 ఆజ్ఞాపించుమని యెహోషువతో సెలవియ్యగా

yehO 4:16 aaj~naapiMchumani yehOshuvatO selaviyyagaa

యెహో 4:17 యెహోషువ యొర్దానులోనుండి యెక్కి రండని ఆ యాజకుల కాజ్ఞాపించెను.

yehO 4:17 yehOshuva yordaanulOnuMDi yekki raMDani aa yaajakula kaaj~naapiMchenu.

యెహో 4:18 యెహోవా నిబంధన మందసమును మోయు యాజకులు యొర్దాను నడుమనుండి యెక్కి వచ్చినప్పుడు ఆ యాజకుల అరకాళ్లు పొడినేలను నిలువగానే యొర్దాను నీళ్లు వాటిచోటికి ఎప్పటివలెనే మరలి దాని గట్లన్నిటి మీద పొర్లి పారెను.

yehO 4:18 yehOvaa nibaMdhana maMdasamunu mOyu yaajakulu yordaanu naDumanuMDi yekki vachchinappuDu aa yaajakula arakaaLlu

poDinaelanu niluvagaanae yordaanu neeLlu vaaTichOTiki eppaTivalenae marali daani gaTlanniTi meeda porli paarenu.

యెహో 4:19 మొదటి నెల పదియవ తేదిని జనులు యొర్దానులో నుండి యెక్కి వచ్చి యెరికో తూర్పు ప్రాంతమందలి గిల్గాలులో దిగగా

yehO 4:19 modaTi nela padiyava taedini janulu yordaanulO nuMDi yekki vachchi yerikO toorpu praaMtamaMdali gilgaalulO digagaa

యెహో 4:20 వారు యొర్దానులో నుండి తెచ్చిన పండ్రెండు రాళ్లను యెహోషువ గిల్గాలులో నిలువబెట్టించి

yehO 4:20 vaaru yordaanulO nuMDi techchina paMDreMDu raaLlanu yehOshuva gilgaalulO niluvabeTTiMchi

యెహో 4:21 ఇశ్రాయేలీయులతో ఇట్లనెను రాబోవు కాలమున మీ సంతతివారు ఈ రాళ్లెందుకని తమ తండ్రులను అడుగుదురు గదా;

yehO 4:21 iSraayaeleeyulatO iTlanenu raabOvu kaalamuna mee saMtativaaru ee raaLleMdukani tama taMDrulanu aDuguduru gadaa;

యెహో 4:22 అప్పుడు మీరు ఇశ్రాయేలీయులు ఆరిన నేలమీద ఈ యొర్దానును దాటిరి.

yehO 4:22 appuDu meeru iSraayaeleeyulu aarina naelameeda ee yordaanunu daaTiri.

యెహో 4:23 ఎట్లనగా యెహోవా బాహువు బలమైనదని భూనివాసులందరు తెలిసికొనుటకును,

yehO 4:23 eTlanagaa yehOvaa baahuvu balamainadani bhoonivaasulaMdaru telisikonuTakunu,

యెహో 4:24 మీరు ఎల్లప్పుడును మీ దేవుడైన యెహోవాయందు భయభక్తులు నిలుపుటకును, మేము దాటువరకు మీ దేవుడైన యెహోవా తానే మాయెదుట ఎఱ్ఱసముద్రమును ఎండచేసినట్లు మీరు దాటువరకు మీ యెదుట యొర్దాను నీళ్ళను ఎండచేసెనని చెప్పి యీ సంగతి వారికి తెలియపరచవలెను.

yehO 4:24 meeru ellappuDunu mee daevuDaina yehOvaayaMdu bhayabhaktulu nilupuTakunu, maemu daaTuvaraku mee daevuDaina yehOvaa taanae maayeduTa e~r~rasamudramunu eMDachaesinaTlu meeru daaTuvaraku mee yeduTa yordaanu neeLLanu eMDachaesenani cheppi yee saMgati vaariki teliyaparachavalenu.


BIBLE Nestam

Disciples of JESUS

# yehOshuva

# adhyaayamu 5

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 5:1 వారు దాటుచుండగా ఇశ్రాయేలీయుల యెదుటనుండి యెహోవా యొర్దాను నీళ్లను ఎండచేసిన సంగతి యొర్దానుకు పడమటి దిక్కుననున్న అమోరీయుల రాజులందరును సముద్రమునొద్దనున్న కనానీయుల రాజులందరును వినినప్పుడు వారి గుండెలు చెదరిపోయెను. ఇశ్రాయేలీయుల భయముచేత వారికిక ధైర్యమేమియు లేకపోయెను.

yehO 5:1 vaaru daaTuchuMDagaa iSraayaeleeyula yeduTanuMDi yehOvaa yordaanu neeLlanu eMDachaesina saMgati yordaanuku paDamaTi dikkunanunna amOreeyula raajulaMdarunu samudramunoddanunna kanaaneeyula raajulaMdarunu vininappuDu vaari guMDelu chedaripOyenu. iSraayaeleeyula bhayamuchaeta vaarikika dhairyamaemiyu laekapOyenu.

యెహో 5:2 ఆ సమయమున యెహోవా రాతికత్తులు చేయించుకొని మరల ఇశ్రాయేలీయులకు సున్నతి చేయించుమని యెహోషువకు ఆజ్ఞాపింపగా

yehO 5:2 aa samayamuna yehOvaa raatikattulu chaeyiMchukoni marala iSraayaeleeyulaku sunnati chaeyiMchumani yehOshuvaku aaj~naapiMpagaa

యెహో 5:3 యెహోషువ రాతికత్తులు చేయించుకొని సున్నతిగిరి అను స్థలము దగ్గర ఇశ్రాయేలీయులకు సున్నతి చేయించెను.

yehO 5:3 yehOshuva raatikattulu chaeyiMchukoni sunnatigiri anu sthalamu daggara iSraayaeleeyulaku sunnati chaeyiMchenu.

యెహో 5:4 యెహోషువ సున్నతి చేయించుటకు హేతువేమనగా, ఐగుప్తులోనుండి బయలుదేరిన వారందరిలో యుద్ధసన్నద్ధులైన పురుషులందరు ఐగుప్తు మార్గమున అరణ్యములో చనిపోయిరి.

yehO 5:4 yehOshuva sunnati chaeyiMchuTaku haetuvaemanagaa, aiguptulOnuMDi bayaludaerina vaaraMdarilO yuddhasannaddhulaina purushulaMdaru aiguptu maargamuna araNyamulO chanipOyiri.

యెహో 5:5 బయలుదేరిన పురుషులందరు సున్నతి పొందినవారే కాని ఐగుప్తులోనుండి బయలుదేరిన తరువాత అరణ్యమార్గమందు పుట్టిన వారిలో ఎవరును సున్నతి పొందియుండలేదు.

yehO 5:5 bayaludaerina purushulaMdaru sunnati poMdinavaarae kaani aiguptulOnuMDi bayaludaerina taruvaata araNyamaargamaMdu puTTina vaarilO evarunu sunnati poMdiyuMDalaedu.

యెహో 5:6 యెహోవా మనకు ఏ దేశమును ఇచ్చెదనని వారి పితరులతో ప్రమాణము చేసెనో, పాలు తేనెలు ప్రవహించు ఆ దేశమును తాను వారికి చూపింపనని యెహోవా ప్రమాణము చేసియుండెను గనుక ఐగుప్తులోనుండి వచ్చిన ఆ యోధులందరు యెహోవా మాట వినకపోయినందున వారు నశించువరకు ఇశ్రాయేలీయులు నలువది సంవత్సరములు అరణ్యములో సంచరించుచు వచ్చిరి.

yehO 5:6 yehOvaa manaku ae daeSamunu ichchedanani vaari pitarulatO pramaaNamu chaesenO, paalu taenelu pravahiMchu aa daeSamunu taanu vaariki choopiMpanani yehOvaa pramaaNamu chaesiyuMDenu ganuka aiguptulOnuMDi vachchina aa yOdhulaMdaru yehOvaa maaTa vinakapOyinaMduna vaaru naSiMchuvaraku iSraayaeleeyulu naluvadi saMvatsaramulu araNyamulO saMchariMchuchu vachchiri.

యెహో 5:7 ఆయన వారికి ప్రతిగా పుట్టించిన వారి కుమారులు సున్నతి పొందియుండలేదు గనుక వారికి సున్నతి చేయించెను; ఏలయనగా మార్గమున వారికి సున్నతి జరుగలేదు.

yehO 5:7 aayana vaariki pratigaa puTTiMchina vaari kumaarulu sunnati poMdiyuMDalaedu ganuka vaariki sunnati chaeyiMchenu; aelayanagaa maargamuna vaariki sunnati jarugalaedu.

యెహో 5:8 కాబట్టి ఆ సమస్త జనము సున్నతి పొందుట తీరిన తరువాత తాము బాగుపడువరకు పాళెములోని తమ చోట్ల నిలిచిరి.

yehO 5:8 kaabaTTi aa samasta janamu sunnati poMduTa teerina taruvaata taamu baagupaDuvaraku paaLemulOni tama chOTla nilichiri.

యెహో 5:9 అప్పుడు యెహోవా నేడు నేను ఐగుప్తు అవమానము మీ మీద నుండకుండ దొరలించివేసి యున్నానని యెహోషువతో ననెను. అందుచేత నేటివరకు ఆ చోటికి గిల్గాలను పేరు.

yehO 5:9 appuDu yehOvaa naeDu naenu aiguptu avamaanamu mee meeda nuMDakuMDa doraliMchivaesi yunnaanani yehOshuvatO nanenu. aMduchaeta naeTivaraku aa chOTiki gilgaalanu paeru.

యెహో 5:10 ఇశ్రాయేలీయులు గిల్గాలులో దిగి ఆ నెల పదునాలుగవ తేదిని సాయంకాలమున యెరికో మైదానములో పస్కా పండుగను ఆచరించిరి.

yehO 5:10 iSraayaeleeyulu gilgaalulO digi aa nela padunaalugava taedini saayaMkaalamuna yerikO maidaanamulO paskaa paMDuganu aachariMchiri.

యెహో 5:11 పస్కా పోయిన మరునాడు వారు ఈ దేశపు పంటను తినిరి. ఆ దినమందే వారు పొంగకయు వేచబడియునున్న భక్ష్యములను తినిరి.

yehO 5:11 paskaa pOyina marunaaDu vaaru ee daeSapu paMTanu tiniri. aa dinamaMdae vaaru poMgakayu vaechabaDiyununna bhakshyamulanu tiniri.

యెహో 5:12 మరునాడు వారు ఈ దేశపు పంటను తినుచుండగా మన్నా మానిపోయెను; అటుతరువాత ఇశ్రాయేలీయులకు మన్నా దొరకకపోయెను. ఆ సంవత్సరమున వారు కనానుదేశపు పంటను తినిరి.

yehO 5:12 marunaaDu vaaru ee daeSapu paMTanu tinuchuMDagaa mannaa maanipOyenu; aTutaruvaata iSraayaeleeyulaku mannaa dorakakapOyenu. aa saMvatsaramuna vaaru kanaanudaeSapu paMTanu tiniri.

యెహో 5:13 యెహోషువ యెరికో ప్రాంతమున నున్నప్పుడు అతడు కన్నులెత్తి చూడగా, దూసిన కత్తిచేత పట్టుకొనియున్న ఒకడు అతని యెదుట నిలిచియుండెను; యెహోషువ అతని యొద్దకు వెళ్లి నీవు మా పక్షముగా నున్నవాడవా, మా విరోధుల పక్షముగా నున్నవాడవా? అని అడుగగా

yehO 5:13 yehOshuva yerikO praaMtamuna nunnappuDu ataDu kannuletti chooDagaa, doosina kattichaeta paTTukoniyunna okaDu atani yeduTa nilichiyuMDenu; yehOshuva atani yoddaku veLli neevu maa pakshamugaa nunnavaaDavaa, maa virOdhula pakshamugaa nunnavaaDavaa? ani aDugagaa

యెహో 5:14 అతడు కాదు, యెహోవా సేనాధిపతిగా నేను వచ్చియున్నాననెను. యెహోషువ నేలమట్టుకు సాగిలపడి నమస్కారము చేసి నా యేలినవాడు తన దాసునికి సెలవిచ్చునదేమని అడిగెను.

yehO 5:14 ataDu kaadu, yehOvaa saenaadhipatigaa naenu vachchiyunnaananenu. yehOshuva naelamaTTuku saagilapaDi namaskaaramu chaesi naa yaelinavaaDu tana daasuniki selavichchunadaemani aDigenu.

యెహో 5:15 అందుకు యెహోవా సేనాధిపతి నీవు నిలిచియున్న యీ స్థలము పరిశుద్ధమైనది, నీ పాదరక్షలను తీసివేయుమని యెహోషువతో చెప్పగా యెహోషువ ఆలాగు చేసెను.

yehO 5:15 aMduku yehOvaa saenaadhipati neevu nilichiyunna yee sthalamu pariSuddhamainadi, nee paadarakshalanu teesivaeyumani yehOshuvatO cheppagaa yehOshuva aalaagu chaesenu.


BIBLE Nestam

Disciples of JESUS

# yehOshuva

## adhyaayamu 6

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 6:1 ఆ కాలమున ఇశ్రాయేలీయుల భయముచేత ఎవడును వెలుపలికి పోకుండను లోపలికి రాకుండను యెరికో పట్టణద్వారము గట్టిగా మూసివేయబడెను.

yehO 6:1 aa kaalamuna iSraayaeleeyula bhayamuchaeta evaDunu velupaliki pOkuMDanu lOpaliki raakuMDanu yerikO paTTaNadvaaramu gaTTigaa moosivaeyabaDenu.

యెహో 6:2 అప్పుడు యెహోవా యెహోషువతో ఇట్లనెను చూడుము; నేను యెరికోను దాని రాజును పరాక్రమముగల శూరులను నీచేతికి అప్పగించుచున్నాను.

yehO 6:2 appuDu yehOvaa yehOshuvatO iTlanenu chooDumu; naenu yerikOnu daani raajunu paraakramamugala Soorulanu neechaetiki appagiMchuchunnaanu.

యెహో 6:3 మీరందరు యుద్ధసన్నద్ధులై పట్టణమును ఆవరించి యొకమారు దాని చుట్టు తిరుగవలెను.

yehO 6:3 meeraMdaru yuddhasannaddhulai paTTaNamunu aavariMchi yokamaaru daani chuTTu tirugavalenu.

యెహో 6:4 ఆలాగు ఆరు దినములు చేయుచు రావలెను. ఏడుగురు యాజకులు పొట్టేలుకొమ్ము బూరలను పట్టుకొని ముందుగా నడువవలెను. ఏడవ దినమున మీరు ఏడు మారులు పట్టణము చుట్టు తిరుగుచుండగా ఆ యాజకులు బూరల నూదవలెను.

yehO 6:4 aalaagu aaru dinamulu chaeyuchu raavalenu. aeDuguru yaajakulu poTTaelukommu booralanu paTTukoni muMdugaa naDuvavalenu. aeDava dinamuna meeru aeDu maarulu paTTaNamu chuTTu tiruguchuMDagaa aa yaajakulu boorala noodavalenu.

యెహో 6:5 మానక ఆ కొమ్ములతో వారు ధ్వని చేయుచుండగా మీరు బూరలధ్వని వినునప్పుడు జనులందరు ఆర్భాటముగా కేకలు వేయవలెను, అప్పుడు ఆ పట్టణ ప్రాకారము కూలును గనుక జనులు తమ యెదుటికి చక్కగా ఎక్కుదురు అనెను.

yehO 6:5 maanaka aa kommulatO vaaru dhvani chaeyuchuMDagaa meeru booraladhvani vinunappuDu janulaMdaru aarbhaaTamugaa kaekalu vaeyavalenu, appuDu aa paTTaNa praakaaramu koolunu ganuka janulu tama yeduTiki chakkagaa ekkuduru anenu.

యెహో 6:6 నూను కుమారుడైన యెహోషువ యాజకులను పిలిపించి మీరు నిబంధన మందసమును ఎత్తికొని మోయుడి; ఏడుగురు యాజకులు యెహోవా మందసమునకు ముందుగా పొట్టేలుకొమ్ము బూరలను ఏడు పట్టుకొని నడువవలెనని వారితో చెప్పెను.

yehO 6:6 noonu kumaaruDaina yehOshuva yaajakulanu pilipiMchi meeru nibaMdhana maMdasamunu ettikoni mOyuDi; aeDuguru yaajakulu yehOvaa maMdasamunaku muMdugaa poTTaelukommu booralanu aeDu paTTukoni naDuvavalenani vaaritO cheppenu.

యెహో 6:7 మరియు అతడు మీరు సాగి పట్టణమును చుట్టుకొనుడనియు, యోధులు యెహోవా మందసమునకు ముందుగా నడవవలెననియు ప్రజలతో చెప్పెను.

yehO 6:7 mariyu ataDu meeru saagi paTTaNamunu chuTTukonuDaniyu, yOdhulu yehOvaa maMdasamunaku muMdugaa naDavavalenaniyu prajalatO cheppenu.

యెహో 6:8 యెహోషువ ప్రజల కాజ్ఞాపించిన తరువాత ఏడుగురు యాజకులు పొట్టేలుకొమ్ము బూరలను ఏడు యెహోవా సన్నిధిని పట్టుకొని సాగుచు, ఆ బూరలను ఊదుచుండగా యెహోవా నిబంధన మందసమును వారివెంట నడిచెను.

yehO 6:8 yehOshuva prajala kaaj~naapiMchina taruvaata aeDuguru yaajakulu poTTaelukommu booralanu aeDu yehOvaa sannidhini paTTukoni saaguchu, aa booralanu ooduchuMDagaa yehOvaa nibaMdhana maMdasamunu vaariveMTa naDichenu.

యెహో 6:9 యోధులు బూరల నూదుచున్న యాజకులకు ముందుగా నడిచిరి, దండు వెనుకటి భాగము మందసము వెంబడి వచ్చెను, యాజకులు వెళ్లుచు బూరలను ఊదుచుండిరి.

yehO 6:9 yOdhulu boorala nooduchunna yaajakulaku muMdugaa naDichiri, daMDu venukaTi bhaagamu maMdasamu veMbaDi vachchenu, yaajakulu veLluchu booralanu ooduchuMDiri.

యెహో 6:10 మరియు యెహోషువ మీరు కేకలు వేయుడని నేను మీతో చెప్పు దినము వరకు మీరు కేకలు వేయవద్దు. మీ కంఠధ్వని వినబడనీయవద్దు, మీ నోటనుండి యే ధ్వనియు రావలదు, నేను చెప్పునప్పుడే మీరు కేకలు వేయవలెనని జనులకు ఆజ్ఞ ఇచ్చెను.

yehO 6:10 mariyu yehOshuva meeru kaekalu vaeyuDani naenu meetO cheppu dinamu varaku meeru kaekalu vaeyavaddu. mee kaMThadhvani vinabaDaneeyavaddu, mee nOTanuMDi yae dhvaniyu raavaladu, naenu cheppunappuDae meeru kaekalu vaeyavalenani janulaku aaj~na ichchenu.

యెహో 6:11 అట్లు యెహోవా మందసము ఆ పట్టణమును చుట్టుకొని యొకమారు దానిచుట్టు తిరిగిన తరువాత వారు పాళెములో చొచ్చి రాత్రి పాళెములో గడిపిరి.

yehO 6:11 aTlu yehOvaa maMdasamu aa paTTaNamunu chuTTukoni yokamaaru daanichuTTu tirigina taruvaata vaaru paaLemulO chochchi raatri paaLemulO gaDipiri.

యెహో 6:12 ఉదయమున యెహోషువ లేవగా యాజకులు యెహోవా మందసమును ఎత్తికొని మోసిరి.

yehO 6:12 udayamuna yehOshuva laevagaa yaajakulu yehOvaa maMdasamunu ettikoni mOsiri.

యెహో 6:13 ఏడుగురు యాజకులు పొట్టేలుకొమ్ము బూరలను ఏడు పట్టుకొని, నిలువక యెహోవా మందసమునకు ముందుగా నడుచుచు బూరలు ఊదుచు వచ్చిరి, యోధులు వారికి ముందుగా నడిచిరి, దండు వెనుకటి భాగము యెహోవా మందసము వెంబడి వచ్చెను, యాజకులు వెళ్లుచు బూరలు ఊదుచు వచ్చిరి.

yehO 6:13 aeDuguru yaajakulu poTTaelukommu booralanu aeDu paTTukoni, niluvaka yehOvaa maMdasamunaku muMdugaa naDuchuchu booralu ooduchu vachchiri, yOdhulu vaariki muMdugaa naDichiri, daMDu venukaTi bhaagamu yehOvaa maMdasamu veMbaDi vachchenu, yaajakulu veLluchu booralu ooduchu vachchiri.

యెహో 6:14 అట్లు రెండవ దినమున వారొకమారు పట్టణము చుట్టు తిరిగి పాళెమునకు మరల వచ్చిరి. ఆరు దినములు వారు ఆలాగు చేయుచు వచ్చిరి.

yehO 6:14 aTlu reMDava dinamuna vaarokamaaru paTTaNamu chuTTu tirigi paaLemunaku marala vachchiri. aaru dinamulu vaaru aalaagu chaeyuchu vachchiri.

యెహో 6:15 ఏడవ దినమున వారు ఉదయమున చీకటితోనే లేచి యేడు మారులు ఆ ప్రకారముగానే పట్టణము చుట్టు తిరిగిరి; ఆ దినమున మాత్రమే వారు ఏడు మారులు పట్టణము చుట్టు తిరిగిరి

yehO 6:15 aeDava dinamuna vaaru udayamuna cheekaTitOnae laechi yaeDu maarulu aa prakaaramugaanae paTTaNamu chuTTu tirigiri; aa dinamuna maatramae vaaru aeDu maarulu paTTaNamu chuTTu tirigiri

యెహో 6:16 ఏడవమారు యాజకులు బూరలు ఊదగా యెహోషువ జనులకు ఈలాగు ఆజ్ఞ ఇచ్చెను కేకలు వేయుడి, యెహోవా ఈ పట్టణమును మీకు అప్పగించుచున్నాడు.

yehO 6:16 aeDavamaaru yaajakulu booralu oodagaa yehOshuva janulaku eelaagu aaj~na ichchenu kaekalu vaeyuDi, yehOvaa ee paTTaNamunu meeku appagiMchuchunnaaDu.

యెహో 6:17 ఈ పట్టణమును దీనిలో నున్నది యావత్తును యెహోవా వలన శపింపబడెను. రాహాబు అను వేశ్య మనము పంపిన దూతలను దాచిపెట్టెను గనుక ఆమెయు ఆ యింటనున్న వారందరును మాత్రమే బ్రదుకుదురు.

yehO 6:17 ee paTTaNamunu deenilO nunnadi yaavattunu yehOvaa valana SapiMpabaDenu. raahaabu anu vaeSya manamu paMpina dootalanu daachipeTTenu ganuka aameyu aa yiMTanunna vaaraMdarunu maatramae bradukuduru.

యెహో 6:18 శపింపబడిన దానిలో కొంచెమైనను మీరు తీసికొనినయెడల మీరు శాపగ్రస్తులై ఇశ్రాయేలీయుల పాళెమునకు శాపము తెప్పించి దానికి బాధ కలుగజేయుదురు గనుక శపింపబడిన దానిని మీరు ముట్టకూడదు.

yehO 6:18 SapiMpabaDina daanilO koMchemainanu meeru teesikoninayeDala meeru Saapagrastulai iSraayaeleeyula paaLemunaku Saapamu teppiMchi daaniki baadha kalugajaeyuduru ganuka SapiMpabaDina daanini meeru muTTakooDadu.

యెహో 6:19 వెండియు బంగారును ఇత్తడి పాత్రలును ఇనుప పాత్రలును యెహోవాకు ప్రతిష్ఠితములగును; వాటిని యెహోవా ధనాగారములో నుంచవలెను.

yehO 6:19 veMDiyu baMgaarunu ittaDi paatralunu inupa paatralunu yehOvaaku pratishThitamulagunu; vaaTini yehOvaa dhanaagaaramulO nuMchavalenu.

యెహో 6:20 యాజకులు బూరలు ఊదగా ప్రజలు కేకలు వేసిరి. ఆ బూరల ధ్వని వినినప్పుడు ప్రజలు ఆర్భాటముగా కేకలు వేయగా ప్రాకారము కూలెను; ప్రజలందరు తమ యెదుటికి చక్కగా పట్టణ ప్రాకారము ఎక్కి పట్టణమును పట్టుకొనిరి.

yehO 6:20 yaajakulu booralu oodagaa prajalu kaekalu vaesiri. aa boorala dhvani vininappuDu prajalu aarbhaaTamugaa kaekalu vaeyagaa praakaaramu koolenu; prajalaMdaru tama yeduTiki chakkagaa paTTaNa praakaaramu ekki paTTaNamunu paTTukoniri.

యెహో 6:21 వారు పురుషులనేమి స్త్రీలనేమి చిన్న పెద్దలనందరిని యెద్దులను గొఱ్ఱలను గాడిదలను ఆ పట్టణములోని సమస్తమును కత్తివాత సంహరించిరి.

yehO 6:21 vaaru purushulanaemi streelanaemi chinna peddalanaMdarini yeddulanu go~r~ralanu gaaDidalanu aa paTTaNamulOni samastamunu kattivaata saMhariMchiri.

యెహో 6:22 అయితే యెహోషువ ఆ వేశ్య యింటికి వెళ్లి మీరు ఆమెతో ప్రమాణము చేసినట్లు ఆమెను ఆమెకు కలిగిన వారినందరిని అక్కడనుండి తోడుకొని రండని దేశమును వేగు చూచిన యిద్దరు మనుష్యులతో చెప్పగా

yehO 6:22 ayitae yehOshuva aa vaeSya yiMTiki veLli meeru aametO pramaaNamu chaesinaTlu aamenu aameku kaligina vaarinaMdarini akkaDanuMDi tODukoni raMDani daeSamunu vaegu choochina yiddaru manushyulatO cheppagaa

యెహో 6:23 వేగులవారైన ఆ మనుష్యులు పోయి రాహాబును ఆమె తండ్రిని ఆమె తల్లిని ఆమె సహోదరులను ఆమెకు కలిగిన వారినందరిని వెలుపలికి తోడుకొని వచ్చిరి; ఆమె యింటివారి నందరిని వారు వెలుపలికి తోడుకొని ఇశ్రాయేలీయుల పాళెము వెలుపట వారిని నివసింపజేసిరి.

yehO 6:23 vaegulavaaraina aa manushyulu pOyi raahaabunu aame taMDrini aame tallini aame sahOdarulanu aameku kaligina vaarinaMdarini velupaliki tODukoni vachchiri; aame yiMTivaari naMdarini vaaru velupaliki tODukoni iSraayaeleeyula paaLemu velupaTa vaarini nivasiMpajaesiri.

యెహో 6:24 అప్పుడు వారు ఆ పట్టణమును దానిలోని సమస్తమును అగ్నిచేత కాల్చివేసిరి; వెండిని బంగారును ఇత్తడి పాత్రలను ఇనుప పాత్రలను మాత్రమే యెహోవా మందిర ధనాగారములో నుంచిరి.

yehO 6:24 appuDu vaaru aa paTTaNamunu daanilOni samastamunu agnichaeta kaalchivaesiri; veMDini baMgaarunu ittaDi paatralanu inupa paatralanu maatramae yehOvaa maMdira dhanaagaaramulO nuMchiri.

యెహో 6:25 రాహాబను వేశ్య యెరికోను వేగు చూచుటకు యెహోషువ పంపిన దూతలను దాచిపెట్టియుండెను గనుక అతడు ఆమెను ఆమె తండ్రి యింటివారిని ఆమెకు కలిగిన వారినందరిని బ్రదుకనిచ్చెను. ఆమె నేటివరకు ఇశ్రాయేలీయుల మధ్య నివసించుచున్నది.

yehO 6:25 raahaabanu vaeSya yerikOnu vaegu choochuTaku yehOshuva paMpina dootalanu daachipeTTiyuMDenu ganuka ataDu aamenu aame taMDri yiMTivaarini aameku kaligina vaarinaMdarini bradukanichchenu. aame naeTivaraku iSraayaeleeyula madhya nivasiMchuchunnadi.

యెహో 6:26 ఆ కాలమున యెహోషువ జనులచేత శపథము చేయించి వారికీలాగు ఆజ్ఞాపించెను ఎవడు యెరికో పట్టణమును కట్టించ పూనుకొనునో వాడు యెహోవా దృష్టికి శాపగ్రస్తుడగును; వాడు

దాని పునాది వేయగా వాని జ్యేష్ఠకుమారుడు చచ్చును; దాని తలుపులను నిలువనెత్తగా వాని కనిష్ఠకుమారుడు చచ్చును;

yehO 6:26 aa kaalamuna yehOshuva janulachaeta Sapathamu chaeyiMchi vaarikeelaagu aaj~naapiMchenu evaDu yerikO paTTaNamunu kaTTiMcha poonukonunO vaaDu yehOvaa dRshTiki SaapagrastuDagunu; vaaDu daani punaadi vaeyagaa vaani jyaeshThakumaaruDu chachchunu; daani talupulanu niluvanettagaa vaani kanishThakumaaruDu chachchunu;

యెహో 6:27 యెహోవా యెహోషువకు తోడైయుండెను గనుక అతని కీర్తి దేశమందంతటను వ్యాపించెను.


yehO 6:27 yehOvaa yehOshuvaku tODaiyuMDenu ganuka atani keerti daeSamaMdaMtaTanu vyaapiMchenu.

BIBLE Nestam
Disciples of JESUS

# yehOshuva

## adhyaayamu 7

# English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 7:1 శపితమైన దాని విషయములో ఇశ్రాయేలీయులు తిరుగుబాటు చేసిరి. ఎట్లనగా యూదా గోత్రములో జెరహు మునిమనుమడును జబ్ది మనుమడును కర్మీ కుమారుడునైన ఆకాను శపితము చేయబడినదానిలో కొంత తీసికొనెను గనుక యెహోవా ఇశ్రాయేలీయులమీద కోపించెను.

yehO 7:1 Sapitamaina daani vishayamulO iSraayaeleeyulu tirugubaaTu chaesiri. eTlanagaa yoodaa gOtramulO jerahu munimanumaDunu jabdi manumaDunu karmee kumaaruDunaina aakaanu Sapitamu chaeyabaDinadaanilO koMta teesikonenu ganuka yehOvaa iSraayaeleeyulameeda kOpiMchenu.

యెహో 7:2 యెహోషువ మీరు వెళ్లి దేశమును వేగు చూడుడని చెప్పి బేతేలు తూర్పు దిక్కున బేతావెను దగ్గరనున్న హాయి అను పురమునకు యెరికోనుండి వేగులవారిని పంపగా వారు వెళ్లి

yehO 7:2 yehOshuva meeru veLli daeSamunu vaegu chooDuDani cheppi baetaelu toorpu dikkuna baetaavenu daggaranunna haayi anu puramunaku yerikOnuMDi vaegulavaarini paMpagaa vaaru veLli

యెహో 7:3 హాయి పురమును వేగుచూచి యెహోషువ యొద్దకు తిరిగి వచ్చి జనులందరిని వెళ్లనీయకుము, రెండు మూడు వేలమంది వెళ్లి హాయిని పట్టుకొనవచ్చును, జనులందరు ప్రయాసపడి అక్కడికి వెళ్లనేల? హాయి వారు కొద్దిగానున్నారు గదా అనిరి.

yehO 7:3 haayi puramunu vaeguchoochi yehOshuva yoddaku tirigi vachchi janulaMdarini veLlaneeyakumu, reMDu mooDu vaelamaMdi veLli haayini paTTukonavachchunu, janulaMdaru prayaasapaDi akkaDiki veLlanaela? haayi vaaru koddigaanunnaaru gadaa aniri.

యెహో 7:4 కాబట్టి జనులలో ఇంచుమించు మూడు వేలమంది అక్కడికి వెళ్లిరి గాని వారు హాయివారి యెదుట నిలువలేక పారిపోయిరి.

yehO 7:4 kaabaTTi janulalO iMchumiMchu mooDu vaelamaMdi akkaDiki veLliri gaani vaaru haayivaari yeduTa niluvalaeka paaripOyiri.

యెహో 7:5 అప్పుడు హాయివారు వారిలో ముప్పది ఆరుగురు మనుష్యులను హతము చేసిరి. మరియు తమ గవినియొద్ద నుండి షెబారీము వరకు వారిని తరిమి మోరాదులో వారిని హతము చేసిరి. కాబట్టి జనుల గుండెలు కరిగి నీరైపోయెను.

yehO 7:5 appuDu haayivaaru vaarilO muppadi aaruguru manushyulanu hatamu chaesiri. mariyu tama gaviniyodda nuMDi shaebaareemu varaku vaarini tarimi mOraadulO vaarini hatamu chaesiri. kaabaTTi janula guMDelu karigi neeraipOyenu.

యెహో 7:6 యెహోషువ తన బట్టలు చింపుకొని, తానును ఇశ్రాయేలీయుల పెద్దలును సాయంకాలమువరకు యెహోవా మందసము నెదుట నేలమీద ముఖములు మోపుకొని తమ తలలమీద ధూళి పోసికొనుచు

yehO 7:6 yehOshuva tana baTTalu chiMpukoni, taanunu iSraayaeleeyula peddalunu saayaMkaalamuvaraku yehOvaa maMdasamu neduTa naelameeda mukhamulu mOpukoni tama talalameeda dhooLi pOsikonuchu

యెహో 7:7 అయ్యో, ప్రభువా యెహోవా, మమ్మును నశింపజేయునట్లు అమోరీయులచేతికి మమ్మును అప్పగించుటకు ఈ జనులను ఈ యొర్దాను నీ వెందుకు దాటించితివి? మేము యొర్దాను అవతల నివసించుట మేలు.

yehO 7:7 ayyO, prabhuvaa yehOvaa, mammunu naSiMpajaeyunaTlu amOreeyulachaetiki mammunu appagiMchuTaku ee janulanu ee yordaanu nee veMduku daaTiMchitivi? maemu yordaanu avatala nivasiMchuTa maelu.

యెహో 7:8 ప్రభువా కనికరించుము; ఇశ్రాయేలీయులు తమ శత్రువుల యెదుట నిలువలేక వెనుకకు తిరిగినందుకు నేనేమి చెప్పగలను?

yehO 7:8 prabhuvaa kanikariMchumu; iSraayaeleeyulu tama Satruvula yeduTa niluvalaeka venukaku tiriginaMduku naenaemi cheppagalanu?

యెహో 7:9 కనానీయులును ఈ దేశ నివాసులందరును విని, మమ్మును చుట్టుకొని మా పేరు భూమిమీద ఉండకుండ తుడిచివేసినయెడల, ఘనమైన నీ నామమును గూర్చి నీవేమి చేయుదువని ప్రార్థింపగా

yehO 7:9 kanaaneeyulunu ee daeSa nivaasulaMdarunu vini, mammunu chuTTukoni maa paeru bhoomimeeda uMDakuMDa tuDichivaesinayeDala, ghanamaina nee naamamunu goorchi neevaemi chaeyuduvani praarthiMpagaa

యెహో 7:10 యెహోవా యెహోషువతో ఇట్లనెను లెమ్ము, నీ వేల యిక్కడ ముఖము నేల మోపికొందువు?

yehO 7:10 yehOvaa yehOshuvatO iTlanenu lemmu, nee vaela yikkaDa mukhamu naela mOpikoMduvu?

యెహో 7:11 ఇశ్రాయేలీయులు పాపము చేసియున్నారు. నేను వారితో చేసిన నిబంధనను వారు మీరియున్నారు. శపితమైన దాని కొంత తీసికొని, దొంగిలి బొంకి తమ సామానులో దాని ఉంచుకొనియున్నారు.

yehO 7:11 iSraayaeleeyulu paapamu chaesiyunnaaru. naenu vaaritO chaesina nibaMdhananu vaaru meeriyunnaaru. Sapitamaina daani koMta teesikoni, doMgili boMki tama saamaanulO daani uMchukoniyunnaaru.

యెహో 7:12 కాబట్టి ఇశ్రాయేలీయులు శాపగ్రస్తులై తమ శత్రువుల యెదుట నిలువలేక తమ శత్రువుల యెదుట వెనుకకు తిరిగిరి. శాపగ్రస్తులైనవారు మీ మధ్య నుండకుండ మీరు వారిని నిర్మూలము చేసితేనే తప్ప నేను మీకు తోడైయుండను.

yehO 7:12 kaabaTTi iSraayaeleeyulu Saapagrastulai tama Satruvula yeduTa niluvalaeka tama Satruvula yeduTa venukaku tirigiri. Saapagrastulainavaaru mee madhya nuMDakuMDa meeru vaarini nirmoolamu chaesitaenae tappa naenu meeku tODaiyuMDanu.

యెహో 7:13 నీవు లేచి జనులను పరిశుద్ధపఱచి వారితో ఈలాగు చెప్పుము రేపటికి మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనుడి; ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చినదేమనగా ఇశ్రాయేలీయులారా, మీ మధ్య శాపగ్రస్తమైన దొకటి కలదు; మీరు దానిని మీ మధ్య నుండకుండ నిర్మూలము చేయువరకు మీ శత్రువుల యెదుట మీరు నిలువలేరు.

yehO 7:13 neevu laechi janulanu pariSuddhapa~rachi vaaritO eelaagu cheppumu raepaTiki mimmunu meeru pariSuddhaparachukonuDi; iSraayaeleeyula daevuDaina yehOvaa selavichchinadaemanagaa iSraayaeleeyulaaraa, mee madhya Saapagrastamaina dokaTi kaladu; meeru daanini mee madhya nuMDakuMDa nirmoolamu chaeyuvaraku mee Satruvula yeduTa meeru niluvalaeru.

యెహో 7:14 ఉదయమున మీ గోత్రముల వరుసనుబట్టి మీరు రప్పింపబడుదురు; అప్పుడు యెహోవా ఏ గోత్రమును సూచించునో అది వంశముల వరుస ప్రకారము దగ్గరకు రావలెను; యెహోవా సూచించు వంశము కుటుంబముల ప్రకారము దగ్గరకు రావలెను; యెహోవా సూచించు కుటుంబము పురుషుల వరుస ప్రకారము దగ్గరకు రావలెను.

yehO 7:14 udayamuna mee gOtramula varusanubaTTi meeru rappiMpabaDuduru; appuDu yehOvaa ae gOtramunu soochiMchunO adi vaMSamula varusa prakaaramu daggaraku raavalenu; yehOvaa

soochiMchu vaMSamu kuTuMbamula prakaaramu daggaraku raavalenu; yehOvaa soochiMchu kuTuMbamu purushula varusa prakaaramu daggaraku raavalenu.

యెహో 7:15 అప్పుడు శపితమైనది యెవనియొద్ద దొరుకునో వానిని వానికి కలిగిన వారినందరిని అగ్నిచేత కాల్చివేయవలెను, ఏలయనగా వాడు యెహోవా నిబంధనను మీరి ఇశ్రాయేలులో దుష్కార్యము చేసినవాడు అనెను.

yehO 7:15 appuDu Sapitamainadi yevaniyodda dorukunO vaanini vaaniki kaligina vaarinaMdarini agnichaeta kaalchivaeyavalenu, aelayanagaa vaaDu yehOvaa nibaMdhananu meeri iSraayaelulO dushkaaryamu chaesinavaaDu anenu.

యెహో 7:16 కాబట్టి యెహోషువ ఉదయమున లేచి ఇశ్రాయేలీయులను వారి గోత్రముల వరుసనుబట్టి దగ్గరకు రప్పించినప్పుడు యూదా గోత్రము పట్టుబడెను.

yehO 7:16 kaabaTTi yehOshuva udayamuna laechi iSraayaeleeyulanu vaari gOtramula varusanubaTTi daggaraku rappiMchinappuDu yoodaa gOtramu paTTubaDenu.

యెహో 7:17 యూదా వంశమును దగ్గరకు రప్పించినప్పుడు జెరహీయుల వంశము పట్టుబడెను. జెరహీయుల వంశమును పురుషుల వరుసను దగ్గరకు రప్పించినప్పుడు జబ్ది పట్టబడెను.

yehO 7:17 yoodaa vaMSamunu daggaraku rappiMchinappuDu jeraheeyula vaMSamu paTTubaDenu. jeraheeyula vaMSamunu purushula varusanu daggaraku rappiMchinappuDu jabdi paTTabaDenu.

యెహో 7:18 అతడును అతని యింటి పురుషుల వరుసను దగ్గరకు రప్పింపబడినప్పుడు యూదా గోత్రములోని జెరహు మునిమనుమడును జబ్ది మనుమడును కర్మీ కుమారుడునైన ఆకాను పట్టుబడెను.

yehO 7:18 ataDunu atani yiMTi purushula varusanu daggaraku rappiMpabaDinappuDu yoodaa gOtramulOni jerahu munimanumaDunu jabdi manumaDunu karmee kumaaruDunaina aakaanu paTTubaDenu.

యెహో 7:19 అప్పుడు యెహోషువ ఆకానుతో నా కుమారుడా ఇశ్రాయేలు దేవుడైన యెహోవాకు మహిమను చెల్లించి, ఆయన యెదుట ఒప్పుకొని, నీవు చేసినదానిని మరుగుచేయక నాకు తెలుపుమని నిన్ను వేడుకొనుచున్నానని చెప్పగా

yehO 7:19 appuDu yehOshuva aakaanutO naa kumaaruDaa iSraayaelu daevuDaina yehOvaaku mahimanu chelliMchi, aayana yeduTa oppukoni, neevu chaesinadaanini maruguchaeyaka naaku telupumani ninnu vaeDukonuchunnaanani cheppagaa

యెహో 7:20 ఆకాను యెహోషువతో ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు విరోధముగా నేను పాపము చేసినది నిజము.

yehO 7:20 aakaanu yehOshuvatO iSraayaeleeyula daevuDaina yehOvaaku virOdhamugaa naenu paapamu chaesinadi nijamu.

యెహో 7:21 దోపుడు సొమ్ములో ఒక మంచి షీనారు పైవస్త్రమును రెండువందల తులముల వెండిని ఏబది తులముల యెత్తుగల ఒక బంగారు కమ్మిని నేను చూచి వాటిని ఆశించి తీసికొంటిని; అదిగో నా దేరామధ్య అవి భూమిలో దాచబడియున్నవి, ఆ వెండి దాని క్రింద ఉన్నదని ఉత్తరమిచ్చి తాను చేసినదంతయు ఒప్పుకొనెను.

yehO 7:21 dOpuDu sommulO oka maMchi sheenaaru paivastramunu reMDuvaMdala tulamula veMDini aebadi tulamula yettugala oka baMgaaru kammini naenu choochi vaaTini aaSiMchi teesikoMTini; adigO naa Daeraamadhya avi bhoomilO daachabaDiyunnavi, aa veMDi daani kriMda unnadani uttaramichchi taanu chaesinadaMtayu oppukonenu.

యెహో 7:22 అప్పుడు యెహోషువ దూతలను పంపగా వారు ఆ దేరా యొద్దకు పరుగెత్తి చూచినప్పుడు అది దేరాలో దాచబడియుండెను, ఆ వెండి దాని క్రిందనుండెను.

yehO 7:22 appuDu yehOshuva dootalanu paMpagaa vaaru aa Daeraa yoddaku parugetti choochinappuDu adi DaeraalO daachabaDiyuMDenu, aa veMDi daani kriMdanuMDenu.

యెహో 7:23 కాబట్టి వారు దేరా మధ్యనుండి వాటిని తీసికొని యెహోషువ యొద్దకును ఇశ్రాయేలీయుల యొద్దకును తెచ్చి యెహోవా సన్నిధిని ఉంచిరి.

yehO 7:23 kaabaTTi vaaru Daeraa madhyanuMDi vaaTini teesikoni yehOshuva yoddakunu iSraayaeleeyula yoddakunu techchi yehOvaa sannidhini uMchiri.

యెహో 7:24 తరువాత యెహోషువయు ఇశ్రాయేలీయులందరును జెరహు కుమారుడైన ఆకానును ఆ వెండిని ఆ పైవస్త్రమును ఆ బంగారు కమ్మిని, ఆకాను కుమారులను కుమార్తెలను ఎద్దులను గాడిదలను మందను దేరాను వానికి కలిగిన సమస్తమును పట్టుకొని ఆకోరు లోయలోనికి తీసికొనివచ్చిరి.

yehO 7:24 taruvaata yehOshuvayu iSraayaeleeyulaMdarunu jerahu kumaaruDaina aakaanunu aa veMDini aa paivastramunu aa baMgaaru kammini, aakaanu kumaarulanu kumaartelanu eddulanu gaaDidalanu maMdanu Daeraanu vaaniki kaligina samastamunu paTTukoni aakOru lOyalOniki teesikonivachchiri.

యెహో 7:25 అప్పుడు యెహోషువ నీవేల మమ్మును బాధ పరిచితివి? నేడు యెహోవా నిన్ను బాధపరచుననగా ఇశ్రాయేలీయులందరు వానిని రాళ్లతో చావగొట్టిరి;

yehO 7:25 appuDu yehOshuva neevaela mammunu baadha parichitivi? naeDu yehOvaa ninnu baadhaparachunanagaa iSraayaeleeyulaMdaru vaanini raaLlatO chaavagoTTiri;

యెహో 7:26 వారిని రాళ్లతో కొట్టిన తరువాత అగ్నిచేత కాల్చి వారిమీద రాళ్లను పెద్ద కుప్పగా వేసిరి. అది నేటివరకు ఉన్నది. అప్పుడు యెహోవా కోపోద్రేకము విడినవాడై మళ్లుకొనెను. అందుచేతను నేటివరకు ఆ చోటికి ఆకోరు లోయ అనిపేరు.

yehO 7:26 vaarini raaLlatO koTTina taruvaata agnichaeta kaalchi vaarimeeda raaLlanu pedda kuppagaa vaesiri. adi naeTivaraku unnadi. appuDu yehOvaa kOpOdraekamu viDinavaaDai maLlukonenu. aMduchaetanu naeTivaraku aa chOTiki aakOru lOya anipaeru.


BIBLE Nestam

Disciples of JESUS

# yehOshuva

# adhyaayamu 8

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 8:1 మరియు యెహోవా యెహోషువతో ఇట్లనెను భయపడకుము, జడియకుము, యుద్ధసన్నద్ధులైన వారినందరిని తోడుకొని హాయిమీదికి పొమ్ము. చూడుము; నేను హాయి రాజును అతని జనులను అతని పట్టణమును అతని దేశమును నీచేతికప్పగించుచున్నాను.

yehO 8:1 mariyu yehOvaa yehOshuvatO iTlanenu bhayapaDakumu, jaDiyakumu, yuddhasannadhdhulaina vaarinaMdarini tODukoni haayimeediki pommu. chooDumu; naenu haayi raajunu atani janulanu atani paTTaNamunu atani daeSamunu neechaetikappagiMchuchunnaanu.

యెహో 8:2 నీవు యెరికోకును దాని రాజునకును ఏమి చేసితివో అదే హాయికిని దాని రాజునకును చేసెదవు; అయితే దాని సొమ్మును పశువులను మీరు కొల్లగా దోచుకొనవలెను. పట్టణపు పడమటి వైపున మాటుగాండ్లనుంచుము.

yehO 8:2 neevu yerikOkunu daani raajunakunu aemi chaesitivO adae haayikini daani raajunakunu chaesedavu; ayitae daani sommunu paSuvulanu meeru kollagaa dOchukonavalenu. paTTaNapu paDamaTi vaipuna maaTugaaMDlanuMchumu.

యెహో 8:3 యెహోషువయు యోధులందరును హాయిమీదికి పోవలెనని యుండగా, యెహోషువ పరాక్రమముగల ముప్పదివేల శూరులను ఏర్పరచి రాత్రివేళ వారిని పంపి

yehO 8:3 yehOshuvayu yOdhulaMdarunu haayimeediki pOvalenani yuMDagaa, yehOshuva paraakramamugala muppadivaela Soorulanu aerparachi raatrivaeLa vaarini paMpi

యెహో 8:4 వారి కాజ్ఞాపించినదేమనగా ఈ పట్టణమునకు పడమటివైపున మీరు దాని పట్టుకొన చూచుచు పొంచియుండవలెను పట్టణమునకు బహు దూరమునకు వెళ్లక మీరందరు సిద్ధపడియుండుడి.

yehO 8:4 vaari kaaj~naapiMchinadaemanagaa ee paTTaNamunaku paDamaTivaipuna meeru daani paTTukona choochuchu poMchiyuMDavalenu paTTaNamunaku bahu dooramunaku veLlaka meeraMdaru siddhapaDiyuMDuDi.

యెహో 8:5 నేనును నాతోకూడనున్న జనులందరును పట్టణమునకు సమీపించెదము, వారు మునుపటివలె మమ్మును ఎదుర్కొనుటకు బయలుదేరగా మేము వారియెదుట నిలువక పారిపోదుము.

yehO 8:5 naenunu naatOkooDanunna janulaMdarunu paTTaNamunaku sameepiMchedamu, vaaru munupaTivale mammunu edurkonuTaku bayaludaeragaa maemu vaariyeduTa niluvaka paaripOdumu.

యెహో 8:6 మునుపటివలె వీరు మనయెదుట నిలువలేక పారిపోదురని వారనుకొని, మేము పట్టణమునొద్దనుండి వారిని తొలగి రాజేయువరకు వారు మా వెంబడిని బయలుదేరి వచ్చెదరు; మేము వారియెదుట నిలువక పారిపోయినప్పుడు మీరు పొంచియుండుట మాని

yehO 8:6 munupaTivale veeru manayeduTa niluvalaeka paaripOdurani vaaranukoni, maemu paTTaNamunoddanuMDi vaarini tolagi raajaeyuvaraku vaaru maa veMbaDini bayaludaeri vachchedaru; maemu vaariyeduTa niluvaka paaripOyinappuDu meeru poMchiyuMDuTa maani

యెహో 8:7 లేచి పట్టణమును పట్టుకొనుడి; మీ దేవుడైన యెహోవా మీచేతికి దాని నప్పగించును.

yehO 8:7 laechi paTTaNamunu paTTukonuDi; mee daevuDaina yehOvaa meechaetiki daani nappagiMchunu.

యెహో 8:8 మీరు ఆ పట్టణమును పట్టుకొనినప్పుడు యెహోవా మాట చొప్పున జరిగించి దానిని తగులబెట్టవలెను.

yehO 8:8 meeru aa paTTaNamunu paTTukoninappuDu yehOvaa maaTa choppuna jarigiMchi daanini tagulabeTTavalenu.

యెహో 8:9 ఇదిగో నేను మీ కాజ్ఞాపించియున్నానని చెప్పి యెహోషువ వారిని పంపగా వారు పొంచియుండుటకు పోయి హాయి పడమటి దిక్కున బేతేలునకును హాయికిని మధ్య నిలిచిరి. ఆ రాత్రి యెహోషువ జనులమధ్య బసచేసెను.

yehO 8:9 idigO naenu mee kaaj~naapiMchiyunnaanani cheppi yehOshuva vaarini paMpagaa vaaru poMchiyuMDuTaku pOyi haayi paDamaTi dikkuna baetaelunakunu haayikini madhya nilichiri. aa raatri yehOshuva janulamadhya basachaesenu.

యెహో 8:10 ఉదయమున యెహోషువ వేకువను లేచి జనులను వ్యూహపరచి, తానును ఇశ్రాయేలీయుల పెద్దలును జనులకు ముందుగా హాయిమీదికి పోయిరి.

yehO 8:10 udayamuna yehOshuva vaekuvanu laechi janulanu vyoohaparachi, taanunu iSraayaeleeyula peddalunu janulaku muMdugaa haayimeediki pOyiri.

యెహో 8:11 అతని యొద్దనున్న యోధులందరు పోయి సమీపించి ఆ పట్టణము నెదుటికి వచ్చి హాయికి ఉత్తరదిక్కున దిగిరి.

yehO 8:11 atani yoddanunna yOdhulaMdaru pOyi sameepiMchi aa paTTaNamu neduTiki vachchi haayiki uttaradikkuna digiri.

యెహో 8:12 వారికిని హాయికిని మధ్యను లోయ యుండగా అతడు ఇంచుమించు అయిదు వేలమంది మనుష్యులను నియమించి పట్టణమునకు పడమటి వైపున బేతేలునకును హాయికిని మధ్యను పొంచియుండుటకు ఉంచెను.

yehO 8:12 vaarikini haayikini madhyanu lOya yuMDagaa ataDu iMchumiMchu ayidu vaelamaMdi manushyulanu niyamiMchi paTTaNamunaku paDamaTi vaipuna baetaelunakunu haayikini madhyanu poMchiyuMDuTaku uMchenu.

యెహో 8:13 వారు ఆ జనులను, అనగా పట్టణమునకు ఉత్తర దిక్కుననున్న సమస్త సైన్యమును పట్టణమునకు పడమటి దిక్కున దాని వెనుకటి భాగమున నున్నవారిని, ఉంచిన తరువాత యెహోషువ ఆ రాత్రి లోయలోనికి దిగిపోయెను.

yehO 8:13 vaaru aa janulanu, anagaa paTTaNamunaku uttara dikkunanunna samasta sainyamunu paTTaNamunaku paDamaTi dikkuna daani venukaTi bhaagamuna nunnavaarini, uMchina taruvaata yehOshuva aa raatri lOyalOniki digipOyenu.

యెహో 8:14 హాయి రాజు దాని చూచినప్పుడు అతడును అతని జనులందరును పట్టణస్థులందరును త్వరపడి పెందలకడ లేచి మైదానము నెదుట ఇశ్రాయేలీయులను ఎదుర్కొని, తాము అంతకుముందు నిర్ణయించుకొనిన స్థలమున యుద్ధము చేయుటకు బయలుదేరిరి. తన్ను పట్టుకొనుటకు పొంచియున్న వారు పట్టణమునకు పడమటివైపున నుండిన సంగతి అతడు తెలిసికొనలేదు.

yehO 8:14 haayi raaju daani choochinappuDu ataDunu atani janulaMdarunu paTTaNasthulaMdarunu tvarapaDi peMdalakaDa laechi maidaanamu neduTa iSraayaeleeyulanu edurkoni, taamu aMtakumuMdu nirNayiMchukonina sthalamuna yuddhamu chaeyuTaku bayaludaeriri. tannu paTTukonuTaku poMchiyunna vaaru paTTaNamunaku paDamaTivaipuna nuMDina saMgati ataDu telisikonalaedu.

యెహో 8:15 యెహోషువయు ఇశ్రాయేలీయులందరును వారి యెదుట నిలువలేక ఓడిపోయినవారైనట్టు అరణ్యమార్గముతట్టు పారిపోయినప్పుడు

yehO 8:15 yehOshuvayu iSraayaeleeyulaMdarunu vaari yeduTa niluvalaeka ODipOyinavaarainaTTu araNyamaargamutaTTu paaripOyinappuDu

యెహో 8:16 వారిని ఆతురముగా తరుముటకై హాయిలోనున్న జనులందరు కూడుకొని యెహోషువను తరుముచు పట్టణమునకు దూరముగా పోయిరి.

yehO 8:16 vaarini aaturamugaa tarumuTakai haayilOnunna janulaMdaru kooDukoni yehOshuvanu tarumuchu paTTaNamunaku dooramugaa pOyiri.

యెహో 8:17 ఇశ్రాయేలీయులను తరుముటకు పోనివాడొకడును హాయిలోనేగాని బేతేలులోనేగాని మిగిలియుండలేదు. వారు గవిని వేయక పట్టణమును విడిచి ఇశ్రాయేలీయులను తరుమబోయి యుండిరి.

yehO 8:17 iSraayaeleeyulanu tarumuTaku pOnivaaDokaDunu haayilOnaegaani baetaelulOnaegaani migiliyuMDalaedu. vaaru gavini vaeyaka paTTaNamunu viDichi iSraayaeleeyulanu tarumabOyi yuMDiri.

యెహో 8:18 అప్పుడు యెహోవా యెహోషువతో ఇట్లనెను నీవు చేతపట్టుకొనిన యీటెను హాయి వైపుగా చాపుము, పట్టణమును నీచేతి కప్పగింతును, అంతట యెహోషువ తనచేతనున్న యీటెను ఆ పట్టణమువైపు చాపెను.

yehO 8:18 appuDu yehOvaa yehOshuvatO iTlanenu neevu chaetapaTTukonina yeeTenu haayi vaipugaa chaapumu, paTTaNamunu neechaeti kappagiMtunu, aMtaTa yehOshuva tanachaetanunna yeeTenu aa paTTaNamuvaipu chaapenu.

యెహో 8:19 అతడు తన చెయ్యి చాపగా పొంచియున్నవారు మాటులోనుండి త్వరగా లేచి పరుగెత్తి పట్టణములో చొచ్చి దాని పట్టుకొని అప్పుడే తగులబెట్టిరి.

yehO 8:19 ataDu tana cheyyi chaapagaa poMchiyunnavaaru maaTulOnuMDi tvaragaa laechi parugetti paTTaNamulO chochchi daani paTTukoni appuDae tagulabeTTiri.

యెహో 8:20 హాయివారు వెనుకవైపు తిరిగి చూచినప్పుడు ఆ పట్టణము యొక్క పొగ ఆకాశమున కెక్కుచుండెను. అప్పుడు అరణ్యమునకు పారిపోయిన జనులు తిరిగి తమ్మును తరుముచున్న వారి మీద పడుచుండిరి గనుక ఈ తట్టయినను ఆ తట్టయినను పారిపోవుటకు వారికి వీలు లేకపోయెను.

yehO 8:20 haayivaaru venukavaipu tirigi choochinappuDu aa paTTaNamu yokka poga aakaaSamuna kekkuchuMDenu. appuDu araNyamunaku paaripOyina janulu tirigi tammunu tarumuchunna vaari meeda paDuchuMDiri ganuka ee taTTayinanu aa taTTayinanu paaripOvuTaku vaariki veelu laekapOyenu.

యెహో 8:21 పొంచియున్నవారు పట్టణమును పట్టుకొనియుండుటయు పట్టణపు పొగ యెక్కుచుండుటయు యెహోషువయు ఇశ్రాయేలీయులందరును చూచినప్పుడు వారు తిరిగి హాయివారిని హతము చేసిరి.

yehO 8:21 poMchiyunnavaaru paTTaNamunu paTTukoniyuMDuTayu paTTaNapu poga yekkuchuMDuTayu yehOshuvayu iSraayaeleeyulaMdarunu choochinappuDu vaaru tirigi haayivaarini hatamu chaesiri.

యెహో 8:22 తక్కిన వారును పట్టణములోనుండి బయలుదేరి వారికి ఎదురుగా వచ్చిరి. అట్లు ఈ తట్టు కొందరు ఆ తట్టు కొందరు ఉండగా హాయివారు ఇశ్రాయేలీయుల నడుమ చిక్కుబడిరి గనుక ఇశ్రాయేలీయులు వారిని హతము చేసిరి. వారిలో ఒకడును మిగులలేదు; ఒకడును తప్పించుకొనలేదు.

yehO 8:22 takkina vaarunu paTTaNamulOnuMDi bayaludaeri vaariki edurugaa vachchiri. aTlu ee taTTu koMdaru aa taTTu koMdaru uMDagaa haayivaaru iSraayaeleeyula naDuma chikkubaDiri ganuka iSraayaeleeyulu vaarini hatamu chaesiri. vaarilO okaDunu migulalaedu; okaDunu tappiMchukonalaedu.

యెహో 8:23 వారు హాయి రాజును ప్రాణముతో పట్టుకొని యెహోషువ యొద్దకు తీసికొనివచ్చిరి.

yehO 8:23 vaaru haayi raajunu praaNamutO paTTukoni yehOshuva yoddaku teesikonivachchiri.

యెహో 8:24 బీటిలోను పొలములోను హాయి నివాసులను తరిమిన ఇశ్రాయేలీయులు వారిని చంపుట చాలింపగా, కత్తివాత కూలక మిగిలినవాడొకడును లేకపోయినప్పుడు ఇశ్రాయేలీయులందరు హాయి యొద్దకు తిరిగివచ్చి దానిని కత్తి వాతను నిర్మూలము చేసిరి.

yehO 8:24 beeTilOnu polamulOnu haayi nivaasulanu tarimina iSraayaeleeyulu vaarini chaMpuTa chaaliMpagaa, kattivaata koolaka migilinavaaDokaDunu laekapOyinappuDu iSraayaeleeyulaMdaru haayi yoddaku tirigivachchi daanini katti vaatanu nirmoolamu chaesiri.

యెహో 8:25 ఆ దినమున పడిన స్త్రీ పురుషులందరు పండ్రెండు వేలమంది.

yehO 8:25 aa dinamuna paDina stree purushulaMdaru paMDreMDu vaelamaMdi.

యెహో 8:26 యెహోషువ హాయి నివాసులనందరిని నిర్మూలము చేయువరకు ఈటెను పట్టుకొని చాచిన తనచేతిని తిరిగి ముడుచుకొనలేదు.

yehO 8:26 yehOshuva haayi nivaasulanaMdarini nirmoolamu chaeyuvaraku eeTenu paTTukoni chaachina tanachaetini tirigi muDuchukonalaedu.

యెహో 8:27 యెహోవా యెహోషువకు ఆజ్ఞాపించిన మాటచొప్పున ఇశ్రాయేలీయులు ఆ పట్టణములోని పశువులను సొమ్మును తమకొరకు కొల్లగా దోచుకొనిరి.

yehO 8:27 yehOvaa yehOshuvaku aaj~naapiMchina maaTachoppuna iSraayaeleeyulu aa paTTaNamulOni paSuvulanu sommunu tamakoraku kollagaa dOchukoniri.

యెహో 8:28 అట్లు యెహోషువ హాయి నిత్యము పాడైపోవలెనని దాని కాల్చివేసెను; నేటివరకు అది అట్లేయున్నది.

yehO 8:28 aTlu yehOshuva haayi nityamu paaDaipOvalenani daani kaalchivaesenu; naeTivaraku adi aTlaeyunnadi.

యెహో 8:29 యెహోషువ హాయి రాజును సాయంకాలము వరకు మ్రానుమీద వ్రేలాడదీసెను. ప్రొద్దు గ్రుంకుచున్నప్పుడు సెలవియ్యగా జనులు వాని శవమును మ్రానుమీదనుండి దించి ఆ పురద్వారము నెదుట దాని పడవేసి దానిమీద పెద్ద రాళ్లకుప్ప వేసిరి. అది నేటివరకు ఉన్నది.

yehO 8:29 yehOshuva haayi raajunu saayaMkaalamu varaku mraanumeeda vraelaaDadeesenu. proddu gruMkuchunnappuDu selaviyyagaa janulu vaani Savamunu mraanumeedanuMDi diMchi aa puradvaaramu neduTa daani paDavaesi daanimeeda pedda raaLlakuppa vaesiri. adi naeTivaraku unnadi.

యెహో 8:30 మోషే ధర్మశాస్త్రగ్రంథములో వ్రాయబడిన ప్రకారము

yehO 8:30 mOshae dharmaSaastragraMthamulO vraayabaDina prakaaramu

యెహో 8:31 యెహోవా సేవకుడైన మోషే ఇశ్రాయేలీయుల కాజ్ఞాపించినట్లు యెహోషువ ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా నామమున బలిపీఠమును ఇనుప పనిముట్లు తగిలింపని కారు రాళ్లతో ఏబాలు కొండమీద కట్టించెను. దానిమీద వారు యెహోవాకు దహనబలులను సమాధాన బలులను అర్పించిరి.

yehO 8:31 yehOvaa saevakuDaina mOshae iSraayaeleeyula kaaj~naapiMchinaTlu yehOshuva iSraayaeleeyula daevuDaina yehOvaa naamamuna balipeeThamunu inupa panimuTlu tagiliMpani kaaru raaLlatO aebaalu koMDameeda kaTTiMchenu. daanimeeda vaaru yehOvaaku dahanabalulanu samaadhaana balulanu arpiMchiri.

యెహో 8:32 మోషే ఇశ్రాయేలీయులకు వ్రాసి యిచ్చిన ధర్మశాస్త్రగ్రంథమును ఒక ప్రతిని అతడు అక్కడ ఆ రాళ్లమీద వ్రాయించెను.

yehO 8:32 mOshae iSraayaeleeyulaku vraasi yichchina dharmaSaastragraMthamunu oka pratini ataDu akkaDa aa raaLlameeda vraayiMchenu.

యెహో 8:33 అప్పుడు ఇశ్రాయేలీయులను దీవించుటకు యెహోవా సేవకుడైన మోషే పూర్వము ఆజ్ఞాపించినది జరుగవలెనని, పరదేశులేమి వారిలో పుట్టినవారేమి ఇశ్రాయేలీయులందరును వారి పెద్దలును వారి నాయకులును వారి న్యాయాధిపతులును యెహోవా నిబంధన మందసమును మోయు యాజకులైన లేవీయుల ముందర ఆ మందసమునకు ఈ వైపున ఆ వైపున నిలిచిరి. వారిలో సగముమంది గెరిజీము కొండయెదుటను సగము మంది ఏబాలు కొండయెదుటను నిలువగా యెహోషువ

yehO 8:33 appuDu iSraayaeleeyulanu deeviMchuTaku yehOvaa saevakuDaina mOshae poorvamu aaj~naapiMchinadi jarugavalenani, paradaeSulaemi vaarilO puTTinavaaraemi iSraayaeleeyulaMdarunu vaari peddalunu vaari naayakulunu vaari nyaayaadhipatulunu yehOvaa nibaMdhana maMdasamunu mOyu yaajakulaina laeveeyula muMdara aa maMdasamunaku ee vaipuna aa vaipuna nilichiri. vaarilO sagamumaMdi gerijeemu koMDayeduTanu sagamu maMdi aebaalu koMDayeduTanu niluvagaa yehOshuva

యెహో 8:34 ఆ ధర్మశాస్త్రగ్రంథములో వ్రాయబడిన వాటన్నిటినిబట్టి ఆ ధర్మశాస్త్ర వాక్యములనన్నిటిని, అనగా దాని దీవెన వచనమును దాని శాప వచనమును చదివి వినిపించెను. స్త్రీలును పిల్లలును వారి మధ్యనుండు పరదేశులును వినుచుండగా

yehO 8:34 aa dharmaSaastragraMthamulO vraayabaDina vaaTanniTinibaTTi aa dharmaSaastra vaakyamulananniTini, anagaa daani deevena vachanamunu daani Saapa vachanamunu chadivi vinipiMchenu. streelunu pillalunu vaari madhyanuMDu paradaeSulunu vinuchuMDagaa

యెహో 8:35 యెహోషువ సర్వసమాజము నెదుట మోషే ఆజ్ఞాపించిన వాటన్నిటిలో చదువక విడిచిన మాటయొక్కటియు లేదు.

yehO 8:35 yehOshuva sarvasamaajamu neduTa mOshae aaj~naapiMchina vaaTanniTilO chaduvaka viDichina maaTayokkaTiyu laedu.


BIBLE Nestam

Disciples of JESUS

# yehOshuva

## adhyaayamu 9

# English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 9:1 యొర్దాను అవతలనున్న మన్యములోను లోయలోను లెబానోను నెదుటి మహాసముద్ర తీరమందంతటను ఉన్న హిత్తీయులు అమోరీయులు కనానీయులు పెరిజ్జీయులు హివ్వీయులు యెబూసీయులు అను వారి రాజులందరు జరిగినదానిని వినినప్పుడు

yehO 9:1 yordaanu avatalanunna manyamulOnu lOyalOnu lebaanOnu neduTi mahaasamudra teeramaMdaMtaTanu unna hitteeyulu amOreeyulu kanaaneeyulu perijjeeyulu hivveeyulu yebooseeyulu anu vaari raajulaMdaru jariginadaanini vininappuDu

యెహో 9:2 వారు యెహోషువతోను ఇశ్రాయేలీయులతోను యుద్ధము చేయుటకు కూడివచ్చిరి.

yehO 9:2 vaaru yehOshuvatOnu iSraayaeleeyulatOnu yuddhamu chaeyuTaku kooDivachchiri.

యెహో 9:3 యెహోషువ యెరికోకును హాయికిని చేసినదానిని గిబియోను నివాసులు వినినప్పుడు

yehO 9:3 yehOshuva yerikOkunu haayikini chaesinadaanini gibiyOnu nivaasulu vininappuDu

యెహో 9:4 వారు కపటోపాయము చేసి, రాయబారులమని వేషము వేసికొని బయలుదేరి, తమ గాడిదలకు పాత గోనెలు కట్టి పాతగిలి చినిగి కుట్టబడియున్న ద్రాక్షారసపు సిద్దెలు తీసికొని

yehO 9:4 vaaru kapaTOpaayamu chaesi, raayabaarulamani vaeshamu vaesikoni bayaludaeri, tama gaaDidalaku paata gOnelu kaTTi paatagili chinigi kuTTabaDiyunna draakshaarasapu siddelu teesikoni

యెహో 9:5 పాతగిలి మాసికలు వేయబడిన చెప్పులు పాదములకు తొడుగుకొని పాతబట్టలు కట్టుకొని వచ్చిరి. వారు ఆహారముగా తెచ్చుకొనిన భక్ష్యములన్నియు ఎండిన ముక్కలుగా నుండెను.

yehO 9:5 paatagili maasikalu vaeyabaDina cheppulu paadamulaku toDugukoni paatabaTTalu kaTTukoni vachchiri. vaaru aahaaramugaa techchukonina bhakshyamulanniyu eMDina mukkalugaa nuMDenu.

యెహో 9:6 వారు గిల్గాలునందలి పాళెములోనున్న యెహోషువ యొద్దకు వచ్చి మేము దూరదేశమునుండి వచ్చినవారము, మాతో నొక నిబంధన చేయుడని అతనితోను ఇశ్రాయేలీయులతోను చెప్పగా

yehO 9:6 vaaru gilgaalunaMdali paaLemulOnunna yehOshuva yoddaku vachchi maemu dooradaeSamunuMDi vachchinavaaramu, maatO noka nibaMdhana chaeyuDani atanitOnu iSraayaeleeyulatOnu cheppagaa

యెహో 9:7 ఇశ్రాయేలీయులు మీరు మా మధ్యను నివసించుచున్నవారేమో, మేము మీతో ఏలాగు నిబంధన చేయగలమని ఆ హివ్వీయులతో ననిరి.

yehO 9:7 iSraayaeleeyulu meeru maa madhyanu nivasiMchuchunnavaaraemO, maemu meetO aelaagu nibaMdhana chaeyagalamani aa hivveeyulatO naniri.

యెహో 9:8 వారు మేము నీ దాసులమని యెహోషువతో చెప్పినప్పుడు యెహోషువ మీరు ఎవరు? ఎక్కడనుండి వచ్చితిరి? అని వారినడుగగా

yehO 9:8 vaaru maemu nee daasulamani yehOshuvatO cheppinappuDu yehOshuva meeru evaru? ekkaDanuMDi vachchitiri? ani vaarinaDugagaa

యెహో 9:9 వారు నీ దేవుడైన యెహోవా నామమునుబట్టి నీ దాసులమైన మేము బహుదూరమునుండి వచ్చితివిు; ఏలయనగా ఆయన కీర్తిని ఆయన ఐగుప్తులో చేసిన సమస్తమును యొర్దానుకు అద్దరినున్న

yehO 9:9 vaaru nee daevuDaina yehOvaa naamamunubaTTi nee daasulamaina maemu bahudooramunuMDi vachchitiviu; aelayanagaa aayana keertini aayana aiguptulO chaesina samastamunu yordaanuku addarinunna

యెహో 9:10 హెష్బోను రాజైన సీహోను, అష్తారోతులోనున్న బాషాను రాజైన ఓగు అను అమోరీయుల యిద్దరు రాజులకు ఆయన చేసినదంతయు వింటిమి.

yehO 9:10 heshbOnu raajaina seehOnu, ashtaarOtulOnunna baashaanu raajaina Ogu anu amOreeyula yiddaru raajulaku aayana chaesinadaMtayu viMTimi.

యెహో 9:11 అప్పుడు మా పెద్దలును మా దేశ నివాసులందరును మాతో మీరు ప్రయాణము కొరకు ఆహారము చేతపట్టుకొని వారిని ఎదుర్కొనబోయి వారితో మేము మీ దాసులము గనుక మాతో నిబంధన చేయుడి అని చెప్పుడి అనిరి.

yehO 9:11 appuDu maa peddalunu maa daeSa nivaasulaMdarunu maatO meeru prayaaNamu koraku aahaaramu chaetapaTTukoni vaarini edurkonabOyi vaaritO maemu mee daasulamu ganuka maatO nibaMdhana chaeyuDi ani cheppuDi aniri.

యెహో 9:12 మీయొద్దకు రావలెనని బయలుదేరిన దినమున మేము సిద్ధపరచుకొని మా యిండ్లనుండి తెచ్చుకొనిన మా వేడి భక్ష్యములు ఇవే, యిప్పటికి అవి యెండి ముక్కలాయెను.

yehO 9:12 meeyoddaku raavalenani bayaludaerina dinamuna maemu siddhaparachukoni maa yiMDlanuMDi techchukonina maa vaeDi bhakshyamulu ivae, yippaTiki avi yeMDi mukkalaayenu.

యెహో 9:13 ఈ ద్రాక్షారసపు సిద్దెలను మేము నింపినప్పుడు అవి క్రొత్తవే, యిప్పటికి అవి చినిగిపోయెను. బహుదూరమైన ప్రయాణము చేసినందున ఈ మా బట్టలును చెప్పులును పాతగిలిపోయెనని అతనితో చెప్పిరి.

yehO 9:13 ee draakshaarasapu siddelanu maemu niMpinappuDu avi krottavae, yippaTiki avi chinigipOyenu. bahudooramaina prayaaNamu chaesinaMduna ee maa baTTalunu cheppulunu paatagilipOyenani atanitO cheppiri.

యెహో 9:14 ఇశ్రాయేలీయులు యెహోవాచేత సెలవుపొందకయే వారి ఆహారములో కొంత పుచ్చుకొనగా

yehO 9:14 iSraayaeleeyulu yehOvaachaeta selavupoMdakayae vaari aahaaramulO koMta puchchukonagaa

యెహో 9:15 యెహోషువ ఆ వచ్చినవారితో సమాధానపడి వారిని బ్రదుకనిచ్చుటకు వారితో నిబంధన చేసెను. మరియు సమాజప్రధానులు వారితో ప్రమాణము చేసిరి.

yehO 9:15 yehOshuva aa vachchinavaaritO samaadhaanapaDi vaarini bradukanichchuTaku vaaritO nibaMdhana chaesenu. mariyu samaajapradhaanulu vaaritO pramaaNamu chaesiri.

యెహో 9:16 అయితే వారితో నిబంధన చేసి మూడు దినములైన తరువాత, వారు తమకు పొరుగువారు, తమ నడుమను నివసించువారే యని తెలిసికొనిరి.

yehO 9:16 ayitae vaaritO nibaMdhana chaesi mooDu dinamulaina taruvaata, vaaru tamaku poruguvaaru, tama naDumanu nivasiMchuvaarae yani telisikoniri.

యెహో 9:17 ఇశ్రాయేలీయులు సాగి మూడవనాడు వారి పట్టణములకు వచ్చిరి; వారి పట్టణములు గిబియోను కెఫీరా బెయే రోతు కిర్యత్యారీము అనునవి.

yehO 9:17 iSraayaeleeyulu saagi mooDavanaaDu vaari paTTaNamulaku vachchiri; vaari paTTaNamulu gibiyOnu kepheeraa beyae rOtu kiryatyaareemu anunavi.

యెహో 9:18 సమాజ ప్రధానులు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాతోడని వారితో ప్రమాణము చేసియుండిరి గనుక ఇశ్రాయేలీయులు వారిని హతము చేయలేదు. కాగా సమాజమంతయు ప్రధానులకు విరోధముగా మొఱ్ఱపెట్టిరి.

yehO 9:18 samaaja pradhaanulu iSraayaeleeyula daevuDaina yehOvaatODani vaaritO pramaaNamu chaesiyuMDiri ganuka iSraayaeleeyulu vaarini hatamu chaeyalaedu. kaagaa samaajamaMtayu pradhaanulaku virOdhamugaa mo~r~rapeTTiri.

యెహో 9:19 అందుకు సమాజ ప్రధానులందరు సర్వసమాజముతో ఇట్లనిరి మనము ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాతోడని వారితో ప్రమాణము చేసితివిు గనుక మనము వారికి హాని చేయకూడదు.

yehO 9:19 aMduku samaaja pradhaanulaMdaru sarvasamaajamutO iTlaniri manamu iSraayaeleeyula daevuDaina yehOvaatODani vaaritO pramaaNamu chaesitiviu ganuka manamu vaariki haani chaeyakooDadu.

యెహో 9:20 మనము వారితో చేసిన ప్రమాణము వలన మనమీదికి కోపము రాకపోవునట్లు ఆ ప్రమాణమునుబట్టి వారిని బ్రదుకనియ్యవలెనని చెప్పి

yehO 9:20 manamu vaaritO chaesina pramaaNamu valana manameediki kOpamu raakapOvunaTlu aa pramaaNamunubaTTi vaarini bradukaniyyavalenani cheppi

యెహో 9:21 వారిని బ్రదుకనియ్యుడని సెలవిచ్చిరి గనుక ప్రధానులు తమతో చెప్పినట్లు వారు సర్వసమాజమునకును కట్టెలు నరుకువారుగాను నీళ్లు చేదువారుగాను ఏర్పడిరి.

yehO 9:21 vaarini bradukaniyyuDani selavichchiri ganuka pradhaanulu tamatO cheppinaTlu vaaru sarvasamaajamunakunu kaTTelu narukuvaarugaanu neeLlu chaeduvaarugaanu aerpaDiri.

యెహో 9:22 మరియు యెహోషువ వారిని పిలిపించి యిట్లనెను మీరు మా మధ్యను నివసించువారై యుండియు మేము మీకు బహు దూరముగా నున్నవారమని చెప్పి మమ్ము నేల మోసపుచ్చితిరి?

yehO 9:22 mariyu yehOshuva vaarini pilipiMchi yiTlanenu meeru maa madhyanu nivasiMchuvaarai yuMDiyu maemu meeku bahu dooramugaa nunnavaaramani cheppi mammu naela mOsapuchchitiri?

యెహో 9:23 ఆ హేతువు చేతను మీరు శాపగ్రస్తులగుదురు, దాస్యము మీకెన్నడును మానదు, నా దేవుని ఆలయమునకు మీరు కట్టెలు నరుకువారును నీళ్లు చేదువారునై యుండకమానరు.

yehO 9:23 aa haetuvu chaetanu meeru Saapagrastulaguduru, daasyamu meekennaDunu maanadu, naa daevuni aalayamunaku meeru kaTTelu narukuvaarunu neeLlu chaeduvaarunai yuMDakamaanaru.

యెహో 9:24 అందుకు వారు యెహోషువను చూచి నీ దేవుడైన యెహోవా ఈ సమస్త దేశమును మీకిచ్చి, మీ యెదుట నిలువకుండ ఈ దేశ నివాసులనందరిని నశింపజేయునట్లు తన సేవకుడైన మోషేకు ఆజ్ఞాపించెనని నీ దాసులకు రూఢిగా తెలుపబడెను గనుక మేము మా ప్రాణముల విషయములో నీవలన మిక్కిలి భయపడి యీలాగు చేసితివి.

yehO 9:24 aMduku vaaru yehOshuvanu choochi nee daevuDaina yehOvaa ee samasta daeSamunu meekichchi, mee yeduTa niluvakuMDa ee daeSa nivaasulanaMdarini naSiMpajaeyunaTlu tana saevakuDaina mOshaeku aaj~naapiMchenani nee daasulaku rooDhigaa telupabaDenu ganuka maemu maa praaNamula vishayamulO neevalana mikkili bhayapaDi yeelaagu chaesitiviu.

యెహో 9:25 కాబట్టి మేము నీ వశమున నున్నాము; మాకేమి చేయుట నీ దృష్టికి న్యాయమో యేది మంచిదో అదే చేయుమని యెహోషువకు ఉత్తరమిచ్చిరి.

yehO 9:25 kaabaTTi maemu nee vaSamuna nunnaamu; maakaemi chaeyuTa nee dRshTiki nyaayamO yaedi maMchidO adae chaeyumani yehOshuvaku uttaramichchiri.

యెహో 9:26 కాగా అతడు ఆలాగు చేసి ఇశ్రాయేలీయులు గిబియోనీయులను చంపకుండ వారి చేతులలోనుండి విడిపించెను.

yehO 9:26 kaagaa ataDu aalaagu chaesi iSraayaeleeyulu gibiyOneeyulanu chaMpakuMDa vaari chaetulalOnuMDi viDipiMchenu.

యెహో 9:27 అయితే సమాజము కొరకును యెహోవా ఏర్పరచుకొను చోటుననుండు బలిపీఠము కొరకును కట్టెలు నరుకువారుగాను నీళ్లు చేదువారుగాను యెహోషువ ఆ దినమందే వారిని నియమించెను. నేటివరకు వారు ఆ పని చేయువారై యున్నారు.

yehO 9:27 ayitae samaajamu korakunu yehOvaa aerparachukonu chOTunanuMDu balipeeThamu korakunu kaTTelu narukuvaarugaanu neeLlu chaeduvaarugaanu yehOshuva aa dinamaMdae vaarini niyamiMchenu. naeTivaraku vaaru aa pani chaeyuvaarai yunnaaru.


BIBLE Nestam

Disciples of JESUS

# yehOshuva

# adhyaayamu 10

# English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 10:1 యెహోషువ హాయిని పట్టుకొనిన సంగతియు; అతడు యెరికోను దాని రాజును నిర్మూలముచేసినట్టు హాయిని దాని రాజును నిర్మూలముచేసిన సంగతియు, గిబియోను నివాసులు ఇశ్రాయేలీయులతో సంధిచేసికొని వారితో కలిసికొనిన సంగతియు యెరూషలేము రాజైన అదోనీసెదకు వినినప్పుడు అతడును అతని జనులును మిగుల భయపడిరి.

yehO 10:1 yehOshuva haayini paTTukonina saMgatiyu; ataDu yerikOnu daani raajunu nirmoolamuchaesinaTTu haayini daani raajunu nirmoolamuchaesina saMgatiyu, gibiyOnu nivaasulu iSraayaeleeyulatO saMdhichaesikoni vaaritO kalisikonina saMgatiyu yerooshalaemu raajaina adOneesedaku vininappuDu ataDunu atani janulunu migula bhayapaDiri.

యెహో 10:2 ఏలయనగా గిబియోను గొప్ప పట్టణమై రాజధానులలో ఎంచబడినది; అది హాయికంటె గొప్పది, అక్కడి జనులందరు శూరులు. అంతట యెరూషలేము రాజైన అదోనీసెదెకు గిబియోనీయులు యెహోషువతోను ఇశ్రాయేలీయులతోను సంధి చేసియున్నారు. మీరు నాయొద్దకు వచ్చి నాకు సహాయము చేసినయెడల మనము వారి పట్టణమును నాశనము చేయుదమని

yehO 10:2 aelayanagaa gibiyOnu goppa paTTaNamai raajadhaanulalO eMchabaDinadi; adi haayikaMTe goppadi, akkaDi janulaMdaru Soorulu. aMtaTa yerooshalaemu raajaina adOneesedeku gibiyOneeyulu yehOshuvatOnu iSraayaeleeyulatOnu saMdhi chaesiyunnaaru. meeru naayoddaku vachchi naaku sahaayamu chaesinayeDala manamu vaari paTTaNamunu naaSanamu chaeyudamani

యెహో 10:3 హెబ్రోను రాజైన హోహాము నొద్దకును, యర్మూతు రాజైన పిరాము నొద్దకును,

yehO 10:3 hebrOnu raajaina hOhaamu noddakunu, yarmootu raajaina piraamu noddakunu,

యెహో 10:4 లాకీషు రాజైన యాఫీయ యొద్దకును ఎగ్లోను రాజైన దెబీరు నొద్దకును వర్తమానము పంపెను.

yehO 10:4 laakeeshu raajaina yaapheeya yoddakunu eglOnu raajaina debeeru noddakunu vartamaanamu paMpenu.

యెహో 10:5 కాబట్టి అమోరీయుల అయిదుగురు రాజులను, అనగా యెరూషలేము రాజును హెబ్రోను రాజును యర్మూతు రాజును లాకీషు రాజును ఎగ్లోను రాజును కూడుకొని, తామును తమ సేనలన్నియు బయలుదేరి, గిబియోను ముందర దిగి, గిబియోనీయులతో యుద్ధము చేసిరి.

yehO 10:5 kaabaTTi amOreeyula ayiduguru raajulanu, anagaa yerooshalaemu raajunu hebrOnu raajunu yarmootu raajunu laakeeshu raajunu eglOnu raajunu kooDukoni, taamunu tama saenalanniyu bayaludaeri, gibiyOnu muMdara digi, gibiyOneeyulatO yuddhamu chaesiri.

యెహో 10:6 గిబియోనీయులు మన్యములలో నివసించు అమోరీయుల రాజులందరు కూడి మా మీదికి దండెత్తి వచ్చియున్నారు గనుక, నీ దాసులను చెయ్యి విడువక త్వరగా మాయొద్దకు వచ్చి మాకు సహాయముచేసి మమ్మును రక్షించుమని గిల్గాలులో దిగియున్న పాళెములో యెహోషువకు వర్తమానము పంపగా

yehO 10:6 gibiyOneeyulu manyamulalO nivasiMchu amOreeyula raajulaMdaru kooDi maa meediki daMDetti vachchiyunnaaru ganuka, nee daasulanu cheyyi viDuvaka tvaragaa maayoddaku vachchi maaku sahaayamuchaesi mammunu rakshiMchumani gilgaalulO digiyunna paaLemulO yehOshuvaku vartamaanamu paMpagaa

యెహో 10:7 యెహోషువయును అతని యొద్దనున్న యోధులందరును పరాక్రమముగల శూరులందరును గిల్గాలునుండి బయలుదేరిరి.

yehO 10:7 yehOshuvayunu atani yoddanunna yOdhulaMdarunu paraakramamugala SoorulaMdarunu gilgaalunuMDi bayaludaeriri.

యెహో 10:8 అప్పుడు యెహోవా వారికి భయపడకుము, నీ చేతికి వారిని అప్పగించియున్నాను, వారిలో ఎవడును నీ యెదుట నిలువడని యెహోషువతో సెలవియ్యగా

yehO 10:8 appuDu yehOvaa vaariki bhayapaDakumu, nee chaetiki vaarini appagiMchiyunnaanu, vaarilO evaDunu nee yeduTa niluvaDani yehOshuvatO selaviyyagaa

యెహో 10:9 యెహోషువ గిల్గాలునుండి ఆ రాత్రి అంతయు నడచి వారిమీద హఠాత్తుగా పడెను.

yehO 10:9 yehOshuva gilgaalunuMDi aa raatri aMtayu naDachi vaarimeeda haThaattugaa paDenu.

యెహో 10:10 అప్పుడు యెహోవా ఇశ్రాయేలీయుల యెదుట వారిని కలవరపరచగా యెహోషువ గిబియోను నెదుట మహా ఘోరముగా వారిని హతము చేసెను. బేత్ హోరోనుకు పైకిపోవు మార్గమున అజేకా వరకును మక్కేదా వరకును యోధులు వారిని తరిమి హతము చేయుచు వచ్చిరి.

yehO 10:10 appuDu yehOvaa iSraayaeleeyula yeduTa vaarini kalavaraparachagaa yehOshuva gibiyOnu neduTa mahaa ghOramugaa vaarini hatamu chaesenu. baet^ hOrOnuku paikipOvu maargamuna

ajaekaa varakunu makkaedaa varakunu yOdhulu vaarini tarimi hatamu chaeyuchu vachchiri.

యెహో 10:11 మరియు వారు ఇశ్రాయేలీయుల యెదుటనుండి బేత్ హోరోనుకు దిగిపోవు త్రోవను పారిపోవుచుండగా, వారు అజేకాకు వచ్చువరకు యెహోవా ఆకాశమునుండి గొప్ప వడగండ్లను వారిమీద పడవేసెను గనుక వారు దానిచేత చనిపోయిరి. ఇశ్రాయేలీయులు కత్తివాత చంపిన వారికంటె ఆ వడగండ్లచేత చచ్చినవారు ఎక్కువ మందియయిరి.

yehO 10:11 mariyu vaaru iSraayaeleeyula yeduTanuMDi baet^ hOrOnuku digipOvu trOvanu paaripOvuchuMDagaa, vaaru ajaekaaku vachchuvaraku yehOvaa aakaaSamunuMDi goppa vaDagaMDlanu vaarimeeda paDavaesenu ganuka vaaru daanichaeta chanipOyiri. iSraayaeleeyulu kattivaata chaMpina vaarikaMTe aa vaDagaMDlachaeta chachchinavaaru ekkuva maMdiyayiri.

యెహో 10:12 యెహోవా ఇశ్రాయేలీయుల యెదుట అమోరీయులను అప్పగించిన దినమున, ఇశ్రాయేలీయులు వినుచుండగా యెహోషువ యెహోవాకు ప్రార్థన చేసెను సూర్యుడా, నీవు గిబియోనులో నిలువుము. చంద్రుడా, నీవు అయ్యాలోను లోయలో నిలువుము. జనులు తమ శత్రువులమీద పగతీర్చుకొనువరకు సూర్యుడు నిలిచెను చంద్రుడు ఆగెను. అను మాట యాషారు గ్రంథములో వ్రాయబడియున్నది గదా.

yehO 10:12 yehOvaa iSraayaeleeyula yeduTa amOreeyulanu appagiMchina dinamuna, iSraayaeleeyulu vinuchuMDagaa yehOshuva yehOvaaku praarthana chaesenu sooryuDaa, neevu gibiyOnulO niluvumu. chaMdruDaa, neevu ayyaalOnu lOyalO niluvumu. janulu tama Satruvulameeda pagateerchukonuvaraku sooryuDu nilichenu chaMdruDu aagenu. anu maaTa yaashaaru graMthamulO vraayabaDiyunnadi gadaa.

యెహో 10:13 సూర్యుడు ఆకాశమధ్యమున నిలిచి యించుమించు ఒక నాడెల్ల అస్తమింప త్వరపడలేదు.

yehO 10:13 sooryuDu aakaaSamadhyamuna nilichi yiMchumiMchu oka naaDella astamiMpa tvarapaDalaedu.

యెహో 10:14 యెహోవా ఒక నరుని మనవి వినిన ఆ దినమువంటి దినము దానికి ముందేగాని దానికి తరువాతనేగాని యుండలేదు; నాడు యెహోవా ఇశ్రాయేలీయుల పక్షముగా యుద్ధము చేసెను.

yehO 10:14 yehOvaa oka naruni manavi vinina aa dinamuvaMTi dinamu daaniki muMdaegaani daaniki taruvaatanaegaani yuMDalaedu; naaDu yehOvaa iSraayaeleeyula pakshamugaa yuddhamu chaesenu.

యెహో 10:15 అప్పుడు యెహోషువయు అతనితోకూడ ఇశ్రాయేలీయులందరును గిల్గాలులోనున్న పాళెములోనికి తిరిగి వచ్చిరి.

yehO 10:15 appuDu yehOshuvayu atanitOkooDa iSraayaeleeyulaMdarunu gilgaalulOnunna paaLemulOniki tirigi vachchiri.

యెహో 10:16 ఆ రాజులయిదుగురు పారిపోయి మక్కేదాయందలి గుహలో దాగియుండిరి.

yehO 10:16 aa raajulayiduguru paaripOyi makkaedaayaMdali guhalO daagiyuMDiri.

యెహో 10:17 మక్కేదాయందలి గుహలో దాగియున్న ఆ రాజులయిదుగురు దొరికిరని యెహోషువకు తెలుపబడినప్పుడు

yehO 10:17 makkaedaayaMdali guhalO daagiyunna aa raajulayiduguru dorikirani yehOshuvaku telupabaDinappuDu

యెహో 10:18 యెహోషువ ఆ గుహ ద్వారమున కడ్డముగా గొప్ప రాళ్లను దొర్లించి వారిని కాచుటకు మనుష్యులను ఉంచుడి.

yehO 10:18 yehOshuva aa guha dvaaramuna kaDDamugaa goppa raaLlanu dorliMchi vaarini kaachuTaku manushyulanu uMchuDi.

యెహో 10:19 మీ దేవుడైన యెహోవా మీ శత్రువులను మీచేతికి అప్పగించియున్నాడు గనుక వారిని తమ పట్టణములలోనికి మరల వెళ్లనీయకుండ మీరు నిలువక వారిని తరిమి వారి వెనుకటివారిని కొట్టివేయుడనెను.

yehO 10:19 mee daevuDaina yehOvaa mee Satruvulanu meechaetiki appagiMchiyunnaaDu ganuka vaarini tama paTTaNamulalOniki marala veLlaneeyakuMDa meeru niluvaka vaarini tarimi vaari venukaTivaarini koTTivaeyuDanenu.

యెహో 10:20 వారు బొత్తిగా నశించువరకు యెహోషువయు ఇశ్రాయేలీయులును బహు జనసంహారము చేయుట కడతేర్చిన తరువాత వారిలో మిగిలియున్నవారు ప్రాకారముగల పట్టణములలో చొచ్చిరి.

yehO 10:20 vaaru bottigaa naSiMchuvaraku yehOshuvayu iSraayaeleeyulunu bahu janasaMhaaramu chaeyuTa kaDataerchina

taruvaata vaarilO migiliyunnavaaru praakaaramugala paTTaNamulalO chochchiri.

యెహో 10:21 జనులందరు మక్కేదాయందలి పాళెములోనున్న యెహోషువ యొద్దకు సురక్షితముగా తిరిగివచ్చిరి. ఇశ్రాయేలీయులకు విరోధముగా ఒక మాటయైన ఆడుటకు ఎవనికిని గుండె చాలకపోయెను.

yehO 10:21 janulaMdaru makkaedaayaMdali paaLemulOnunna yehOshuva yoddaku surakshitamugaa tirigivachchiri. iSraayaeleeyulaku virOdhamugaa oka maaTayaina aaDuTaku evanikini guMDe chaalakapOyenu.

యెహో 10:22 యెహోషువ ఆ గుహకు అడ్డము తీసివేసి గుహలోనుండి ఆ అయిదుగురు రాజులను నాయొద్దకు తీసికొనిరండని చెప్పగా

yehO 10:22 yehOshuva aa guhaku aDDamu teesivaesi guhalOnuMDi aa ayiduguru raajulanu naayoddaku teesikoniraMDani cheppagaa

యెహో 10:23 వారు ఆలాగు చేసి, యెరూషలేము రాజును హెబ్రోను రాజును యర్మూతు రాజును లాకీషు రాజును ఎగ్లోను రాజును ఆ రాజుల నయిదుగురిని ఆ గుహలోనుండి అతని యొద్దకు తీసికొనివచ్చిరి.

yehO 10:23 vaaru aalaagu chaesi, yerooshalaemu raajunu hebrOnu raajunu yarmootu raajunu laakeeshu raajunu eglOnu raajunu aa raajula nayidugurini aa guhalOnuMDi atani yoddaku teesikonivachchiri.

యెహో 10:24 వారు ఆ రాజులను వెలుపలికి రప్పించి యెహోషువ యొద్దకు తీసికొని వచ్చినప్పుడు యెహోషువ ఇశ్రాయేలీయులనందరిని పిలిపించి, తనతో యుద్ధమునకు వెళ్లివచ్చిన యోధుల అధిపతులతోమీరు దగ్గరకు రండి; ఈ రాజుల మెడలమీద మీ పాదముల నుంచుడని చెప్పగా వారు దగ్గరకు వచ్చి వారి మెడలమీద తమ పాదములనుంచిరి.

yehO 10:24 vaaru aa raajulanu velupaliki rappiMchi yehOshuva yoddaku teesikoni vachchinappuDu yehOshuva iSraayaeleeyulanaMdarini pilipiMchi, tanatO yuddhamunaku veLlivachchina yOdhula adhipatulatOmeeru daggaraku raMDi; ee raajula meDalameeda mee paadamula nuMchuDani cheppagaa vaaru daggaraku vachchi vaari meDalameeda tama paadamulanuMchiri.

యెహో 10:25 అప్పుడు యెహోషువ వారితో మీరు భయపడకుడి, జడియకుడి, దృఢత్వము వహించి ధైర్యముగా నుండుడి; మీరు ఎవరితో యుద్ధము చేయుదురో ఆ శత్రువులకందరికి యెహోవా వీరికి చేసినట్టు చేయుననెను.

yehO 10:25 appuDu yehOshuva vaaritO meeru bhayapaDakuDi, jaDiyakuDi, dRDhatvamu vahiMchi dhairyamugaa nuMDuDi; meeru evaritO yuddhamu chaeyudurO aa SatruvulakaMdariki yehOvaa veeriki chaesinaTTu chaeyunanenu.

యెహో 10:26 తరువాత యెహోషువ వారిని కొట్టి చంపి అయిదు చెట్లమీద వారిని ఉరిదీసెను; వారి శవములు సాయంకాలము వరకు ఆ చెట్లమీద వ్రేలాడుచుండెను.

yehO 10:26 taruvaata yehOshuva vaarini koTTi chaMpi ayidu cheTlameeda vaarini urideesenu; vaari Savamulu saayaMkaalamu varaku aa cheTlameeda vraelaaDuchuMDenu.

యెహో 10:27 ప్రొద్దు గ్రుంకు సమయమున యెహోషువ సెలవియ్యగా జనులు చెట్లమీదనుండి వారిని దించి, వారు దాగిన గుహలోనే ఆ శవములను పడవేసి ఆ గుహద్వారమున గొప్ప రాళ్లను వేసిరి. ఆ రాళ్లు నేటివరకున్నవి.

yehO 10:27 proddu gruMku samayamuna yehOshuva selaviyyagaa janulu cheTlameedanuMDi vaarini diMchi, vaaru daagina guhalOnae aa Savamulanu paDavaesi aa guhadvaaramuna goppa raaLlanu vaesiri. aa raaLlu naeTivarakunnavi.

యెహో 10:28 ఆ దినమున యెహోషువ మక్కేదాను పట్టుకొని దానిని దాని రాజును కత్తివాతను హతము చేసెను. అతడు వారిని దానిలోనున్న వారినందరిని నిర్మూలము చేసెను; యెరికో రాజునకు చేసినట్లు మక్కేదా రాజునకు చేసెను.

yehO 10:28 aa dinamuna yehOshuva makkaedaanu paTTukoni daanini daani raajunu kattivaatanu hatamu chaesenu. ataDu vaarini daanilOnunna vaarinaMdarini nirmoolamu chaesenu; yerikO raajunaku chaesinaTlu makkaedaa raajunaku chaesenu.

యెహో 10:29 యెహోషువయు అతనితో కూడ ఇశ్రాయేలీయులందరును మక్కేదానుండి లిబ్నాకు వచ్చి లిబ్నా వారితో యుద్ధము చేసిరి.

yehO 10:29 yehOshuvayu atanitO kooDa iSraayaeleeyulaMdarunu makkaedaanuMDi libnaaku vachchi libnaa vaaritO yuddhamu chaesiri.

యెహో 10:30 యెహోవా దానిని దాని రాజును ఇశ్రాయేలీయులకు అప్పగింపగా వారు నిశ్శేషముగా దానిని దానిలోనున్న వారినందరిని కత్తివాతను హతము చేసిరి. అతడు యెరికో రాజునకు చేసినట్లు దాని రాజునకును చేసెను.

yehO 10:30 yehOvaa daanini daani raajunu iSraayaeleeyulaku appagiMpagaa vaaru niSSaeshamugaa daanini daanilOnunna vaarinaMdarini kattivaatanu hatamu chaesiri. ataDu yerikO raajunaku chaesinaTlu daani raajunakunu chaesenu.

యెహో 10:31 అంతట యెహోషువయు అతనితో కూడ ఇశ్రాయేలీయులందరును లిబ్నానుండి లాకీషుకు వచ్చి దాని దగ్గర దిగి లాకీషు వారితో యుద్ధము చేయగా

yehO 10:31 aMtaTa yehOshuvayu atanitO kooDa iSraayaeleeyulaMdarunu libnaanuMDi laakeeshuku vachchi daani daggara digi laakeeshu vaaritO yuddhamu chaeyagaa

యెహో 10:32 యెహోవా లాకీషును ఇశ్రాయేలీయుల చేతికి అప్పగించెను. వారు రెండవ దినమున దానిని పట్టుకొని తాము లిబ్నాకు చేసినట్లే దానిని దానిలోనున్న వారినందరిని కత్తివాత హతము చేసిరి.

yehO 10:32 yehOvaa laakeeshunu iSraayaeleeyula chaetiki appagiMchenu. vaaru reMDava dinamuna daanini paTTukoni taamu libnaaku chaesinaTlae daanini daanilOnunna vaarinaMdarini kattivaata hatamu chaesiri.

యెహో 10:33 లాకీషుకు సహాయము చేయుటకు గెజెరు రాజైన హోరాము రాగా యెహోషువ నిశ్శేషముగా అతనిని అతని జనులను హతము చేసెను.

yehO 10:33 laakeeshuku sahaayamu chaeyuTaku gejeru raajaina hOraamu raagaa yehOshuva niSSaeshamugaa atanini atani janulanu hatamu chaesenu.

యెహో 10:34 అప్పుడు యెహోషువయు అతనితో కూడ ఇశ్రాయేలీయులందరును లాకీషునుండి ఎగ్లోనునకును వచ్చి దాని యెదుట దిగి దాని నివాసులతో యుద్ధము చేసి

yehO 10:34 appuDu yehOshuvayu atanitO kooDa iSraayaeleeyulaMdarunu laakeeshunuMDi eglOnunakunu vachchi daani yeduTa digi daani nivaasulatO yuddhamu chaesi

యెహో 10:35 ఆ దినమున దానిని పట్టుకొని కత్తివాతను వారిని హతము చేసిరి. అతడు లాకీషుకు చేసినట్లే దానిలోనున్న వారినందరిని ఆ దినము నిర్మూలము చేసెను.

yehO 10:35 aa dinamuna daanini paTTukoni kattivaatanu vaarini hatamu chaesiri. ataDu laakeeshuku chaesinaTlae daanilOnunna vaarinaMdarini aa dinamu nirmoolamu chaesenu.

యెహో 10:36 అప్పుడు యెహోషువయు అతనితో కూడ ఇశ్రాయేలీయులందరును ఎగ్లోనునుండి హెబ్రోను మీదికి పోయి దాని జనులతో యుద్ధము చేసి

yehO 10:36 appuDu yehOshuvayu atanitO kooDa iSraayaeleeyulaMdarunu eglOnunuMDi hebrOnu meediki pOyi daani janulatO yuddhamu chaesi

యెహో 10:37 దానిని పట్టుకొని దానిని దాని రాజును దాని సమస్త పురములను దానిలోనున్న వారినందరిని కత్తివాతను హతము చేసిరి. అతడు ఎగ్లోనుకు చేసినట్లే దానిని దానిలోనున్న వారినందరిని నిర్మూలము చేసెను.

yehO 10:37 daanini paTTukoni daanini daani raajunu daani samasta puramulanu daanilOnunna vaarinaMdarini kattivaatanu hatamu chaesiri. ataDu eglOnuku chaesinaTlae daanini daanilOnunna vaarinaMdarini nirmoolamu chaesenu.

యెహో 10:38 అప్పుడు యెహోషువయు అతనితో కూడ ఇశ్రాయేలీయులందరు దెబీరువైపు తిరిగి దాని జనులతో యుద్ధము చేసి

yehO 10:38 appuDu yehOshuvayu atanitO kooDa iSraayaeleeyulaMdaru debeeruvaipu tirigi daani janulatO yuddhamu chaesi

యెహో 10:39 దానిని దాని రాజును దాని సమస్త పురములను పట్టుకొని కత్తివాతను హతము చేసి దానిలోనున్న వారినందరిని నిర్మూలము చేసిరి. అతడు హెబ్రోనుకు చేసినట్లు, లిబ్నాకును దాని రాజునకును చేసినట్లు, అతడు దెబీరుకును దాని రాజునకును చేసెను.

yehO 10:39 daanini daani raajunu daani samasta puramulanu paTTukoni kattivaatanu hatamu chaesi daanilOnunna vaarinaMdarini nirmoolamu chaesiri. ataDu hebrOnuku chaesinaTlu, libnaakunu daani raajunakunu chaesinaTlu, ataDu debeerukunu daani raajunakunu chaesenu.

యెహో 10:40 అప్పుడు యెహోషువ మన్యప్రదేశమును దక్షిణ ప్రదేశమును షెఫేలా ప్రదేశమును చరియల ప్రదేశమును వాటి రాజులనందరిని జయించెను. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా ఆజ్ఞాపించినట్లు అతడు శేషమేమియు లేకుండ ఊపిరిగల సమస్తమును నిర్మూలము చేసెను.

yehO 10:40 appuDu yehOshuva manyapradaeSamunu dakshiNa pradaeSamunu shephaelaa pradaeSamunu chariyala pradaeSamunu vaaTi raajulanaMdarini jayiMchenu. iSraayaeleeyula daevuDaina yehOvaa

aaj~naapiMchinaTlu ataDu Saeshamaemiyu laekuMDa oopirigala samastamunu nirmoolamu chaesenu.

యెహో 10:41 కాదేషు బర్నేయ మొదలుకొని గాజావరకు గిబియోను వరకు గోషేను దేశమంతటిని యెహోషువ జయించెను.

yehO 10:41 kaadaeshu barnaeya modalukoni gaajaavaraku gibiyOnu varaku gOshaenu daeSamaMtaTini yehOshuva jayiMchenu.

యెహో 10:42 ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇశ్రాయేలీయుల పక్షముగా యుద్ధము చేయుచుండెను గనుక ఆ సమస్త రాజులనందరిని వారి దేశములను యెహోషువ ఒక దెబ్బతోనే పట్టుకొనెను.

yehO 10:42 iSraayaelu daevuDaina yehOvaa iSraayaeleeyula pakshamugaa yuddhamu chaeyuchuMDenu ganuka aa samasta raajulanaMdarini vaari daeSamulanu yehOshuva oka debbatOnae paTTukonenu.

యెహో 10:43 తరువాత యెహోషువయు అతనితోకూడ ఇశ్రాయేలీయులందరును గిల్గాలులోని పాళెమునకు తిరిగివచ్చిరి.


yehO 10:43 taruvaata yehOshuvayu atanitOkooDa iSraayaeleeyulaMdarunu gilgaalulOni paaLemunaku tirigivachchiri.

BIBLE Nestam
*Disciples of JESUS*

# yehOshuva

# adhyaayamu 11

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 11:1 హాసోరు రాజైన యాబీను జరిగినవాటిని గూర్చి విని మాదోను రాజైన యోబాబుకును షిమ్రోను రాజుకును అక్షాపు రాజుకును

yehO 11:1 haasOru raajaina yaabeenu jariginavaaTini goorchi vini maadOnu raajaina yObaabukunu shimrOnu raajukunu akshaapu raajukunu

యెహో 11:2 ఉత్తరదిక్కుననున్న మన్యదేశములోను కిన్నెరెతు దక్షిణదిక్కుననున్న అరాబాలోను షెఫేలాలోను పడమటనున్న దోరు మన్యములోను ఉన్న రాజులకును

yehO 11:2 uttaradikkunanunna manyadaeSamulOnu kinneretu dakshiNadikkunanunna araabaalOnu shephaelaalOnu paDamaTanunna dOru manyamulOnu unna raajulakunu

యెహో 11:3 తూర్పు పడమటి దిక్కులయందలి కనానీయులకును అమోరీయులకును హిత్తీయులకును పెరిజ్జీయులకును మన్యములోనున్న యెబూసీయులకును మిస్పా దేశమందలి హెర్మోను దిగువనుండు హివ్వీయులకును వర్తమానము పంపగా

yehO 11:3 toorpu paDamaTi dikkulayaMdali kanaaneeyulakunu amOreeyulakunu hitteeyulakunu perijjeeyulakunu manyamulOnunna yebooseeyulakunu mispaa daeSamaMdali hermOnu diguvanuMDu hivveeyulakunu vartamaanamu paMpagaa

యెహో 11:4 వారు సముద్రతీరమందలి యిసుకరేణువులంత విస్తారముగానున్న తమ సైనికులనందరిని సమకూర్చుకొని, విస్తారమైన గుఱ్ఱములతోను రథములతోను బయలుదేరిరి.

yehO 11:4 vaaru samudrateeramaMdali yisukaraeNuvulaMta vistaaramugaanunna tama sainikulanaMdarini samakoorchukoni, vistaaramaina gu~r~ramulatOnu rathamulatOnu bayaludaeriri.

యెహో 11:5 ఆ రాజులందరు కూడుకొని ఇశ్రాయేలీయులతో యుద్ధము చేయుటకు మేరోము నీళ్లయొద్దకు వచ్చి దిగగా

yehO 11:5 aa raajulaMdaru kooDukoni iSraayaeleeyulatO yuddhamu chaeyuTaku maerOmu neeLlayoddaku vachchi digagaa

యెహో 11:6 యెహోవా వారికి భయపడకుము, రేపు ఈ వేళకు ఇశ్రాయేలీయులచేత సంహరింపబడిన వారినిగా నేను వారినందరిని అప్పగించెదను. నీవు వారి గుఱ్ఱముల గుదికాలి నరమును తెగకోసి వారి రథములను అగ్నిచేత కాల్చుదువని యెహోషువతో సెలవిచ్చెను.

yehO 11:6 yehOvaa vaariki bhayapaDakumu, raepu ee vaeLaku iSraayaeleeyulachaeta saMhariMpabaDina vaarinigaa naenu vaarinaMdarini appagiMchedanu. neevu vaari gu~r~ramula gudikaali naramunu tegakOsi vaari rathamulanu agnichaeta kaalchuduvani yehOshuvatO selavichchenu.

యెహో 11:7 కాబట్టి యెహోషువయు అతనితో కూడనున్న యోధులందరును హఠాత్తుగా మేరోము నీళ్ల యొద్దకు వారి మీదికి వచ్చి వారిమీద పడగా

yehO 11:7 kaabaTTi yehOshuvayu atanitO kooDanunna yOdhulaMdarunu haThaattugaa maerOmu neeLla yoddaku vaari meediki vachchi vaarimeeda paDagaa

యెహో 11:8 యెహోవా ఇశ్రాయేలీయుల చేతికి వారిని అప్పగించెను. వీరు వారిని హతము చేసి మహాసీదోను వరకును మిశ్రేపొత్మాయిము వరకును తూర్పువైపున మిస్పే లోయవరకును వారిని తరిమి నిశ్శేషముగా చంపిరి.

yehO 11:8 yehOvaa iSraayaeleeyula chaetiki vaarini appagiMchenu. veeru vaarini hatamu chaesi mahaaseedOnu varakunu miSraepotmaayimu varakunu toorpuvaipuna mispae lOyavarakunu vaarini tarimi niSSaeshamugaa chaMpiri.

యెహో 11:9 యెహోవా యెహోషువతో సెలవిచ్చినట్లు అతడు వారికి చేసెను. అతడు వారి గుఱ్ఱముల గుదికాలి నరమును తెగకోసి వారి రథములను అగ్నితో కాల్చివేసెను.

yehO 11:9 yehOvaa yehOshuvatO selavichchinaTlu ataDu vaariki chaesenu. ataDu vaari gu~r~ramula gudikaali naramunu tegakOsi vaari rathamulanu agnitO kaalchivaesenu.

యెహో 11:10 ఆ కాలమున యెహోషువ వెనుకకు తిరిగి హాసోరును పట్టుకొని దాని రాజును కత్తివాతను హతము చేసెను. పూర్వము హాసోరు ఆ సమస్త రాజ్యములకు ప్రధానము.

yehO 11:10 aa kaalamuna yehOshuva venukaku tirigi haasOrunu paTTukoni daani raajunu kattivaatanu hatamu chaesenu. poorvamu haasOru aa samasta raajyamulaku pradhaanamu.

యెహో 11:11 ఇశ్రాయేలీయులు దానిలోనున్న ప్రతి వానిని కత్తివాతను హతము చేసిరి. ఎవరును తప్పించుకొనకుండ యెహోషువ వారినందరిని నిర్మూలము చేసెను. అతడు హాసోరును అగ్నితో కాల్చివేసెను.

yehO 11:11 iSraayaeleeyulu daanilOnunna prati vaanini kattivaatanu hatamu chaesiri. evarunu tappiMchukonakuMDa yehOshuva

vaarinaMdarini nirmoolamu chaesenu. ataDu haasOrunu agnitO kaalchivaesenu.

యెహో 11:12 యెహోషువ ఆ రాజులనందరిని హతము చేసి వారి పట్టణములను పట్టుకొని కొల్లబెట్టెను; యెహోవా సేవకుడైన మోషే ఆజ్ఞాపించినట్లు అతడు వారిని నిర్మూలము చేసెను.

yehO 11:12 yehOshuva aa raajulanaMdarini hatamu chaesi vaari paTTaNamulanu paTTukoni kollabeTTenu; yehOvaa saevakuDaina mOshae aaj~naapiMchinaTlu ataDu vaarini nirmoolamu chaesenu.

యెహో 11:13 అయితే యెహోషువ హాసోరును కాల్చివేసెను గాని మెట్టలమీద కట్టబడియున్న పట్టణములను ఇశ్రాయేలీయులు కాల్చివేయలేదు.

yehO 11:13 ayitae yehOshuva haasOrunu kaalchivaesenu gaani meTTalameeda kaTTabaDiyunna paTTaNamulanu iSraayaeleeyulu kaalchivaeyalaedu.

యెహో 11:14 ఆ పట్టణముల సంబంధమైన కొల్లసొమ్మును పశువులను ఇశ్రాయేలీయులు దోచుకొనిరి. నరులలో ఒకనిని విడువకుండ అందరిని నశింపజేయువరకు కత్తివాతను హతము చేయుచు వచ్చిరి.

yehO 11:14 aa paTTaNamula saMbaMdhamaina kollasommunu paSuvulanu iSraayaeleeyulu dOchukoniri. narulalO okanini viDuvakuMDa aMdarini naSiMpajaeyuvaraku kattivaatanu hatamu chaeyuchu vachchiri.

యెహో 11:15 యెహోవా తన సేవకుడైన మోషేకు ఆజ్ఞాపించినట్లు మోషే యెహోషువకు ఆజ్ఞాపించెను, యెహోషువ ఆలాగే చేసెను. యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన వాటన్నిటిలో నొకటియు అతడు చేయక విడువలేదు.

yehO 11:15 yehOvaa tana saevakuDaina mOshaeku aaj~naapiMchinaTlu mOshae yehOshuvaku aaj~naapiMchenu, yehOshuva aalaagae chaesenu. yehOvaa mOshaeku aaj~naapiMchina vaaTanniTilO nokaTiyu ataDu chaeyaka viDuvalaedu.

యెహో 11:16 యెహోషువ శేయీరుకు పోవు హాలాకు కొండ మొదలుకొని

yehO 11:16 yehOshuva Saeyeeruku pOvu haalaaku koMDa modalukoni

యెహో 11:17 లెబానోను లోయలో హెర్మోను కొండ దిగువనున్న బయల్గాదు వరకు ఆ దేశమంతటిని, అనగా మన్యమును దక్షిణదేశమంతటిని గోషేను దేశమంతటిని షెఫేలా ప్రదేశమును

మైదానమును ఇశ్రాయేలు కొండలను వాటి లోయలను వాటి రాజులనందరిని పట్టుకొని వారిని కొట్టి చంపెను.

yehO 11:17 lebaanOnu lOyalO hermOnu koMDa diguvanunna bayalgaadu varaku aa daeSamaMtaTini, anagaa manyamunu dakshiNadaeSamaMtaTini gOshaenu daeSamaMtaTini shephaelaa pradaeSamunu maidaanamunu iSraayaelu koMDalanu vaaTi lOyalanu vaaTi raajulanaMdarini paTTukoni vaarini koTTi chaMpenu.

యెహో 11:18 బహుదినములు యెహోషువ ఆ రాజులందరితో యుద్ధము చేసెను. గిబియోను నివాసులైన హివ్వీయులుగాక

yehO 11:18 bahudinamulu yehOshuva aa raajulaMdaritO yuddhamu chaesenu. gibiyOnu nivaasulaina hivveeyulugaaka

యెహో 11:19 ఇశ్రాయేలీయులతో సంధిచేసిన పట్టణము మరి ఏదియు లేదు. ఆ పట్టణములన్నిటిని వారు యుద్ధములో పట్టుకొనిరి.

yehO 11:19 iSraayaeleeyulatO saMdhichaesina paTTaNamu mari aediyu laedu. aa paTTaNamulanniTini vaaru yuddhamulO paTTukoniri.

యెహో 11:20 వారిని నిర్మూలము చేయుడని యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఇశ్రాయేలీయులు కనికరింపక వారిని నాశనము చేయు నిమిత్తము వారు ఇశ్రాయేలీయులతో యుద్ధము చేయుటకు వచ్చునట్లు యెహోవా వారి హృదయములను కఠినపరచియుండెను.

yehO 11:20 vaarini nirmoolamu chaeyuDani yehOvaa mOshaeku aaj~naapiMchinaTlu iSraayaeleeyulu kanikariMpaka vaarini naaSanamu chaeyu nimittamu vaaru iSraayaeleeyulatO yuddhamu chaeyuTaku vachchunaTlu yehOvaa vaari hRdayamulanu kaThinaparachiyuMDenu.

యెహో 11:21 ఆ కాలమున యెహోషువ వచ్చి మన్యదేశములోను, అనగా హెబ్రోనులోను దెబీరులోను అనాబులోను యూదా మన్యములన్నిటిలోను ఇశ్రాయేలీయుల మన్య ప్రదేశములన్నిటిలోను ఉన్న అనాకీయులను నాశనము చేసెను. యెహోషువ వారిని వారి పట్టణములను నిర్మూలము చేసెను.

yehO 11:21 aa kaalamuna yehOshuva vachchi manyadaeSamulOnu, anagaa hebrOnulOnu debeerulOnu anaabulOnu yoodaa manyamulanniTilOnu iSraayaeleeyula manya pradaeSamulanniTilOnu unna anaakeeyulanu naaSanamu chaesenu. yehOshuva vaarini vaari paTTaNamulanu nirmoolamu chaesenu.

యెహో 11:22 ఇశ్రాయేలీయుల దేశమందు అనాకీయులలో ఎవడును మిగిలియుండలేదు; గాజాలోను గాతులోను అష్డోదులోను మాత్రమే కొందరు మిగిలియుండిరి.

yehO 11:22 iSraayaeleeyula daeSamaMdu anaakeeyulalO evaDunu migiliyuMDalaedu; gaajaalOnu gaatulOnu ashDOdulOnu maatramae koMdaru migiliyuMDiri.

యెహో 11:23 యెహోవా మోషేతో చెప్పినట్లు యెహోషువ దేశమంతటిని పట్టుకొనెను. యెహోషువ వారి గోత్రముల చొప్పున ఇశ్రాయేలీయులకు స్వాస్థ్యముగా దాని నప్పగించెను. అప్పుడు యుద్ధము లేకుండ దేశము సుభిక్షముగా నుండెను.


yehO 11:23 yehOvaa mOshaetO cheppinaTlu yehOshuva daeSamaMtaTini paTTukonenu. yehOshuva vaari gOtramula choppuna iSraayaeleeyulaku svaasthyamugaa daani nappagiMchenu. appuDu yuddhamu laekuMDa daeSamu subhikshamugaa nuMDenu.

BIBLE Nestam
Disciples of JESUS

# yehOshuva

# adhyaayamu 12

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 12:1 ఇశ్రాయేలీయులు యొర్దానుకు తూర్పుగా అవతలనున్న అర్నోను లోయ మొదలుకొని హెర్మోను కొండ వరకు తూర్పునందలి మైదానమంతటిలో హతము చేసి వారి దేశములను స్వాధీనపరచుకొనిన రాజులు ఎవరనగా

yehO 12:1 iSraayaeleeyulu yordaanuku toorpugaa avatalanunna arnOnu lOya modalukoni hermOnu koMDa varaku toorpunaMdali maidaanamaMtaTilO hatamu chaesi vaari daeSamulanu svaadheenaparachukonina raajulu evaranagaa

యెహో 12:2 అమోరీయుల రాజైన సీహోను అతడు హెష్బోనులో నివసించి, అర్నోను ఏటి తీరమునందలి అరోయేరు నుండి, అనగా ఆ యేటిలోయ నడుమనుండి గిలాదు అర్ధభాగమును అమ్మోనీయులకు సరిహద్దుగానున్న యబ్బోకు ఏటి లోయ వరకును, తూర్పు దిక్కున కిన్నెరెతు సముద్రము వరకును, తూర్పు దిక్కున బెత్యేషిమోతు మార్గమున ఉప్పు సముద్రముగా నున్న

yehO 12:2 amOreeyula raajaina seehOnu ataDu heshbOnulO nivasiMchi, arnOnu aeTi teeramunaMdali arOyaeru nuMDi, anagaa aa yaeTilOya naDumanuMDi gilaadu ardhabhaagamunu ammOneeyulaku sarihaddugaanunna yabbOku aeTi lOya varakunu, toorpu dikkuna kinneretu samudramu varakunu, toorpu dikkuna betyaeshimOtu maargamuna uppu samudramugaa nunna

యెహో 12:3 అరాబా సముద్రము వరకును, దక్షిణదిక్కున పిస్గా కొండచరియల దిగువనున్న మైదానము వరకును ఏలినవాడు.

yehO 12:3 araabaa samudramu varakunu, dakshiNadikkuna pisgaa koMDachariyala diguvanunna maidaanamu varakunu aelinavaaDu.

యెహో 12:4 ఇశ్రాయేలీయులు బాషాను రాజైన ఓగుదేశమును పట్టుకొనిరి. అతడు రెఫాయీయుల శేషములో నొకడు. అతడు అష్తారోతులోను ఎద్రెయిలోను నివసించి గెషూరీయుల యొక్కయు మాయకాతీయుల యొక్కయు సరిహద్దువరకు బాషాను అంతటిలోను సల్కాలోను

yehO 12:4 iSraayaeleeyulu baashaanu raajaina OgudaeSamunu paTTukoniri. ataDu rephaayeeyula SaeshamulO nokaDu. ataDu ashtaarOtulOnu edreyilOnu nivasiMchi geshooreeyula yokkayu maayakaateeyula yokkayu sarihadduvaraku baashaanu aMtaTilOnu salkaalOnu

యెహో 12:5 హెర్మోనులోను హెష్బోను రాజైన సీహోను సరిహద్దు వరకు గిలాదు అర్ధభాగములోను రాజ్యమేలినవాడు.

yehO 12:5 hermOnulOnu heshbOnu raajaina seehOnu sarihaddu varaku gilaadu ardabhaagamulOnu raajyamaelinavaaDu.

యెహో 12:6 యెహోవా సేవకుడైన మోషేయు ఇశ్రాయేలీయులును వారిని హతము చేసి, యెహోవా సేవకుడైన మోషే రూబేనీయులకును గాదీయులకును మనష్షే అర్ధగోత్రపు వారికిని స్వాస్థ్యముగా దాని నిచ్చెను.

yehO 12:6 yehOvaa saevakuDaina mOshaeyu iSraayaeleeyulunu vaarini hatamu chaesi, yehOvaa saevakuDaina mOshae roobaeneeyulakunu gaadeeyulakunu manashshae ardhagOtrapu vaarikini svaasthyamugaa daani nichchenu.

యెహో 12:7 యొర్దానుకు అవతల, అనగా పడమటిదిక్కున లెబానోను లోయలోని బయల్గాదు మొదలుకొని శేయీరు వరకు నుండు హాలాకు కొండ వరకు యెహోషువయు ఇశ్రాయేలీయులును జయించిన దేశపు రాజులు వీరు. యెహోషువ దానిని ఇశ్రాయేలీయులకు వారి గోత్రముల వారి చొప్పున స్వాస్థ్యముగా ఇచ్చెను.

yehO 12:7 yordaanuku avatala, anagaa paDamaTidikkuna lebaanOnu lOyalOni bayalgaadu modalukoni Saeyeeru varaku nuMDu haalaaku koMDa varaku yehOshuvayu iSraayaeleeyulunu jayiMchina daeSapu raajulu veeru. yehOshuva daanini iSraayaeleeyulaku vaari gOtramula vaari choppuna svaasthyamugaa ichchenu.

యెహో 12:8 మన్యములోను లోయలోను షెఫేలా ప్రదేశములోను చరియల ప్రదేశములలోను అరణ్యములోను దక్షిణ దేశములోను ఉండిన హిత్తీయులు అమోరీయులు కనానీయులు పెరిజ్జీయులు హివ్వీయులు యెబూసీయులను వారి రాజులను ఇశ్రాయేలీయులు పట్టుకొనిరి. వారెవరనగా యెరికో రాజు

yehO 12:8 manyamulOnu lOyalOnu shephaelaa pradaeSamulOnu chariyala pradaeSamulalOnu araNyamulOnu dakshiNa daeSamulOnu uMDina hitteeyulu amOreeyulu kanaaneeyulu perijjeeyulu hivveeyulu yebooseeyulanu vaari raajulanu iSraayaeleeyulu paTTukoniri. vaarevaranagaa yerikO raaju

యెహో 12:9 బేతేలునొద్దనున్న హాయి రాజు, యెరూషలేము రాజు,

yehO 12:9 baetaelunoddanunna haayi raaju, yerooshalaemu raaju,

యెహో 12:10 హెబ్రోను రాజు, యర్మూతు రాజు,

yehO 12:10 hebrOnu raaju, yarmootu raaju,

యెహో 12:11 లాకీషు రాజు, ఎగ్లోను రాజు,

yehO 12:11 laakeeshu raaju, eglOnu raaju,

యెహో 12:12 గెజెరు రాజు, దెబీరు రాజు,

yehO 12:12 gejeru raaju, debeeru raaju,

యెహో 12:13 గెదెరు రాజు, హోర్మా రాజు,

yehO 12:13 gederu raaju, hOrmaa raaju,

యెహో 12:14 అరాదు రాజు, లిబ్నా రాజు,

yehO 12:14 araadu raaju, libnaa raaju,

యెహో 12:15 అదుల్లాము రాజు, మక్కేదా రాజు,

yehO 12:15 adullaamu raaju, makkaedaa raaju,

యెహో 12:16 బేతేలు రాజు, తప్పూయ రాజు,

yehO 12:16 baetaelu raaju, tappooya raaju,

యెహో 12:17 హెపెరు రాజు, ఆఫెకు రాజు,

yehO 12:17 heperu raaju, aapheku raaju,

యెహో 12:18 లష్షారోను రాజు, మాదోను రాజు,

yehO 12:18 lashshaarOnu raaju, maadOnu raaju,

యెహో 12:19 హాసోరు రాజు, షిమ్రోన్మెరోను రాజు,

yehO 12:19 haasOru raaju, shimrOnmerOnu raaju,

యెహో 12:20 అక్షాపు రాజు, తానాకు రాజు,

yehO 12:20 akshaapu raaju, taanaaku raaju,

యెహో 12:21 మెగిద్దో రాజు, కెదెషు రాజు.

yehO 12:21 megiddO raaju, kedeshu raaju.

యెహో 12:22 కర్మెలులో యొక్నెయాము రాజు, దోరు మెట్టలలో దోరు రాజు,

yehO 12:22 karmelulo yokneyaamu raaju, dOru meTTalalO dOru raaju,

యెహో 12:23 గిల్గాలులోని గోయీయుల రాజు, తిర్సా రాజు,

yehO 12:23 gilgaalulOni gOyeeyula raaju, tirsaa raaju,

యెహో 12:24 ఆ రాజులందరి సంఖ్య ముప్పది యొకటి.


yehO 12:24 aa raajulaMdari saMkhya muppadi yokaTi.

BIBLE Nestam
Disciples of JESUS

# yehOshuva

## adhyaayamu 13

# English Transliteration Parallel Bible




www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

యెహో 13:1 యెహోషువ బహుదినములు గడచిన వృద్ధుడు కాగా యెహోవా అతనికి ఈలాగు సెలవిచ్చెను నీవు బహు దినములు గడచిన వృద్ధుడవు. స్వాధీనపరచుకొనుటకు అతివిస్తారమైన దేశము ఇంక మిగిలియున్నది.

yehO 13:1 yehOshuva bahudinamulu gaDachina vRddhuDu kaagaa yehOvaa ataniki eelaagu selavichchenu neevu bahu dinamulu gaDachina vRddhuDavu. svaadheenaparachukonuTaku ativistaaramaina daeSamu iMka migiliyunnadi.

యెహో 13:2 మిగిలిన దేశము ఏదనగా, ఫిలిష్తీయుల ప్రదేశములన్నియు, గెషూరీయుల దేశమంతయు, ఐగుప్తునకు తూర్పుననున్న షీహోరు మొదలుకొని

yehO 13:2 migilina daeSamu aedanagaa, philishteeyula pradaeSamulanniyu, geshooreeyula daeSamaMtayu, aiguptunaku toorpunanunna sheehOru modalukoni

యెహో 13:3 కనానీయులవని యెంచబడిన ఉత్తరదిక్కున ఎక్రోనీయుల సరిహద్దువరకును ఫిలిష్తీయుల అయిదుగురు సర్దారులకు చేరిన గాజీయుల యొక్కయు అష్డోదీయుల యొక్కయు అష్కెలోనీయుల యొక్కయు గాతీయుల యొక్కయు ఎక్రోనీయుల యొక్కయు దేశమును

yehO 13:3 kanaaneeyulavani yeMchabaDina uttaradikkuna ekrOneeyula sarihadduvarakunu philishteeyula ayiduguru sardaarulaku chaerina gaajeeyula yokkayu ashDOdeeyula yokkayu ashkelOneeyula yokkayu gaateeyula yokkayu ekrOneeyula yokkayu daeSamunu

యెహో 13:4 దక్షిణదిక్కున ఆవీయుల దేశమును కనానీయుల దేశమంతయు, సీదోనీయులదైన మేరా మొదలుకొని ఆఫెకు వరకున్న అమోరీయుల సరిహద్దు వరకును

yehO 13:4 dakshiNadikkuna aaveeyula daeSamunu kanaaneeyula daeSamaMtayu, seedOneeyuladaina maeraa modalukoni aapheku varakunna amOreeyula sarihaddu varakunu

యెహో 13:5 గిబ్లీయుల దేశమును, హెర్మోను కొండ దిగువనున్న బయల్గాదు మొదలుకొని హమాతునకు పోవు మార్గము వరకు లెబానోను ప్రదేశమంతయు, లెబానోను మొదలుకొని మిశ్రేపొత్మాయిము వరకును దేశము మిగిలియున్నది.

yehO 13:5 gibleeyula daeSamunu, hermOnu koMDa diguvanunna bayalgaadu modalukoni hamaatunaku pOvu maargamu varaku lebaanOnu pradaeSamaMtayu, lebaanOnu modalukoni miSraepotmaayimu varakunu daeSamu migiliyunnadi.

యెహో 13:6 మన్యపు నివాసులనందరిని సీదోనీయులనందరిని నేను ఇశ్రాయేలీయుల యెదుటనుండి వెళ్లగొట్టెదను. కావున నేను నీ కాజ్ఞాపించినట్లు నీవు ఇశ్రాయేలీయులకు స్వాస్థ్యముగా దాని పంచిపెట్టవలెను.

yehO 13:6 manyapu nivaasulanaMdarini seedOneeyulanaMdarini naenu iSraayaeleeyula yeduTanuMDi veLlagoTTedanu. kaavuna naenu nee kaaj~naapiMchinaTlu neevu iSraayaeleeyulaku svaasthyamugaa daani paMchipeTTavalenu.

యెహో 13:7 తొమ్మిది గోత్రములకును మనష్షే అర్ధ గోత్రమునకును ఈ దేశమును స్వాస్థ్యముగా పంచిపెట్టుము. యెహోవా సేవకుడైన మోషే వారికిచ్చినట్లు

yehO 13:7 tommidi gOtramulakunu manashshae ardha gOtramunakunu ee daeSamunu svaasthyamugaa paMchipeTTumu. yehOvaa saevakuDaina mOshae vaarikichchinaTlu

యెహో 13:8 రూబేనీయులు గాదీయులు తూర్పుదిక్కున యొర్దాను అవతల మోషే వారికిచ్చిన స్వాస్థ్యమును పొందిరి.

yehO 13:8 roobaeneeyulu gaadeeyulu toorpudikkuna yordaanu avatala mOshae vaarikichchina svaasthyamunu poMdiri.

యెహో 13:9 అది ఏదనగా అర్నోను ఏటిలోయ దరినున్న అరోయేరు మొదలుకొని ఆ లోయమధ్యనున్న పట్టణమునుండి దీబోను వరకు మేదెబా మైదానమంతయు, అమ్మోనీయుల సరిహద్దు వరకు హెష్బోనులో ఏలికయు

yehO 13:9 adi aedanagaa arnOnu aeTilOya darinunna arOyaeru modalukoni aa lOyamadhyanunna paTTaNamunuMDi deebOnu varaku maedebaa maidaanamaMtayu, ammOneeyula sarihaddu varaku heshbOnulO aelikayu

యెహో 13:10 అమోరీయుల రాజునైన సీహోనుయొక్క సమస్త పురములును

yehO 13:10 amOreeyula raajunaina seehOnuyokka samasta puramulunu

యెహో 13:11 గిలాదును, గెషూరీయుల యొక్కయు మాయకాతీయుల యొక్కయు దేశము, హెర్మోను మన్యమంతయు, సల్కావరకు బాషాను దేశమంతయు

yehO 13:11 gilaadunu, geshooreeyula yokkayu maayakaateeyula yokkayu daeSamu, hermOnu manyamaMtayu, salkaavaraku baashaanu daeSamaMtayu

యెహో 13:12 రెఫాయీయుల శేషములో అష్తారోతులోను ఎద్రెయీలోను ఏలికయైన ఓగురాజ్యమంతయు మిగిలియున్నది. మోషే ఆ రాజులను జయించి వారి దేశమును పట్టుకొనెను.

yehO 13:12 rephaayeeyula SaeshamulO ashtaarOtulOnu edreyeelOnu aelikayaina OguraajyamaMtayu migiliyunnadi. mOshae aa raajulanu jayiMchi vaari daeSamunu paTTukonenu.

యెహో 13:13 అయితే ఇశ్రాయేలీయులు గెషూరీయుల దేశమునైనను మాయకాతీయుల దేశమునైనను పట్టుకొనలేదు గనుక గెషూరీయులును మాయకాతీయులును నేటివరకు ఇశ్రాయేలీయుల మధ్యను నివసించుచున్నారు.

yehO 13:13 ayitae iSraayaeleeyulu geshooreeyula daeSamunainanu maayakaateeyula daeSamunainanu paTTukonalaedu ganuka geshooreeyulunu maayakaateeyulunu naeTivaraku iSraayaeleeyula madhyanu nivasiMchuchunnaaru.

యెహో 13:14 లేవి గోత్రమునకే అతడు స్వాస్థ్యము ఇయ్యలేదు. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా వారితో సెలవిచ్చినట్లు ఆయనకు అర్పింపబడు హోమములే వారికి స్వాస్థ్యము.

yehO 13:14 laevi gOtramunakae ataDu svaasthyamu iyyalaedu. iSraayaeleeyula daevuDaina yehOvaa vaaritO selavichchinaTlu aayanaku arpiMpabaDu hOmamulae vaariki svaasthyamu.

యెహో 13:15 వారి వంశములను బట్టి మోషే రూబేనీయులకు స్వాస్థ్యమిచ్చెను.

yehO 13:15 vaari vaMSamulanu baTTi mOshae roobaeneeyulaku svaasthyamichchenu.

యెహో 13:16 వారి సరిహద్దు ఏదనగా, అర్నోను ఏటిలోయ దరినున్న అరోయేరు మొదలుకొని ఆ లోయలోనున్న పట్టణమునుండి మేదెబా యొద్దనున్న మైదానమంతయు

yehO 13:16 vaari sarihaddu aedanagaa, arnOnu aeTilOya darinunna arOyaeru modalukoni aa lOyalOnunna paTTaNamunuMDi maedebaa yoddanunna maidaanamaMtayu

యెహో 13:17 హెష్బోనును మైదానములోని పట్టణములన్నియు, దీబోను బామోత్బయలు బేత్బయల్మెయోను

yehO 13:17 heshbOnunu maidaanamulOni paTTaNamulanniyu, deebOnu baamOtbayalu baetbayalmeyOnu

యెహో 13:18 యాహసు కెదేమోతు మేఫాతు

yehO 13:18 yaahasu kedaemOtu maephaatu

యెహో 13:19 కిర్యతాయిము సిబ్మాలోయలోని కొండమీది శెరెత్షహరు బెత్పయోరు పిస్గా కొండచరియలు

yehO 13:19 kiryataayimu sibmaalOyalOni koMDameedi Seretshaharu betpayOru pisgaa koMDachariyalu

యెహో 13:20 బెత్యేషిమోతు అను పట్టణములును మైదానములోని పట్టణములన్నియు, హెష్బోనులో ఏలికయు,

yehO 13:20 betyaeshimOtu anu paTTaNamulunu maidaanamulOni paTTaNamulanniyu, heshbOnulO aelikayu,

యెహో 13:21 మోషే జయించినవాడునైన సీహోను వశముననున్న ఎవీ రేకెము సూరు హోరు రేబ అను మిద్యానురాజుల దేశమును అమోరీయుల రాజైన సీహోను రాజ్యమంతయు వారికి స్వాస్థ్య ముగా ఇచ్చెను.

yehO 13:21 mOshae jayiMchinavaaDunaina seehOnu vaSamunanunna evee raekemu sooru hOru raeba anu midyaanuraajula daeSamunu amOreeyula raajaina seehOnu raajyamaMtayu vaariki svaasthya mugaa ichchenu.

యెహో 13:22 ఇశ్రాయేలీయులు బెయోరు కుమారుడును సోదెగాడునైన బిలామును తాము చంపిన తక్కినవారితో పాటు ఖడ్గముతో చంపిరి.

yehO 13:22 iSraayaeleeyulu beyOru kumaaruDunu sOdegaaDunaina bilaamunu taamu chaMpina takkinavaaritO paaTu khaDgamutO chaMpiri.

యెహో 13:23 యొర్దాను ప్రదేశమంతయు రూబేనీయులకు సరిహద్దు; అదియు దానిలోని పట్టణములును గ్రామములును రూబేనీయుల వంశముల లెక్కచొప్పున వారికి కలిగిన స్వాస్థ్యము.

yehO 13:23 yordaanu pradaeSamaMtayu roobaeneeyulaku sarihaddu; adiyu daanilOni paTTaNamulunu graamamulunu roobaeneeyula vaMSamula lekkachoppuna vaariki kaligina svaasthyamu.

యెహో 13:24 మోషే గాదు గోత్రమునకు, అనగా గాదీయులకు వారి వంశముల చొప్పున స్వాస్థ్యమిచ్చెను.

yehO 13:24 mOshae gaadu gOtramunaku, anagaa gaadeeyulaku vaari vaMSamula choppuna svaasthyamichchenu.

యెహో 13:25 వారి సరిహద్దు యాజెరును గిలాదు పట్టణములన్నియు, రబ్బాకు ఎదురుగానున్న అరోయేరువరకు అమ్మోనీయుల దేశములో సగమును

yehO 13:25 vaari sarihaddu yaajerunu gilaadu paTTaNamulanniyu, rabbaaku edurugaanunna arOyaeruvaraku ammOneeyula daeSamulO sagamunu

యెహో 13:26 హెష్బోను మొదలుకొని రామత్మిజ్పె బెటొనీము వరకును మహనయీము మొదలుకొని దెబీరు సరిహద్దు వరకును

yehO 13:26 heshbOnu modalukoni raamatmijpe beToneemu varakunu mahanayeemu modalukoni debeeru sarihaddu varakunu

యెహో 13:27 లోయలో బేతారాము బేత్నిమ్రా సుక్కోతు సాపోను, అనగా హెష్బోను రాజైన సీహోను రాజ్యశేషమును తూర్పు దిక్కున యొర్దాను అవతల కిన్నెరెతు సముద్రతీరము వరకునున్న యొర్దాను ప్రదేశమును.

yehO 13:27 lOyalO baetaaraamu baetnimraa sukkOtu saapOnu, anagaa heshbOnu raajaina seehOnu raajyaSaeshamunu toorpu dikkuna yordaanu avatala kinneretu samudrateeramu varakununna yordaanu pradaeSamunu.

యెహో 13:28 వారి వంశముల చొప్పున గాదీయులకు స్వాస్థ్యమైన పట్టణములును గ్రామములును ఇవి.

yehO 13:28 vaari vaMSamula choppuna gaadeeyulaku svaasthyamaina paTTaNamulunu graamamulunu ivi.

యెహో 13:29 మోషే మనష్షే అర్థగోత్రమునకు స్వాస్థ్యమిచ్చెను. అది వారి వంశములచొప్పున మనష్షీయుల అర్థగోత్రమునకు స్వాస్థ్యము.

yehO 13:29 mOshae manashshae arthagOtramunaku svaasthyamichchenu. adi vaari vaMSamulachoppuna manashsheeyula arthagOtramunaku svaasthyamu.

యెహో 13:30 వారి సరిహద్దు మహనయీము మొదలుకొని బాషాను యావత్తును, బాషాను రాజైన ఓగు సర్వ రాజ్యమును, బాషానులోని యాయీరు పురములైన బాషానులోని అరువది పట్టణములును.

yehO 13:30 vaari sarihaddu mahanayeemu modalukoni baashaanu yaavattunu, baashaanu raajaina Ogu sarva raajyamunu, baashaanulOni yaayeeru puramulaina baashaanulOni aruvadi paTTaNamulunu.

యెహో 13:31 గిలాదులో సగమును, అష్తారోతు ఎద్రయియునను బాషానులో ఓగు రాజ్య పట్టణములును మనష్షే కుమారుడైన మాకీరు, అనగా మాకీరీయులలో సగముమందికి వారి వంశములచొప్పున కలిగినవి.

yehO 13:31 gilaadulO sagamunu, ashtaarOtu edrayiyunanu baashaanulO Ogu raajya paTTaNamulunu manashshae kumaaruDaina maakeeru, anagaa maakeereeyulalO sagamumaMdiki vaari vaMSamulachoppuna kaliginavi.

యెహో 13:32 యెరికోయొద్ద తూర్పుదిక్కున యొర్దాను అవతలనున్న మోయాబు మైదానములో మోషే పంచి పెట్టిన స్వాస్థ్యములు ఇవి.

yehO 13:32 yerikOyodda toorpudikkuna yordaanu avatalanunna mOyaabu maidaanamulO mOshae paMchi peTTina svaasthyamulu ivi.

యెహో 13:33 లేవీ గోత్రమునకు మోషే స్వాస్థ్యము పంచిపెట్టలేదు; ఏలయనగా ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా వారితో సెలవిచ్చినట్లు ఆయనే వారికి స్వాస్థ్యము.

yehO 13:33 laevee gOtramunaku mOshae svaasthyamu paMchipeTTalaedu; aelayanagaa iSraayaeleeyula daevuDaina yehOvaa vaaritO selavichchinaTlu aayanae vaariki svaasthyamu.


BIBLE Nestam

Disciples of JESUS

# yehOshuva

## adhyaayamu 14

# English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

యెహో 14:1 ఇశ్రాయేలీయులు కనాను దేశమున పొందిన స్వాస్థ్యములు ఇవి.

yehO 14:1 iSraayaeleeyulu kanaanu daeSamuna poMdina svaasthyamulu ivi.

యెహో 14:2 మోషే ద్వారా యెహోవా ఆజ్ఞాపించినట్లు యాజకుడైన ఎలియాజరును నూను కుమారుడైన యెహోషువయు ఇశ్రాయేలీయుల గోత్రములయొక్క పితరుల కుటుంబముల ప్రధానులును చీట్లు వేసి, తొమ్మిది గోత్రములవారికిని అర్ధగోత్రపు వారికిని ఆ స్వాస్థ్యములను పంచిపెట్టిరి.

yehO 14:2 mOshae dvaaraa yehOvaa aaj~naapiMchinaTlu yaajakuDaina eliyaajarunu noonu kumaaruDaina yehOshuvayu iSraayaeleeyula gOtramulayokka pitarula kuTuMbamula pradhaanulunu cheeTlu vaesi, tommidi gOtramulavaarikini ardhagOtrapu vaarikini aa svaasthyamulanu paMchipeTTiri.

యెహో 14:3 మోషే రెండు గోత్రములకును అర్ధగోత్రమునకును యొర్దాను అవతలి స్వాస్థ్యముల నిచ్చియుండెను. అతడు వారిలో లేవీయులకు ఏ స్వాస్థ్యము ఇయ్యలేదు

yehO 14:3 mOshae reMDu gOtramulakunu ardhagOtramunakunu yordaanu avatali svaasthyamula nichchiyuMDenu. ataDu vaarilO laeveeyulaku ae svaasthyamu iyyalaedu

యెహో 14:4 యోసేపు వంశకులగు మనష్షే ఎఫ్రాయిములను రెండు గోత్రములవారు నివసించుటకు పట్టణములును వారి పశువులకును వారి మందలకును పట్టణముల సమీపభూములను మాత్రమేకాక లేవీయులకు ఆ దేశమున ఏ స్వాస్థ్యము ఇయ్యలేదు.

yehO 14:4 yOsaepu vaMSakulagu manashshae ephraayimulanu reMDu gOtramulavaaru nivasiMchuTaku paTTaNamulunu vaari paSuvulakunu vaari maMdalakunu paTTaNamula sameepabhoomulanu maatramaekaaka laeveeyulaku aa daeSamuna ae svaasthyamu iyyalaedu.

యెహో 14:5 యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఇశ్రాయేలీయులు చేసి దేశమును పంచుకొనిరి.

yehO 14:5 yehOvaa mOshaeku aaj~naapiMchinaTlu iSraayaeleeyulu chaesi daeSamunu paMchukoniri.

యెహో 14:6 యూదా వంశస్థులు గిల్గాలులో యెహోషువ యొద్దకు రాగా కెనెజీయుడగు యెపున్నె కుమారుడైన కాలేబు అతనితో ఈలాగు మనవిచేసెను కాదేషు బర్నేయలో దైవజనుడైన మోషేతో యెహోవా నన్నుగూర్చియు నిన్నుగూర్చియు చెప్పినమాట నీ వెరుగుదువు.

yehO 14:6 yoodaa vaMSasthulu gilgaalulO yehOshuva yoddaku raagaa kenejeeyuDagu yephunne kumaaruDaina kaalaebu atanitO eelaagu manavichaesenu kaadaeshu barnaeyalO daivajanuDaina mOshaetO yehOvaa nannugoorchiyu ninnugoorchiyu cheppinamaaTa nee veruguduvu.

యెహో 14:7 దేశమును వేగుచూచుటకు యెహోవా సేవకుడైన మోషే కాదేషు బర్నేయలోనుండి నన్ను పంపినప్పుడు నేను నలువది ఏండ్లవాడను; ఎవరికిని భయపడక నేను చూచినది చూచినట్టే అతనికి వర్తమానము తెచ్చితిని.

yehO 14:7 daeSamunu vaeguchoochuTaku yehOvaa saevakuDaina mOshae kaadaeshu barnaeyalOnuMDi nannu paMpinappuDu naenu naluvadi aeMDlavaaDanu; evarikini bhayapaDaka naenu choochinadi choochinaTTae ataniki vartamaanamu techchitini.

యెహో 14:8 నాతోకూడ బయలుదేరి వచ్చిన నా సహోదరులు జనుల హృదయములను కరుగచేయగా నేను నా దేవుడైన యెహోవాను నిండు మనస్సుతో అనుసరించితిని.

yehO 14:8 naatOkooDa bayaludaeri vachchina naa sahOdarulu janula hRdayamulanu karugachaeyagaa naenu naa daevuDaina yehOvaanu niMDu manassutO anusariMchitini.

యెహో 14:9 ఆ దినమున మోషే ప్రమాణము చేసి నీవు నా దేవుడైన యెహోవాను నిండు మనస్సుతో అనుసరించితివి గనుక నీవు అడుగుపెట్టిన భూమి నిశ్చయముగా నీకును నీ సంతానమునకును ఎల్లప్పుడును స్వాస్థ్యముగా ఉండుననెను.

yehO 14:9 aa dinamuna mOshae pramaaNamu chaesi neevu naa daevuDaina yehOvaanu niMDu manassutO anusariMchitivi ganuka neevu aDugupeTTina bhoomi niSchayamugaa neekunu nee saMtaanamunakunu ellappuDunu svaasthyamugaa uMDunanenu.

యెహో 14:10 యెహోవా చెప్పినట్లు యెహోవా మోషేకు ఆ మాట సెలవిచ్చినప్పటి నుండి ఇశ్రాయేలీయులు అరణ్యములో నడచిన యీ నలువది ఐదు ఏండ్లు ఆయన నన్ను సజీవునిగా కాపాడియున్నాడు; ఇదిగో నేనిప్పుడు ఎనబదియయిదేండ్ల వాడను.

yehO 14:10 yehOvaa cheppinaTlu yehOvaa mOshaeku aa maaTa selavichchinappaTi nuMDi iSraayaeleeyulu araNyamulO naDachina yee naluvadi aidu aeMDlu aayana nannu sajeevunigaa kaapaaDiyunnaaDu; idigO naenippuDu enabadiyayidaeMDla vaaDanu.

యెహో 14:11 మోషే నన్ను పంపిననాడు నాకెంత బలమో నేటివరకు నాకంత బలము. యుద్ధము చేయుటకు గాని వచ్చుచు పోవుచునుండుటకు గాని నాకెప్పటియట్లు బలమున్నది.

yehO 14:11 mOshae nannu paMpinanaaDu naakeMta balamO naeTivaraku naakaMta balamu. yuddhamu chaeyuTaku gaani vachchuchu pOvuchunuMDuTaku gaani naakeppaTiyaTlu balamunnadi.

యెహో 14:12 కాబట్టి ఆ దినమున యెహోవా సెలవిచ్చిన యీ కొండ ప్రదేశమును నాకు దయచేయుము; అనాకీయులును ప్రాకారముగల గొప్ప పట్టణములును అక్కడ ఉన్న సంగతి ఆ దినమున నీకు వినబడెను. యెహోవా నాకు తోడైయుండినయెడల యెహోవా సెలవిచ్చినట్లు వారి దేశమును స్వాధీనపరచుకొందును.

yehO 14:12 kaabaTTi aa dinamuna yehOvaa selavichchina yee koMDa pradaeSamunu naaku dayachaeyumu; anaakeeyulunu praakaaramugala goppa paTTaNamulunu akkaDa unna saMgati aa dinamuna neeku vinabaDenu. yehOvaa naaku tODaiyuMDinayeDala yehOvaa selavichchinaTlu vaari daeSamunu svaadheenaparachukoMdunu.

యెహో 14:13 యెఫున్నె కుమారుడైన కాలేబు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాను నిండు మనస్సుతో అనుసరించువాడు గనుక యెహోషువ అతని దీవించి అతనికి హెబ్రోనును స్వాస్థ్యముగా ఇచ్చెను.

yehO 14:13 yephunne kumaaruDaina kaalaebu iSraayaeleeyula daevuDaina yehOvaanu niMDu manassutO anusariMchuvaaDu ganuka yehOshuva atani deeviMchi ataniki hebrOnunu svaasthyamugaa ichchenu.

యెహో 14:14 కాబట్టి హెబ్రోను యెఫున్నె అను కెనెజీయుని కుమారుడైన కాలేబునకు నేటివరకు స్వాస్థ్యముగా నున్నది.

yehO 14:14 kaabaTTi hebrOnu yephunne anu kenejeeyuni kumaaruDaina kaalaebunaku naeTivaraku svaasthyamugaa nunnadi.

యెహో 14:15 పూర్వము హెబ్రోను పేరు కిర్యతర్బా. అర్బా అనాకీయులలో గొప్పవాడు అప్పుడు దేశము యుద్ధము లేకుండ నెమ్మదిగా ఉండెను.

yehO 14:15 poorvamu hebrOnu paeru kiryatarbaa. arbaa anaakeeyulalO goppavaaDu appuDu daeSamu yuddhamu laekuMDa nemmadigaa uMDenu.


BIBLE Nestam

Disciples of JESUS

# yehOshuva

## adhyaayamu 15

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 15:1 యూదా వంశస్థుల గోత్రమునకు వారి వంశముల చొప్పున చీట్లవలన వచ్చిన వంతు ఎదోము సరిహద్దు వరకును, అనగా దక్షిణదిక్కున సీను అరణ్యపు దక్షిణ దిగంతము వరకును ఉండెను.

yehO 15:1 yoodaa vaMSasthula gOtramunaku vaari vaMSamula choppuna cheeTlavalana vachchina vaMtu edOmu sarihaddu varakunu, anagaa dakshiNadikkuna seenu araNyapu dakshiNa digaMtamu varakunu uMDenu.

యెహో 15:2 దక్షిణమున వారి సరిహద్దు ఉప్పు సముద్రతీరమున దక్షిణదిశ చూచుచున్న అఖాతము మొదలుకొని వ్యాపించెను.

yehO 15:2 dakshiNamuna vaari sarihaddu uppu samudrateeramuna dakshiNadiSa choochuchunna akhaatamu modalukoni vyaapiMchenu.

యెహో 15:3 అది అక్రబ్బీము నెక్కు చోటికి దక్షిణముగా బయలుదేరి సీనువరకు పోయి కాదేషు బర్నేయకు దక్షిణముగా ఎక్కి హెస్రోనువరకు సాగి అద్దారు ఎక్కి కర్కాయువైపు తిరిగి

yehO 15:3 adi akrabbeemu nekku chOTiki dakshiNamugaa bayaludaeri seenuvaraku pOyi kaadaeshu barnaeyaku dakshiNamugaa ekki hesrOnuvaraku saagi addaaru ekki karkaayuvaipu tirigi

యెహో 15:4 అస్మోనువరకు సాగి ఐగుప్తు ఏటివరకు వ్యాపించెను. ఆ తట్టు సరిహద్దు సముద్రమువరకు వ్యాపించెను, అది మీకు దక్షిణపు సరిహద్దు.

yehO 15:4 asmOnuvaraku saagi aiguptu aeTivaraku vyaapiMchenu. aa taTTu sarihaddu samudramuvaraku vyaapiMchenu, adi meeku dakshiNapu sarihaddu.

యెహో 15:5 దాని తూర్పు సరిహద్దు యొర్దాను తుదవరకు నున్న ఉప్పు సముద్రము. ఉత్తరదిక్కు సరిహద్దు యొర్దాను తుదనున్న సముద్రాఖాతము మొదలుకొని వ్యాపించెను.

yehO 15:5 daani toorpu sarihaddu yordaanu tudavaraku nunna uppu samudramu. uttaradikku sarihaddu yordaanu tudanunna samudraakhaatamu modalukoni vyaapiMchenu.

యెహో 15:6 ఆ సరిహద్దు బేత్ హోగ్లావరకు సాగి బేతరాబా ఉత్తర దిక్కువరకు వ్యాపించెను. అక్కడనుండి ఆ సరిహద్దు రూబేనీయుడైన బోహను రాతివరకు వ్యాపించెను.

yehO 15:6 aa sarihaddu baet^ hOglaavaraku saagi baetaraabaa uttara dikkuvaraku vyaapiMchenu. akkaDanuMDi aa sarihaddu roobaeneeyuDaina bOhanu raativaraku vyaapiMchenu.

యెహో 15:7 ఆ సరిహద్దు ఆకోరులోయనుండి దెబీరు వరకును ఏటికి దక్షిణతీరముననున్న అదుమ్మీము నెక్కుచోటికి ఎదురుగా నున్న గిల్గాలునకు అభిముఖముగా ఉత్తరదిక్కు వైపునకును వ్యాపించెను. ఆ సరిహద్దు ఏన్షేమెషు నీళ్లవరకు వ్యాపించెను. దాని కొన ఏన్రోగేలునొద్ద నుండెను.

yehO 15:7 aa sarihaddu aakOrulOyanuMDi debeeru varakunu aeTiki dakshiNateeramunanunna adummeemu nekkuchOTiki edurugaa nunna gilgaalunaku abhimukhamugaa uttaradikku vaipunakunu vyaapiMchenu. aa sarihaddu aen^shaemeshu neeLlavaraku vyaapiMchenu. daani kona aen^rOgaelunodda nuMDenu.

యెహో 15:8 ఆ సరిహద్దు పడమట బెన్హిన్నోము లోయ మార్గముగా దక్షిణదిక్కున యెబూసీయుల దేశమువరకు, అనగా యెరూషలేమువరకు నెక్కెను. ఆ సరిహద్దు పడమట హిన్నోము లోయకు ఎదురుగానున్న కొండ నడికొప్పువరకు వ్యాపించెను. అది ఉత్తర దిక్కున రెఫాయీయుల లోయ తుదనున్నది.

yehO 15:8 aa sarihaddu paDamaTa ben^hinnOmu lOya maargamugaa dakshiNadikkuna yebooseeyula daeSamuvaraku, anagaa yerooshalaemuvaraku nekkenu. aa sarihaddu paDamaTa hinnOmu lOyaku edurugaanunna koMDa naDikoppuvaraku vyaapiMchenu. adi uttara dikkuna rephaayeeyula lOya tudanunnadi.

యెహో 15:9 ఆ సరిహద్దు ఆ కొండ నడికొప్పునుండియు నెఫ్తోయ నీళ్లయూట యొద్దనుండియు ఏఫ్రోనుకొండ పురములవరకు వ్యాపించెను. ఆ సరిహద్దు కిర్యత్యారీమను బాలావరకు సాగెను.

yehO 15:9 aa sarihaddu aa koMDa naDikoppunuMDiyu nephtOya neeLlayooTa yoddanuMDiyu aephrOnukoMDa puramulavaraku vyaapiMchenu. aa sarihaddu kiryatyaareemanu baalaavaraku saagenu.

యెహో 15:10 ఆ సరిహద్దు పడమరగా బాలానుండి శేయీరు కొండకు వంపుగా సాగి కెసాలోనను యారీముకొండ యొక్క ఉత్తరపు వైపునకు దాటి బేత్షెమెషువరకు దిగి తిమ్నావైపునకు వ్యాపించెను.

yehO 15:10 aa sarihaddu paDamaragaa baalaanuMDi Saeyeeru koMDaku vaMpugaa saagi kesaalOnanu yaareemukoMDa yokka uttarapu vaipunaku daaTi baetshemeshuvaraku digi timnaavaipunaku vyaapiMchenu.

యెహో 15:11 ఉత్తరదిక్కున ఆ సరిహద్దు ఎక్రోనువరకు సాగి అక్కడనుండిన సరిహద్దు షిక్రోను వరకును పోయి బాలాకొండను దాటి యబ్నెయేలు వరకును ఆ సరిహద్దు సముద్రము వరకును వ్యాపించెను.

yehO 15:11 uttaradikkuna aa sarihaddu ekrOnuvaraku saagi akkaDanuMDina sarihaddu shikrOnu varakunu pOyi baalaakoMDanu daaTi yabneyaelu varakunu aa sarihaddu samudramu varakunu vyaapiMchenu.

యెహో 15:12 పడమటి సరిహద్దు గొప్ప సముద్రపు సరిహద్దువరకు వ్యాపించెను. యూదా సంతతివారి వంశముల చొప్పున వారి సరిహద్దు ఇదే.

yehO 15:12 paDamaTi sarihaddu goppa samudrapu sarihadduvaraku vyaapiMchenu. yoodaa saMtativaari vaMSamula choppuna vaari sarihaddu idae.

యెహో 15:13 యెహోవా యెహోషువకు ఇచ్చిన ఆజ్ఞచొప్పున యూదా వంశస్థుల మధ్యను యెఫున్నె కుమారుడైన కాలేబునకు ఒక వంతును, అనగా అనాకీయుల వంశకర్తయైన అర్బాయొక్క పట్టణమును ఇచ్చెను, అది హెబ్రోను.

yehO 15:13 yehOvaa yehOshuvaku ichchina aaj~nachoppuna yoodaa vaMSasthula madhyanu yephunne kumaaruDaina kaalaebunaku oka vaMtunu, anagaa anaakeeyula vaMSakartayaina arbaayokka paTTaNamunu ichchenu, adi hebrOnu.

యెహో 15:14 అక్కడనుండి కాలేబు అనాకుయొక్క ముగ్గురు కుమారులైన షెషయి అహీమాను తల్మయి అను అనాకీయుల వంశీయులను వెళ్లగొట్టి వారిదేశమును స్వాధీనపరచుకొనెను.

yehO 15:14 akkaDanuMDi kaalaebu anaakuyokka mugguru kumaarulaina sheshayi aheemaanu talmayi anu anaakeeyula vaMSeeyulanu veLlagoTTi vaaridaeSamunu svaadheenaparachukonenu.

యెహో 15:15 అక్కడనుండి అతడు దెబీరు నివాసులమీదికి పోయెను. అంతకుముందు దెబీరు పేరు కిర్యత్సేఫెరు.

yehO 15:15 akkaDanuMDi ataDu debeeru nivaasulameediki pOyenu. aMtakumuMdu debeeru paeru kiryatsaepheru.

యెహో 15:16 కాలేబు కిర్యత్సేఫెరును పట్టుకొని దానిని కొల్లపెట్టిన వానికి నా కుమార్తెయైన అక్సాను ఇచ్చి పెండ్లిచేసెదనని చెప్పగా

yehO 15:16 kaalaebu kiryatsaepherunu paTTukoni daanini kollapeTTina vaaniki naa kumaarteyaina aksaanu ichchi peMDlichaesedanani cheppagaa

యెహో 15:17 కాలేబు సహోదరుడును కనజు కుమారుడునైన ఒత్నీయేలు దాని పట్టుకొనెను గనుక అతడు తన కుమార్తెయైన అక్సాను అతనికిచ్చి పెండ్లిచేసెను.

yehO 15:17 kaalaebu sahOdaruDunu kanaju kumaaruDunaina otneeyaelu daani paTTukonenu ganuka ataDu tana kumaarteyaina aksaanu atanikichchi peMDlichaesenu.

యెహో 15:18 మరియు ఆమె తన పెనిమిటి యింటికి వచ్చినప్పుడు తన తండ్రిని ఒక పొలము అడుగుమని అతనిని ప్రేరేపించెను. ఆమె గాడిదను దిగగా కాలేబు ఆమెను చూచి నీకేమి కావలెనని ఆమె నడిగెను.

yehO 15:18 mariyu aame tana penimiTi yiMTiki vachchinappuDu tana taMDrini oka polamu aDugumani atanini praeraepiMchenu. aame gaaDidanu digagaa kaalaebu aamenu choochi neekaemi kaavalenani aame naDigenu.

యెహో 15:19 అందుకామె నాకు దీవెన దయచేయుము; నీవు నాకు దక్షిణభూమి యిచ్చియున్నావు గనుక నీటి మడుగులను నాకు దయచేయుమనగా అతడు ఆమెకు మెరక మడుగులను పల్లపు మడుగులను ఇచ్చెను.

yehO 15:19 aMdukaame naaku deevena dayachaeyumu; neevu naaku dakshiNabhoomi yichchiyunnaavu ganuka neeTi maDugulanu naaku dayachaeyumanagaa ataDu aameku meraka maDugulanu pallapu maDugulanu ichchenu.

యెహో 15:20 యూదా వంశస్థుల గోత్రమునకు వారి వంశముల చొప్పున కలిగిన స్వాస్థ్యమిది.

yehO 15:20 yoodaa vaMSasthula gOtramunaku vaari vaMSamula choppuna kaligina svaasthyamidi.

యెహో 15:21 దక్షిణదిక్కున ఎదోము సరిహద్దువరకు యూదా వంశస్థుల గోత్రముయొక్క పట్టణములు ఏవేవనగా కబ్సెయేలు

yehO 15:21 dakshiNadikkuna edOmu sarihadduvaraku yoodaa vaMSasthula gOtramuyokka paTTaNamulu aevaevanagaa kabseyaelu

యెహో 15:22 ఏదెరు యాగూరు కీనాది

yehO 15:22 aederu yaagooru keenaadi

యెహో 15:23 మోనా అదాదా కెదెషు

yehO 15:23 mOnaa adaadaa kedeshu

యెహో 15:24 హాసోరు యిత్నాను జీఫు

yehO 15:24 haasOru yitnaanu jeephu

యెహో 15:25 తెలెము బెయాలోతు క్రొత్త

yehO 15:25 telemu beyaalOtu krotta

యెహో 15:26 హాసోరు కెరీయోతు హెస్రోను

yehO 15:26 haasOru kereeyOtu hesrOnu

యెహో 15:27 అనబడిన హాసోరు అమాము

yehO 15:27 anabaDina haasOru amaamu

యెహో 15:28 షేమ మోలాదా హసర్గద్దా హెష్మోను

yehO 15:28 shaema mOlaadaa hasargaddaa heshmOnu

యెహో 15:29 బేత్పెలెతు హసర్షువలు బెయేర్షెబా

yehO 15:29 baetpeletu hasarshuvalu beyaershebaa

యెహో 15:30 బిజ్యోత్యాబాలా ఈయ్యె ఎజెము

yehO 15:30 bijyOtyaabaalaa eeyye ejemu

యెహో 15:31 ఎల్తోలదు కెసీలు హోర్మా సిక్లగు మద్మన్నా

yehO 15:31 eltOladu keseelu hOrmaa siklagu madmannaa

యెహో 15:32 సన్సన్నా లెబాయోతు షిల్హిము అయీను రిమ్మోను అనునవి, వాటి పల్లెలు పోగా ఈ పట్టణములన్నియు ఇరువది తొమ్మిది.

yehO 15:32 sansannaa lebaayOtu shilhimu ayeenu rimmOnu anunavi, vaaTi pallelu pOgaa ee paTTaNamulanniyu iruvadi tommidi.

యెహో 15:33 మైదానములో ఏవనగా ఎష్తాయోలు జొర్యా అష్నా

yehO 15:33 maidaanamulO aevanagaa eshtaayOlu joryaa ashnaa

యెహో 15:34 జానోహ ఏన్గన్నీము తప్పూయ ఏనాము

yehO 15:34 jaanOha aenganneemu tappooya aenaamu

యెహో 15:35 యర్మూతు అదుల్లాము శోకో అజేకా

yehO 15:35 yarmootu adullaamu SOkO ajaekaa

యెహో 15:36 షరాయిము అదీతాయిము గెదేరా గెదెరోతాయిము అనునవి. వాటి పల్లెలు పోగా పదునాలుగు పట్టణములు.

yehO 15:36 sharaayimu adeetaayimu gedaeraa gederOtaayimu anunavi. vaaTi pallelu pOgaa padunaalugu paTTaNamulu.

యెహో 15:37 సెనాను హదాషా మిగ్దోల్గాదు

yehO 15:37 senaanu hadaashaa migdOlgaadu

యెహో 15:38 దిలాను మిస్పే యొక్తయేలు

yehO 15:38 dilaanu mispae yoktayaelu

యెహో 15:39 లాకీషు బొస్కతు ఎగ్లోను

yehO 15:39 laakeeshu boskatu eglOnu

యెహో 15:40 కబ్బోను లహ్మాసు కిత్లిషు గెదెరోతు

yehO 15:40 kabbOnu lahmaasu kitlishu gederOtu

యెహో 15:41 బేత్దాగోను నయమా మక్కేదా అనునవి, వాటి పల్లెలు పోగా పదియారు పట్టణములు.

yehO 15:41 baetdaagOnu nayamaa makkaedaa anunavi, vaaTi pallelu pOgaa padiyaaru paTTaNamulu.

యెహో 15:42 లిబ్నా ఎతెరు ఆషాను యిప్తా అష్నానెసీబు

yehO 15:42 libnaa eteru aashaanu yiptaa ashnaaneseebu

యెహో 15:43 కెయీలా అక్జీబు మారేషా అనునవి,

yehO 15:43 keyeelaa akjeebu maaraeshaa anunavi,

యెహో 15:44 వాటి పల్లెలు పోగా తొమ్మిది పట్టణములు. ఎక్రోను దాని గ్రామములును పల్లెలును,

yehO 15:44 vaaTi pallelu pOgaa tommidi paTTaNamulu. ekrOnu daani graamamulunu pallelunu,

యెహో 15:45 ఎక్రోను మొదలుకొని సముద్రమువరకు అష్డోదు ప్రాంతమంతయు,

yehO 15:45 ekrOnu modalukoni samudramuvaraku ashDOdu praaMtamaMtayu,

యెహో 15:46 దాని పట్టణములును గ్రామములును, ఐగుప్తు ఏటివరకు పెద్ద సముద్రము వరకును అష్డోదును,

yehO 15:46 daani paTTaNamulunu graamamulunu, aiguptu aeTivaraku pedda samudramu varakunu ashDOdunu,

యెహో 15:47 గాజాను వాటి ప్రాంతము వరకును వాటి గ్రామములును పల్లెలును,

yehO 15:47 gaajaanu vaaTi praaMtamu varakunu vaaTi graamamulunu pallelunu,

యెహో 15:48 మన్య ప్రదేశమందు షామీరు యత్తీరు

yehO 15:48 manya pradaeSamaMdu shaameeru yatteeru

యెహో 15:49 శోకో దన్నా కిర్యత్సన్నా

yehO 15:49 SOkO dannaa kiryatsannaa

యెహో 15:50 అను దెబీరు అనాబు ఎష్టెమో

yehO 15:50 anu debeeru anaabu eshTemO

యెహో 15:51 ఆనీము గోషెను హోలోను గిలో అనునవి,

yehO 15:51 aaneemu gOshenu hOlOnu gilO anunavi,

యెహో 15:52 వాటి గ్రామములు పోగా పదకొండు పట్టణములు.

yehO 15:52 vaaTi graamamulu pOgaa padakoMDu paTTaNamulu.

యెహో 15:53 ఆరాబు దూమా ఎషాను

yehO 15:53 aaraabu doomaa eshaanu

యెహో 15:54 యానీము బేత్తపూయ అఫెకా హుమ్తా కిర్యతర్బా అను హెబ్రోను సీయోరు అనునవి, వాటి పల్లెలు పోగా తొమ్మిది పట్టణములు.

yehO 15:54 yaaneemu baettapooya aphekaa humtaa kiryatarbaa anu hebrOnu seeyOru anunavi, vaaTi pallelu pOgaa tommidi paTTaNamulu.

యెహో 15:55 మాయోను కర్మెలు జీఫు యుట్టయెజ్రెయేలు

yehO 15:55 maayOnu karmelu jeephu yuTTayejreyaelu

యెహో 15:56 యొక్దె యాము జానోహ

yehO 15:56 yokde yaamu jaanOha

యెహో 15:57 కయీను గిబియా తిమ్నా అనునవి, వాటి పల్లెలు పోగా పది పట్టణములు.

yehO 15:57 kayeenu gibiyaa timnaa anunavi, vaaTi pallelu pOgaa padi paTTaNamulu.

యెహో 15:58 హల్హూలు బేత్సూరు గెదోరు మారాతు

yehO 15:58 halhoolu baetsooru gedOru maaraatu

యెహో 15:59 బేతనోతు ఎల్తెకోననునవి, వాటి పల్లెలు పోగా ఆరు పట్టణములు.

yehO 15:59 baetanOtu eltekOnanunavi, vaaTi pallelu pOgaa aaru paTTaNamulu.

యెహో 15:60 కిర్యత్యారీమనగా కిర్యత్బయలు రబ్బా అనునవి, వాటి పల్లెలు పోగా రెండు పట్టణములు.

yehO 15:60 kiryatyaareemanagaa kiryatbayalu rabbaa anunavi, vaaTi pallelu pOgaa reMDu paTTaNamulu.

యెహో 15:61 అరణ్యమున బేతరాబా మిద్దీను సెకాకా నిబ్షాను యీల్మెలహు ఎన్గెదీ అనునవి,

yehO 15:61 araNyamuna baetaraabaa middeenu sekaakaa nibshaanu yeelmelahu engedee anunavi,

యెహో 15:62 వాటి పల్లెలు పోగా ఆరు పట్టణములు.

yehO 15:62 vaaTi pallelu pOgaa aaru paTTaNamulu.

యెహో 15:63 యెరూషలేములో నివసించిన యెబూసీయులను యూదా వంశస్థులు తోలివేయలేకపోయిరి గనుక యెబూసీయులు నేటివరకు యెరూషలేములో యూదా వంశస్థులయొద్ద నివసించుచున్నారు.

yehO 15:63 yerooshalaemulO nivasiMchina yebooseeyulanu yoodaa vaMSasthulu tOlivaeyalaekapOyiri ganuka yebooseeyulu naeTivaraku yerooshalaemulO yoodaa vaMSasthulayodda nivasiMchuchunnaaru.


BIBLE Nestam

*Disciples of JESUS*

# yehOshuva

## adhyaayamu 16

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 16:1 యోసేపు పుత్రులకు చీటివలన వచ్చిన వంతు యెరికో యెదుట యొర్దాను దరినుండెను,

yehO 16:1 yOsaepu putrulaku cheeTivalana vachchina vaMtu yerikO yeduTa yordaanu darinuMDenu,

యెహో 16:2 తూర్పుననున్న ఆ యెరికో యేటివెంబడిగా యెరికోనుండి బేతేలు మన్య దేశమువరకు అరణ్యము వ్యాపించును.

yehO 16:2 toorpunanunna aa yerikO yaeTiveMbaDigaa yerikOnuMDi baetaelu manya daeSamuvaraku araNyamu vyaapiMchunu.

యెహో 16:3 అది బేతేలు నుండి లూజువరకు పోయి అతారోతు అర్కీయుల సరిహద్దువరకు సాగి క్రింది బేత్‌హోరోను వరకును గెజెరు వరకును పడమటివైపుగా యప్లేతీయుల సరిహద్దువరకు వ్యాపించెను. దాని సరిహద్దు సముద్రమువరకు సాగెను.

yehO 16:3 adi baetaelu nuMDi loojuvaraku pOyi ataarOtu arkeeyula sarihadduvaraku saagi kriMdi baet^hOrOnu varakunu gejeru varakunu paDamaTivaipugaa yaplaeteeyula sarihadduvaraku vyaapiMchenu. daani sarihaddu samudramuvaraku saagenu.

యెహో 16:4 అక్కడ యోసేపు పుత్రులైన మనష్షే ఎఫ్రాయిములు స్వాస్థ్యమును పొందిరి.

yehO 16:4 akkaDa yOsaepu putrulaina manashshae ephraayimulu svaasthyamunu poMdiri.

యెహో 16:5 ఎఫ్రాయిమీయుల సరిహద్దు, అనగా వారి వంశముల చొప్పున వారికి ఏర్పడిన సరిహద్దు అతారోతు అద్దారు నుండి మీది బేత్‌హోరోనువరకు తూర్పుగా వ్యాపించెను.

yehO 16:5 ephraayimeeyula sarihaddu, anagaa vaari vaMSamula choppuna vaariki aerpaDina sarihaddu ataarOtu addaaru nuMDi meedi baet^hOrOnuvaraku toorpugaa vyaapiMchenu.

యెహో 16:6 వారి సరిహద్దు మిక్మెతాతు నొద్దనున్న సముద్రమువరకు పశ్చిమోత్తరముగా వ్యాపించి ఆ సరిహద్దు తానాత్షీలోనువరకు తూర్పువైపుగా చుట్టు తిరిగి యానోహావరకు తూర్పున దాని దాటి

yehO 16:6 vaari sarihaddu mikmetaatu noddanunna samudramuvaraku paSchimOttaramugaa vyaapiMchi aa sarihaddu taanaatsheelOnuvaraku toorpuvaipugaa chuTTu tirigi yaanOhaavaraku toorpuna daani daaTi

యెహో 16:7 యానోహానుండి అతారోతు వరకును నారాతా వరకును యెరికోకు తగిలి యొర్దాను నొద్ద తుదముట్టెను.

yehO 16:7 yaanOhaanuMDi ataarOtu varakunu naaraataa varakunu yerikOku tagili yordaanu nodda tudamuTTenu.

యెహో 16:8 తప్పూయ మొదలుకొని ఆ సరిహద్దు కానా యేటివరకు పశ్చిమముగా వ్యాపించును. అది వారి వంశములచొప్పున ఎఫ్రాయిమీయుల గోత్ర స్వాస్థ్యము.

yehO 16:8 tappooya modalukoni aa sarihaddu kaanaa yaeTivaraku paSchimamugaa vyaapiMchunu. adi vaari vaMSamulachoppuna ephraayimeeyula gOtra svaasthyamu.

యెహో 16:9 ఎఫ్రాయిమీయులకు అచ్చటచ్చట ఇయ్యబడిన పట్టణములు పోగా ఆ పట్టణములన్నియు వాటి గ్రామములును మనష్షీయుల స్వాస్థ్యములో నుండెను.

yehO 16:9 ephraayimeeyulaku achchaTachchaTa iyyabaDina paTTaNamulu pOgaa aa paTTaNamulanniyu vaaTi graamamulunu manashsheeyula svaasthyamulO nuMDenu.

యెహో 16:10 అయితే గెజెరులో నివసించిన కనానీయుల దేశమును వారు స్వాధీనపరుచుకొనలేదు. నేటివరకు ఆ కనానీయులు ఎఫ్రాయిమీయులమధ్య నివసించుచు పన్నుకట్టు దాసులైయున్నారు.

yehO 16:10 ayitae gejerulO nivasiMchina kanaaneeyula daeSamunu vaaru svaadheenaparuchukonalaedu. naeTivaraku aa kanaaneeyulu ephraayimeeyulamadhya nivasiMchuchu pannukaTTu daasulaiyunnaaru.


BIBLE Nestam

*Disciples of JESUS*

# yehOshuva

## adhyaayamu 17

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 17:1 మనష్షే యోసేపు పెద్దకుమారుడు గనుక అతని గోత్రమునకు, అనగా మనష్షే పెద్ద కుమారుడును గిలాదు దేశాధిపతియునైన మాకీరునకు చీట్లవలన వంతువచ్చెను. అతడు యుద్ధవీరుడైనందున అతనికి గిలాదును బాషానును వచ్చెను.

yehO 17:1 manashshae yOsaepu peddakumaaruDu ganuka atani gOtramunaku, anagaa manashshae pedda kumaaruDunu gilaadu daeSaadhipatiyunaina maakeerunaku cheeTlavalana vaMtuvachchenu. ataDu yuddhaveeruDainaMduna ataniki gilaadunu baashaanunu vachchenu.

యెహో 17:2 మనష్షీయులలో మిగిలినవారికి, అనగా అబియెజెరీయులకును హెలకీయులకును అశ్రీయేలీయులకును షెకెమీయులకును హెపెరీయులకును షెమీదీయులకును వారి వారి వంశములచొప్పున వంతువచ్చెను. వారి వంశములనుబట్టి యోసేపు కుమారుడైన మనష్షే యొక్క మగ సంతానమది.

yehO 17:2 manashsheeyulalO migilinavaariki, anagaa abiyejereeyulakunu helakeeyulakunu aSreeyaeleeyulakunu shekemeeyulakunu hepereeyulakunu shemeedeeyulakunu vaari vaari vaMSamulachoppuna vaMtuvachchenu. vaari vaMSamulanubaTTi yOsaepu kumaaruDaina manashshae yokka maga saMtaanamadi.

యెహో 17:3 మనష్షే మునిమనుమడును మాకీరు ఇనుమనుమడును గిలాదు మనుమడును హెపెరు కుమారుడునైన సెలోపెహాదుకు కుమార్తెలేగాని కుమారులు పుట్టలేదు. అతని కుమార్తెల పేరులు మహలా నోయా హొగ్లా మిల్కా తిర్సా అనునవి.

yehO 17:3 manashshae munimanumaDunu maakeeru inumanumaDunu gilaadu manumaDunu heperu kumaaruDunaina selOpehaaduku kumaartelaegaani kumaarulu puTTalaedu. atani kumaartela paerulu mahalaa nOyaa hoglaa milkaa tirsaa anunavi.

యెహో 17:4 వారు యాజకుడైన ఎలియాజరు ఎదుటికిని నూను కుమారుడైన యెహోషువ యెదుటికిని ప్రధానుల యెదుటికిని వచ్చి మా సహోదరులమధ్య మాకు స్వాస్థ్యమియ్యవలెనని యెహోవా మోషేకు ఆజ్ఞాపించెనని మనవి చేయగా యెహోషువ యెహోవా సెలవిచ్చినట్లు వారి తండ్రి యొక్క సహోదరులమధ్య వారికి స్వాస్థ్యములిచ్చెను.

yehO 17:4 vaaru yaajakuDaina eliyaajaru eduTikini noonu kumaaruDaina yehOshuva yeduTikini pradhaanula yeduTikini vachchi maa

sahOdarulamadhya maaku svaasthyamiyyavalenani yehOvaa mOshaeku aaj~naapiMchenani manavi chaeyagaa yehOshuva yehOvaa selavichchinaTTu vaari taMDri yokka sahOdarulamadhya vaariki svaasthyamulichchenu.

యెహో 17:5 కాబట్టి యొర్దాను అద్దరినున్న గిలాదు బాషానులుగాక మనష్షీయులకు పదివంతులు హెచ్చుగా వచ్చెను.

yehO 17:5 kaabaTTi yordaanu addarinunna gilaadu baashaanulugaaka manashsheeyulaku padivaMtulu hechchugaa vachchenu.

యెహో 17:6 ఏలయనగా మనష్షీయుల స్త్రీ సంతానమును వారి పురుష సంతానమును స్వాస్థ్యములు పొందెను. గిలాదుదేశము తక్కిన మనష్షీయులకు స్వాస్థ్యమాయెను.

yehO 17:6 aelayanagaa manashsheeyula stree saMtaanamunu vaari purusha saMtaanamunu svaasthyamulu poMdenu. gilaadudaeSamu takkina manashsheeyulaku svaasthyamaayenu.

యెహో 17:7 మనష్షీయుల సరిహద్దు ఆషేరునుండి షెకెమునకు తూర్పుగానున్న మిక్మెతావరకును దక్షిణమున ఏన్తప్పూయ నివాసులవైపునకు వ్యాపించెను.

yehO 17:7 manashsheeyula sarihaddu aashaerunuMDi shekemunaku toorpugaanunna mikmetaavarakunu dakshiNamuna aentappooya nivaasulavaipunaku vyaapiMchenu.

యెహో 17:8 తప్పూయదేశము మనష్షీయులదాయెను; అయితే మనష్షీయుల సరిహద్దులోని తప్పూయ ఎఫ్రాయిమీయులదాయెను.

yehO 17:8 tappooyadaeSamu manashsheeyuladaayenu; ayitae manashsheeyula sarihaddulOni tappooya ephraayimeeyuladaayenu.

యెహో 17:9 ఆ సరిహద్దు కానా యేటి దక్షిణదిక్కున ఆ యేటివరకు వ్యాపించెను. మనష్షీయుల ఊళ్లలో ఆ ఊళ్లు ఎఫ్రాయిమీయులకు కలిగెను; అయితే మనష్షీయుల సరిహద్దు ఆ యేటికి ఉత్తరముగా సముద్రమువరకు వ్యాపించెను. దక్షిణ భూమి ఎఫ్రాయిమీయులకును ఉత్తరభూమి మనష్షీయులకును కలిగెను.

yehO 17:9 aa sarihaddu kaanaa yaeTi dakshiNadikkuna aa yaeTivaraku vyaapiMchenu. manashsheeyula ooLlalO aa ooLlu ephraayimeeyulaku kaligenu; ayitae manashsheeyula sarihaddu aa yaeTiki uttaramugaa samudramuvaraku vyaapiMchenu. dakshiNa bhoomi ephraayimeeyulakunu uttarabhoomi manashsheeyulakunu kaligenu.

యెహో 17:10 సముద్రము వారి సరిహద్దు; ఉత్తరదిక్కున అది ఆషేరీయుల సరిహద్దుకును, తూర్పుదిక్కున ఇశ్శాఖారీయుల సరిహద్దుకును నడిచెను.

yehO 17:10 samudramu vaari sarihaddu; uttaradikkuna adi aashaereeyula sarihaddukunu, toorpudikkuna iSSaakhaareeyula sarihaddukunu naDichenu.

యెహో 17:11 ఇశ్శాఖారీయుల ప్రదేశములోను ఆషేరీయుల ప్రదేశములోను బేత్షెయాను దాని పురములును ఇబ్లెయామును దాని పురములును దోరు నివాసులును దాని పురములును ఏన్దోరు నివాసులును దాని పురములును తానాకు నివాసులును దాని పురములును మెగిద్దో నివాసులును దాని పురములును, అనగా మూడు కొండల ప్రదేశము మనష్షీయులకు కలిగియున్నది.

yehO 17:11 iSSaakhaareeyula pradaeSamulOnu aashaereeyula pradaeSamulOnu baetsheyaanu daani puramulunu ibleyaamunu daani puramulunu dOru nivaasulunu daani puramulunu aendOru nivaasulunu daani puramulunu taanaaku nivaasulunu daani puramulunu megiddO nivaasulunu daani puramulunu, anagaa mooDu koMDala pradaeSamu manashsheeyulaku kaligiyunnadi.

యెహో 17:12 కనానీయులు ఆ దేశములో నివసింపవలెనని గట్టిపట్టు పట్టియుండిరి గనుక మనష్షీయులు ఆ పురములను స్వాధీనపరచుకొనలేక పోయిరి.

yehO 17:12 kanaaneeyulu aa daeSamulO nivasiMpavalenani gaTTipaTTu paTTiyuMDiri ganuka manashsheeyulu aa puramulanu svaadheenaparachukonalaeka pOyiri.

యెహో 17:13 ఇశ్రాయేలీయులు బలవంతులైన తరువాత వారు కనానీయులచేత వెట్టిపనులు చేయించుకొనిరి కాని వారి దేశమును పూర్తిగా స్వాధీనపరచుకొనలేదు.

yehO 17:13 iSraayaeleeyulu balavaMtulaina taruvaata vaaru kanaaneeyulachaeta veTTipanulu chaeyiMchukoniri kaani vaari daeSamunu poortigaa svaadheenaparachukonalaedu.

యెహో 17:14 అప్పుడు యోసేపు పుత్రులు యెహోషువతో మా కేల ఒక్క చీటితో ఒక్క వంతునే స్వాస్థ్యముగా ఇచ్చితివి? మేము ఒక గొప్ప జనమే గదా? ఇదివరకు యెహోవా మమ్మును దీవించెనని మనవిచేయగా

yehO 17:14 appuDu yOsaepu putrulu yehOshuvatO maa kaela okka cheeTitO okka vaMtunae svaasthyamugaa ichchitivi? maemu oka goppa

janamae gadaa? idivaraku yehOvaa mammunu deeviMchenani manavichaeyagaa

యెహో 17:15 యెహోషువ మీరు గొప్ప జనము గనుక ఎఫ్రాయిమీయులయొక్క మన్యము మీకు ఇరుకుగా నున్నయెడల మీరు అడవికిపోయి అక్కడ పెరిజ్జీయుల దేశములోను రెఫాయీయుల దేశములోను మీకు మీరే చెట్లు నరకుకొనుడని వారితో చెప్పెను.

yehO 17:15 yehOshuva meeru goppa janamu ganuka ephraayimeeyulayokka manyamu meeku irukugaa nunnayeDala meeru aDavikipOyi akkaDa perijjeeyula daeSamulOnu rephaayeeyula daeSamulOnu meeku meerae cheTlu narakukonuDani vaaritO cheppenu.

యెహో 17:16 అందుకు యోసేపు పుత్రులుఆ మన్యము మాకు చాలదు; అదియుగాక పల్లపుచోటున నివసించు కనానీయుల కందరికి, అనగా బేత్షెయానులోని వారికిని దాని పురములలోని వారికిని యెజ్రెయేలు లోయలోని వారికిని ఇనుప రథములున్నవనిరి.

yehO 17:16 aMduku yOsaepu putruluaa manyamu maaku chaaladu; adiyugaaka pallapuchOTuna nivasiMchu kanaaneeyula kaMdariki, anagaa baetsheyaanulOni vaarikini daani puramulalOni vaarikini yejreyaelu lOyalOni vaarikini inupa rathamulunnavaniri.

యెహో 17:17 అప్పుడు యెహోషువ యోసేపు పుత్రులైన ఎఫ్రాయిమీయులను మనష్షీయులను చూచి మీరు ఒక విస్తారజనము,

yehO 17:17 appaDu yehOshuva yOsaepu putrulaina ephraayimeeyulanu manashsheeyulanu choochi meeru oka vistaarajanamu,

యెహో 17:18 మీకు అధికబలము గలదు, మీకు ఒక్కవంతు చీటియే కాదు; ఆ కొండ మీదే, అది అరణ్యము గనుక మీరు దానిని నరకుడి, అప్పుడు ఆ ప్రదేశము మీదగును; కనానీయులకు ఇనుపరథములుండినను వారు బలవంతులైయుండినను మీరు వారి దేశమును స్వాధీనపరచుకొనగలరనెను.


yehO 17:18 meeku adhikabalamu galadu, meeku okkavaMtu cheeTiyae kaadu; aa koMDa meedae, adi araNyamu ganuka meeru daanini narakuDi, appuDu aa pradaeSamu meedagunu; kanaaneeyulaku inuparathamuluMDinanu vaaru balavaMtulaiyuMDinanu meeru vaari daeSamunu svaadheenaparachukonagalaranenu.

BIBLE Nestam
Disciples of JESUS

# yehOshuva

## adhyaayamu 18

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 18:1 ఇశ్రాయేలీయులు ఆ దేశమును స్వాధీనపరచుకొనిన తరువాత వారందరు షిలోహునకు కూడి వచ్చి అక్కడ ప్రత్యక్షపు గుడారము వేసిరి.

yehO 18:1 iSraayaeleeyulu aa daeSamunu svaadheenaparachukonina taruvaata vaaraMdaru shilOhunaku kooDi vachchi akkaDa pratyakshapu guDaaramu vaesiri.

యెహో 18:2 ఇశ్రాయేలీయులలో స్వాస్థ్యములు ఇంక పొందని యేడు గోత్రములు ఉండెను.

yehO 18:2 iSraayaeleeyulalO svaasthyamulu iMka poMdani yaeDu gOtramulu uMDenu.

యెహో 18:3 కావున యెహోషువ ఇశ్రాయేలీయులతో ఇట్లనెను మీ పితరుల దేవుడైన యెహోవా మీకిచ్చిన దేశమును స్వాధీనపరచుకొన వెళ్లకుండ మీరెన్నాళ్లు తడవుచేసెదరు?

yehO 18:3 kaavuna yehOshuva iSraayaeleeyulatO iTlanenu mee pitarula daevuDaina yehOvaa meekichchina daeSamunu svaadheenaparachukona veLlakuMDa meerennaaLlu taDavuchaesedaru?

యెహో 18:4 ప్రతి గోత్రమునుండి ముగ్గురేసి మనుష్యులను నాయొద్దకు రప్పించినయెడల నేను వారిని పంపెదను; వారు లేచి దేశ సంచారము చేయుచు ఆ యా స్వాస్థ్యములచొప్పున దాని వివరమును వ్రాసి నాయొద్దకు తీసికొనివచ్చెదరు.

yehO 18:4 prati gOtramunuMDi mugguraesi manushyulanu naayoddaku rappiMchinayeDala naenu vaarini paMpedanu; vaaru laechi daeSa saMchaaramu chaeyuchu aa yaa svaasthyamulachoppuna daani vivaramunu vraasi naayoddaku teesikonivachchedaru.

యెహో 18:5 వారు ఏడు వంతులుగా దాని పంచుకొందురు. యూదా వంశస్థులు దక్షిణదిక్కున తమ సరిహద్దు లోపల నిలిచియుండవలెను. యోసేపు పుత్రులు ఉత్తర దిక్కున తమ సరిహద్దు లోపల నిలిచియుండవలెను.

yehO 18:5 vaaru aeDu vaMtulugaa daani paMchukoMduru. yoodaa vaMSasthulu dakshiNadikkuna tama sarihaddu lOpala nilichiyuMDavalenu. yOsaepu putrulu uttara dikkuna tama sarihaddu lOpala nilichiyuMDavalenu.

యెహో 18:6 మీరు ఏడు వంతులుగా దేశ వివరమును వ్రాసి నాయొద్దకు తీసికొనిరావలెను. నేను ఇక్కడ మన దేవుడైన యెహోవా సన్నిధిని మీ నిమిత్తము వంతుచీట్లు వేసెదను.

yehO 18:6 meeru aeDu vaMtulugaa daeSa vivaramunu vraasi naayoddaku teesikoniraavalenu. naenu ikkaDa mana daevuDaina yehOvaa sannidhini mee nimittamu vaMtucheeTlu vaesedanu.

యెహో 18:7 లేవీయులకు మీ మధ్య ఏ వంతును కలుగదు, యెహోవాకు యాజకధర్మము చేయుటే వారికి స్వాస్థ్యము. గాదీయులును రూబేనీయులును మనష్షే అర్ధగోత్రపువారును యొర్దాను అవతల తూర్పుదిక్కున యెహోవా సేవకుడైన మోషే వారికిచ్చిన స్వాస్థ్యములను పొందియున్నారు.

yehO 18:7 laeveeyulaku mee madhya ae vaMtunu kalugadu, yehOvaaku yaajakadharmamu chaeyuTae vaariki svaasthyamu. gaadeeyulunu roobaeneeyulunu manashshae ardhagOtrapuvaarunu yordaanu avatala toorpudikkuna yehOvaa saevakuDaina mOshae vaarikichchina svaasthyamulanu poMdiyunnaaru.

యెహో 18:8 ఆ మనుష్యులు లేచి ప్రయాణము కాగా యెహోషువ దేశ వివరమును వ్రాయుటకు వెళ్లబోవు వారితో మీరు ఆ దేశములో బడి నడుచుచు దాని వివరమును వ్రాసి నాయొద్దకు తిరిగిరండి; అప్పుడు నేను షిలోహులో మీకొరకు యెహోవా సన్నిధిని వంతుచీట్లు వేయించెదననగా

yehO 18:8 aa manushyulu laechi prayaaNamu kaagaa yehOshuva daeSa vivaramunu vraayuTaku veLlabOvu vaaritO meeru aa daeSamulO baDi naDuchuchu daani vivaramunu vraasi naayoddaku tirigiraMDi; appuDu naenu shilOhulO meekoraku yehOvaa sannidhini vaMtucheeTlu vaeyiMchedananagaa

యెహో 18:9 ఆ మనుష్యులు వెళ్లి దేశసంచారము చేయుచు ఏడు వంతులుగా, గ్రామములచొప్పున, దాని వివరమును పుస్తకములో వ్రాసి షిలోహులోని పాళెములోనున్న యెహోషువ యొద్దకు వచ్చిరి.

yehO 18:9 aa manushyulu veLli daeSasaMchaaramu chaeyuchu aeDu vaMtulugaa, graamamulachoppuna, daani vivaramunu pustakamulO vraasi shilOhulOni paaLemulOnunna yehOshuva yoddaku vachchiri.

యెహో 18:10 వారికొరకు యెహోషువ షిలోహులో యెహోవా సన్నిధిని వంతుచీట్లు వేసి వారి వారి వంతులచొప్పున ఇశ్రాయేలీయులకు దేశమును పంచిపెట్టెను.

yehO 18:10 vaarikoraku yehOshuva shilOhulO yehOvaa sannidhini vaMtucheeTlu vaesi vaari vaari vaMtulachoppuna iSraayaeleeyulaku daeSamunu paMchipeTTenu.

యెహో 18:11 బెన్యామీనీయుల గోత్రమునకు వారి వంశములచొప్పున, వంతుచీటి వచ్చెను; వారి చీటివలన కలిగిన సరిహద్దు యూదా వంశస్థుల సరిహద్దుకును యోసేపు పుత్రుల సరిహద్దుకును మధ్యనుండెను.

yehO 18:11 benyaameeneeyula gOtramunaku vaari vaMSamulachoppuna, vaMtucheeTi vachchenu; vaari cheeTivalana kaligina sarihaddu yoodaa vaMSasthula sarihaddukunu yOsaepu putrula sarihaddukunu madhyanuMDenu.

యెహో 18:12 ఉత్తరదిక్కున వారి సరిహద్దు యొర్దాను మొదలుకొని యెరికోకు ఉత్తరదిక్కున పోయి పడమరగా కొండల దేశమువరకు వ్యాపించెను, దాని సరిహద్దు బేతావెను అరణ్యమువరకు సాగెను.

yehO 18:12 uttaradikkuna vaari sarihaddu yordaanu modalukoni yerikOku uttaradikkuna pOyi paDamaragaa koMDala daeSamuvaraku vyaapiMchenu, daani sarihaddu baetaavenu araNyamuvaraku saagenu.

యెహో 18:13 అక్కడనుండి ఆ సరిహద్దు లూజు వైపున, అనగా బేతేలను లూజు దక్షిణమువరకు సాగి క్రింది బెత్‌హోరోనుకు దక్షిణముననున్న కొండమీది అతారోతు అద్దారువరకు వ్యాపించెను.

yehO 18:13 akkaDanuMDi aa sarihaddu looju vaipuna, anagaa baetaelanu looju dakshiNamuvaraku saagi kriMdi bet^hOrOnuku dakshiNamunanunna koMDameedi ataarOtu addaaruvaraku vyaapiMchenu.

యెహో 18:14 అక్కడనుండి దాని సరిహద్దు దక్షిణమున బెత్‌హోరోనుకును ఎదురుగానున్న కొండనుండి పడమరగా దక్షిణమునకు తిరిగి అక్కడనుండి యూదా వంశస్థుల పట్టణమైన కిర్యాత్బాలు అనగా కిర్యత్యారీమువరకు వ్యాపించెను, అది పడమటిదిక్కు.

yehO 18:14 akkaDanuMDi daani sarihaddu dakshiNamuna bet^hOrOnukunu edurugaanunna koMDanuMDi paDamaragaa dakshiNamunaku tirigi akkaDanuMDi yoodaa vaMSasthula paTTaNamaina kiryaatbaalu anagaa kiryatyaareemuvaraku vyaapiMchenu, adi paDamaTidikku.

యెహో 18:15 దక్షిణదిక్కున కిర్యత్యారీము కొననుండి దాని సరిహద్దు పడమటిదిక్కున నెఫ్తోయ నీళ్ల యూటవరకు సాగి

yehO 18:15 dakshiNadikkuna kiryatyaareemu konanuMDi daani sarihaddu paDamaTidikkuna nephtOya neeLla yooTavaraku saagi

యెహో 18:16 ఉత్తరదిక్కున రెఫాయీయుల లోయలోనున్న బెన్‌హిన్నోము లోయ యెదుటనున్న కొండప్రక్కననుండి దక్షిణదిక్కున బెన్‌హిన్నోము లోయ మార్గమున యెబూసీయుల ప్రదేశమువరకు సాగి ఏన్‌రోగేలువరకు వ్యాపించెను.

yehO 18:16 uttaradikkuna rephaayeeyula lOyalOnunna ben^hinnOmu lOya yeduTanunna koMDaprakkananuMDi dakshiNadikkuna ben^hinnOmu lOya maargamuna yebooseeyula pradaeSamuvaraku saagi aen^rOgaeluvaraku vyaapiMchenu.

యెహో 18:17 అది ఉత్తర దిక్కునుండి ఏన్‌షెమెషువరకు వ్యాపించి అదుమ్మీమునకు ఎక్కుచోటికి ఎదురుగానున్న గెలీలోతువరకు సాగి రూబేనీయుడైన బోహను రాతియొద్దకు దిగెను.

yehO 18:17 adi uttara dikkunuMDi aen^shemeshuvaraku vyaapiMchi adummeemunaku ekkuchOTiki edurugaanunna geleelOtuvaraku saagi roobaeneeyuDaina bOhanu raatiyoddaku digenu.

యెహో 18:18 అది ఉత్తరదిక్కున మైదానమునకు ఎదురుగా వ్యాపించి అరాబావరకు దిగి అక్కడనుండి ఆ సరిహద్దు ఉత్తర దిక్కున బేత్‌హోగ్లావరకు సాగెను.

yehO 18:18 adi uttaradikkuna maidaanamunaku edurugaa vyaapiMchi araabaavaraku digi akkaDanuMDi aa sarihaddu uttara dikkuna baet^hOglaavaraku saagenu.

యెహో 18:19 అక్కడనుండి ఆ సరిహద్దు యొర్దాను దక్షిణదిక్కున ఉప్పు సముద్రము యొక్క ఉత్తరాఖాతమువరకు వ్యాపించెను. అది దక్షిణదిక్కున దానికి సరిహద్దు.

yehO 18:19 akkaDanuMDi aa sarihaddu yordaanu dakshiNadikkuna uppu samudramu yokka uttaraakhaatamuvaraku vyaapiMchenu. adi dakshiNadikkuna daaniki sarihaddu.

యెహో 18:20 తూర్పుదిక్కున యొర్దాను దానికి సరిహద్దు. దాని చుట్టునున్న సరిహద్దుల ప్రకారము బెన్యామీనీయులకు వారి వంశములచొప్పున కలిగిన స్వాస్థ్యము ఇది.

yehO 18:20 toorpudikkuna yordaanu daaniki sarihaddu. daani chuTTununna sarihaddula prakaaramu benyaameeneeyulaku vaari vaMSamulachoppuna kaligina svaasthyamu idi.

యెహో 18:21 బెన్యామీనీయుల గోత్రమునకు వారి వంశముల చొప్పున కలిగిన పట్టణములు ఏవేవనగా యెరికో బేత్‌హోగ్లా యెమెక్కెసీసు

yehO 18:21 benyaameeneeyula gOtramunaku vaari vaMSamula choppuna kaligina paTTaNamulu aevaevanagaa yerikO baet^hOglaa yemekkeseesu

యెహో 18:22 బేతరాబా సెమరాయిము బేతేలు ఆవీము పారా ఒఫ్రా

yehO 18:22 baetaraabaa semaraayimu baetaelu aaveemu paaraa ophraa

యెహో 18:23 కెపరమ్మోని ఒప్ని గెబా అనునవి,

yehO 18:23 keparammOni opni gebaa anunavi,

యెహో 18:24 వాటి పల్లెలు పోగా పండ్రెండు పట్టణములు.

yehO 18:24 vaaTi pallelu pOgaa paMDreMDu paTTaNamulu.

యెహో 18:25 గిబియోను రామా బెయేరోతు మిస్పే

yehO 18:25 gibiyOnu raamaa beyaerOtu mispae

యెహో 18:26 కెఫీరా మోసా రేకెము ఇర్పెయేలు తరలా

yehO 18:26 kepheeraa mOsaa raekemu irpeyaelu taralaa

యెహో 18:27 సేలా ఎలెపు యెరూషలేము అనబడిన ఎబూసీ గిబియా కిర్యతు అనునవి; వాటి పల్లెలు పోగా పదునాలుగు పట్టణములు.

yehO 18:27 saelaa elepu yerooshalaemu anabaDina eboosee gibiyaa kiryatu anunavi; vaaTi pallelu pOgaa padunaalugu paTTaNamulu.

యెహో 18:28 వారి వంశముల చొప్పున ఇది బెన్యామీనీయులకు కలిగిన స్వాస్థ్యము.

yehO 18:28 vaari vaMSamula choppuna idi benyaameeneeyulaku kaligina svaasthyamu.


BIBLE Nestam

Disciples of JESUS

# yehOshuva

## adhyaayamu 19

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 19:1 రెండవ వంతు చీటి షిమ్యోనీయుల పక్షముగా, అనగా వారి వంశములచొప్పున షిమ్యోనీయుల గోత్ర పక్షముగా వచ్చెను. వారి స్వాస్థ్యము యూదా వంశస్థుల స్వాస్థ్యము మధ్యనుండెను.

yehO 19:1 reMDava vaMtu cheeTi shimyOneeyula pakshamugaa, anagaa vaari vaMSamulachoppuna shimyOneeyula gOtra pakshamugaa vachchenu. vaari svaasthyamu yoodaa vaMSasthula svaasthyamu madhyanuMDenu.

యెహో 19:2 వారికి కలిగిన స్వాస్థ్యమేదనగా బెయేర్షెబా షెబ మోలాదా

yehO 19:2 vaariki kaligina svaasthyamaedanagaa beyaershebaa sheba mOlaadaa

యెహో 19:3 హజర్షువలు బాలా ఎజెము ఎల్తోలదు బేతూలు హోర్మా

yehO 19:3 hajarshuvalu baalaa ejemu eltOladu baetoolu hOrmaa

యెహో 19:4 సిక్లగు బేత్మర్కాబోదు హజర్సూసా

yehO 19:4 siklagu baetmarkaabOdu hajarsoosaa

యెహో 19:5 బేత్లెబాయోతు షారూ హెను అనునవి,

yehO 19:5 baetlebaayOtu shaaroo henu anunavi,

యెహో 19:6 వాటి పల్లెలు పోగా పదమూడు పట్టణములు.

yehO 19:6 vaaTi pallelu pOgaa padamooDu paTTaNamulu.

యెహో 19:7 అయీను రిమ్మోను ఎతెరు ఆషాను అనునవి; వాటి పల్లెలు పోగా నాలుగు పట్టణములు.

yehO 19:7 ayeenu rimmOnu eteru aashaanunu anunavi; vaaTi pallelu pOgaa naalugu paTTaNamulu.

యెహో 19:8 దక్షిణమున రామతను బాలత్బెయేరువరకు ఆ పట్టణముల చుట్టునున్న పల్లెలన్నియు ఇవి షిమ్యోనీయుల గోత్రమునకు వారి వంశములచొప్పున కలిగిన స్వాస్థ్యము.

yehO 19:8 dakshiNamuna raamatanu baalatbeyaeruvaraku aa paTTaNamula chuTTununna pallelanniyu ivi shimyOneeyula gOtramunaku vaari vaMSamulachoppuna kaligina svaasthyamu.

యెహో 19:9 షిమ్యోనీయుల స్వాస్థ్యము యూదా వంశస్థుల వంతులోని భాగము; ఏలయనగా యూదా వంశస్థుల భాగము వారికి ఎక్కువ గనుక వారి స్వాస్థ్యము నడుమను షిమ్యోనీయులు స్వాస్థ్యము పొందిరి.

yehO 19:9 shimyOneeyula svaasthyamu yoodaa vaMSasthula vaMtulOni bhaagamu; aelayanagaa yoodaa vaMSasthula bhaagamu vaariki ekkuva ganuka vaari svaasthyamu naDumanu shimyOneeyulu svaasthyamu poMdiri.

యెహో 19:10 మూడవవంతు చీటి వారి వంశముచొప్పున జెబూలూనీయుల పక్షముగా వచ్చెను. వారి స్వాస్థ్యపు సరిహద్దు శారీదువరకు సాగెను.

yehO 19:10 mooDavavaMtu cheeTi vaari vaMSamuchoppuna jeboolooneeyula pakshamugaa vachchenu. vaari svaasthyapu sarihaddu Saareeduvaraku saagenu.

యెహో 19:11 వారి సరిహద్దు పడమటివైపుగా మరలా వరకును దబ్బాషతు వరకును సాగి యొక్నెయాామునకు ఎదురుగానున్న యేటివరకు వ్యాపించి

yehO 19:11 vaari sarihaddu paDamaTivaipugaa maralaa varakunu dabbaashatu varakunu saagi yokneyaamunaku edurugaanunna yaeTivaraku vyaapiMchi

యెహో 19:12 శారీదునుండి సూర్యోదయ దిక్కున కిస్లోత్తాబోరు సరిహద్దువరకు దాబెరతునుండి యాఫీయకు ఎక్కి

yehO 19:12 SaareedunuMDi sooryOdaya dikkuna kislOttaabOru sarihadduvaraku daaberatunuMDi yaapheeyaku ekki

యెహో 19:13 అక్కడనుండి తూర్పు తట్టు గిత్తహెపెరువరకును ఇత్కా చీను వరకును సాగి నేయావరకు వ్యాపించు రిమ్మోనుదనుక పోయెను.

yehO 19:13 akkaDanuMDi toorpu taTTu gittaheperuvarakunu itkaa cheenu varakunu saagi naeyaavaraku vyaapiMchu rimmOnudanuka pOyenu.

యెహో 19:14 దాని సరిహద్దు హన్నాతోనువరకు ఉత్తరదిక్కున చుట్టుకొని అక్కడనుండి యిప్తాయేలు లోయలో నిలిచెను.

yehO 19:14 daani sarihaddu hannaatOnuvaraku uttaradikkuna chuTTukoni akkaDanuMDi yiptaayaelu lOyalO nilichenu.

యెహో 19:15 కట్టాతు నహలాలు షిమ్రోను ఇదలా బేత్లెహేము అను పండ్రెండు పట్టణములును వాటి పల్లెలును.

yehO 19:15 kaTTaatu nahalaalu shimrOnu idalaa baetlehaemu anu paMDreMDu paTTaNamulunu vaaTi pallelunu.

యెహో 19:16 ఆ పట్టణములును వాటి పల్లెలును వారి వంశములచొప్పున జెబూలూనీయులకు కలిగిన స్వాస్థ్యము.

yehO 19:16 aa paTTaNamulunu vaaTi pallelunu vaari vaMSamulachoppuna jebooloonееyulaku kaligina svaasthyamu.

యెహో 19:17 నాలుగవ వంతు చీటి వారి వంశములచొప్పున ఇశ్శాఖారీయుల పక్షముగా వచ్చెను.

yehO 19:17 naalugava vaMtu cheeTi vaari vaMSamulachoppuna iSSaakhaareeyula pakshamugaa vachchenu.

యెహో 19:18 వారి సరిహద్దు యెజ్రెయేలు కెసుల్లోతు షూనేము హపరాయిము షీయోను అనహరాతు రబ్బీతు కిష్యోను

yehO 19:18 vaari sarihaddu yejreyaelu kesullOtu shoonaemu haparaayimu sheeyOnu anaharaatu rabbeetu kishyOnu

యెహో 19:19 అబెసు రెమెతు ఏన్గన్నీము

yehO 19:19 abesu remetu aenganneemu

యెహో 19:20 ఏన్హద్దా బేత్పస్సెసు అను స్థలములవరకు

yehO 19:20 aen^haddaa baetpassesu anu sthalamulavaraku

యెహో 19:21 సాగి తాబోరు షహచీమా బేత్షెమెషు

yehO 19:21 saagi taabOru shahacheemaa baetshemeshu

యెహో 19:22 అను స్థలములను దాటి యొర్దాను వరకు వ్యాపించెను.

yehO 19:22 anu sthalamulanu daaTi yordaanu varaku vyaapiMchenu.

యెహో 19:23 వాటి పల్లెలు గాక పదుమూడు పట్టణములు వారికాయెను. అవి వాటి పల్లెలతో కూడ వారి వంశముల చొప్పున ఇశ్శాఖారీయుల గోత్రమునకు కలిగిన స్వాస్థ్యము.

yehO 19:23 vaaTi pallelu gaaka padumooDu paTTaNamulu vaarikaayenu. avi vaaTi pallelatO kooDa vaari vaMSamula choppuna iSSaakhaareeyula gOtramunaku kaligina svaasthyamu.

యెహో 19:24 అయిదవ వంతు చీటి వారి వంశములచొప్పున ఆషేరీయుల పక్షముగా వచ్చెను.

yehO 19:24 ayidava vaMtu cheeTi vaari vaMSamulachoppuna aashaereeyula pakshamugaa vachchenu.

యెహో 19:25 వారి సరిహద్దు హెల్కతు హలి బెతెను అక్షాపు

yehO 19:25 vaari sarihaddu helka tuhali betenu akshaapu

యెహో 19:26 అలమ్మేలెకు అమాదు మిషెయలు. పడమట అది కర్మెలు వరకును షీహోర్లిబ్నాతు వరకును సాగి

yehO 19:26 alammaeleku amaadu misheyalu. paDamaTa adi karmelu varakunu sheehOrlibnaatu varakunu saagi

యెహో 19:27 తూర్పుదిక్కున బేత్దాగోనువరకు తిరిగి జెబూలూను భాగమును యిప్తాయేలు లోయను దాటి బేతేమెకునకును నెయీయేలునకును ఉత్తర దిక్కున పోవుచు

yehO 19:27 toorpudikkuna baetdaagOnuvaraku tirigi jebooloonu bhaagamunu yiptaayaelu lOyanu daaTi baetaemekunakunu neyeeyaelunakunu uttara dikkuna pOvuchu

యెహో 19:28 ఎడమవైపున అది కాబూలు వరకును హెబ్రోను రెహోబు హమ్మోను కానా పెద్ద సీదోనుల వరకును వ్యాపించెను.

yehO 19:28 eDamavaipuna adi kaaboolu varakunu hebrOnu rehObu hammOnu kaanaa pedda seedOnula varakunu vyaapiMchenu.

యెహో 19:29 అక్కడనుండి ఆ సరిహద్దు రామా వరకును కోటగల సోరను పట్టణము వరకును వ్యాపించి అక్కడనుండి తిరిగి హోసా వరకు సాగి అక్కడనుండి అక్జీబు సరిహద్దును పట్టి సముద్రమువరకు సాగెను.

yehO 19:29 akkaDanuMDi aa sarihaddu raamaa varakunu kOTagala sOranu paTTaNamu varakunu vyaapiMchi akkaDanuMDi tirigi hOsaa varaku saagi akkaDanuMDi akjeebu sarihaddunu paTTi samudramuvaraku saagenu.

యెహో 19:30 ఉమ్మా ఆఫెకు రెహోబు వాటి పల్లెలతో కూడ అవి యిరువదిరెండు పట్టణములు.

yehO 19:30 ummaa aapheku rehObu vaaTi pallelatO kooDa avi yiruvadireMDu paTTaNamulu.

యెహో 19:31 వాటి పల్లెలతో కూడ ఆ పట్టణములు వారి వంశములచొప్పున ఆషేరీయుల గోత్రమునకు కలిగిన స్వాస్థ్యము.

yehO 19:31 vaaTi pallelatO kooDa aa paTTaNamulu vaari vaMSamulachoppuna aashaereeyula gOtramunaku kaligina svaasthyamu.

యెహో 19:32 ఆరవ వంతు చీటి వారి వంశములచొప్పున నఫ్తాలీయుల పక్షమున వచ్చెను.

yehO 19:32 aarava vaMtu cheeTi vaari vaMSamulachoppuna naphtaaleeyula pakshamuna vachchenu.

యెహో 19:33 వారి సరిహద్దు హెలెపును జయనన్నీములోని సిందూరవనమును అదామియను కనుమను యబ్నెయేలును మొదలుకొని లక్కూము వరకు సాగి

yehO 19:33 vaari sarihaddu helepunu jayananneemulOni siMdooravanamunu adaamiyanu kanumanu yabneyaelunu modalukoni lakkoomu varaku saagi

యెహో 19:34 అక్కడనుండి పడమరగా అజనోత్తాబోరు వరకు వ్యాపించి అక్కడనుండి హుక్కోకువరకు దక్షిణదిక్కున జెబూలూనును, పడమట ఆషేరును దాటి తూర్పున యొర్దాను నొద్ద యూదా వరకును వ్యాపించెను.

yehO 19:34 akkaDanuMDi paDamaragaa ajanOttaabOru varaku vyaapiMchi akkaDanuMDi hukkOkuvaraku dakshiNadikkuna jebooloonunu, paDamaTa aashaerunu daaTi toorpuna yordaanu nodda yoodaa varakunu vyaapiMchenu.

యెహో 19:35 కోటగల పట్టణములేవనగా జిద్దీము జేరు హమ్మతు రక్కతు కిన్నెరెతు

yehO 19:35 kOTagala paTTaNamulaevanagaa jiddeemu jaeru hammatu rakkatu kinneretu

యెహో 19:36 అదామా రామా హాసోరు

yehO 19:36 adaamaa raamaa haasOru

యెహో 19:37 కెదెషు ఎద్రెయీ ఏన్‌హాసోరు

yehO 19:37 kedeshu edreyee aen^haasOru

యెహో 19:38 ఇరోను మిగ్దలేలు హొరేము బేతనాతు బేత్షెమెషు అనునవి; వాటి పల్లెలు గాక పందొమ్మిది పట్టణములు.

yehO 19:38 irOnu migdalaelu horaemu baetanaatu baetshemeshu anunavi; vaaTi pallelu gaaka paMdommidi paTTaNamulu.

యెహో 19:39 ఆ పట్టణములును వాటి పల్లెలును వారి వంశములచొప్పున నఫ్తాలీయుల గోత్రమునకు కలిగిన స్వాస్థ్యము.

yehO 19:39 aa paTTaNamulunu vaaTi pallelunu vaari vaMSamulachoppuna naphtaaleeyula gOtramunaku kaligina svaasthyamu.

యెహో 19:40 ఏడవ వంతు చీటి వారి వంశములచొప్పున దానీయుల పక్షముగా వచ్చెను.

yehO 19:40 aeDava vaMtu cheeTi vaari vaMSamulachoppuna daaneeyula pakshamugaa vachchenu.

యెహో 19:41 వారి స్వాస్థ్యపు సరిహద్దు జొర్యా

yehO 19:41 vaari svaasthyapu sarihaddu joryaa

యెహో 19:42 ఎష్తాయోలు ఇర్షెమెషు షెయల్బీను

yehO 19:42 eshtaayOlu irshemeshu sheyalbeenu

యెహో 19:43 అయ్యాలోను యెతా ఏలోను

yehO 19:43 ayyaalOnu yetaa aelOnu

యెహో 19:44 తిమ్నా ఎక్రోను ఎత్తెకే గిబ్బెతోను

yehO 19:44 timnaa ekrOnu ettekae gibbetOnu

యెహో 19:45 బాలాతా యెహుదు బెనేబెరకు

yehO 19:45 baalaataa yehudu benaeberaku

యెహో 19:46 గత్రిమ్మోను మేయర్కోను రక్కోను యాపో అను స్థలములకు వ్యాపించెను.

yehO 19:46 gatrimmOnu maeyarkOnu rakkOnu yaapO anu sthalamulaku vyaapiMchenu.

యెహో 19:47 దానీయుల సరిహద్దు వారియొద్దనుండి అవతలకు వ్యాపించెను. దానీయులు బయలుదేరి లెషెముమీద యుద్ధముచేసి దాని పట్టుకొని కొల్లపెట్టి స్వాధీనపరచుకొని దానిలో నివసించి తమ పితరుడైన దాను పేరునుబట్టి ఆ లెషెమునకు దానను పేరు పెట్టిరి.

yehO 19:47 daaneeyula sarihaddu vaariyoddanuMDi avatalaku vyaapiMchenu. daaneeyulu bayaludaeri leshemumeeda yuddhamuchaesi daani paTTukoni kollapeTTi svaadheenaparachukoni daanilO nivasiMchi tama pitaruDaina daanu paerunubaTTi aa leshemunaku daananu paeru peTTiri.

యెహో 19:48 వాటి పల్లెలుగాక యీ పట్టణములు వారి వంశములచొప్పున దానీయుల గోత్రమునకు కలిగిన స్వాస్థ్యము.

yehO 19:48 vaaTi pallelugaaka yee paTTaNamulu vaari vaMSamulachoppuna daaneeyula gOtramunaku kaligina svaasthyamu.

యెహో 19:49 సరిహద్దులనుబట్టి ఆ దేశమును స్వాస్థ్యములుగా పంచిపెట్టుట ముగించిన తర్వాత ఇశ్రాయేలీయులు నూను కుమారుడైన యెహోషువకు స్వాస్థ్యమిచ్చిరి.

yehO 19:49 sarihaddulanubaTTi aa daeSamunu svaasthyamulugaa paMchipeTTuTa mugiMchina tarvaata iSraayaeleeyulu noonu kumaaruDaina yehOshuvaku svaasthyamichchiri.

యెహో 19:50 యెహోవా సెలవిచ్చిన దానినిబట్టి వారు అతడు అడిగిన పట్టణమును, అనగా ఎఫ్రాయిమీయుల మన్యప్రదేశములోనున్న తిమ్నత్సెరహును అతనికిచ్చిరి. అతడు ఆ పట్టణమును కట్టించి దానిలో నివసించెను.

yehO 19:50 yehOvaa selavichchina daaninibaTTi vaaru ataDu aDigina paTTaNamunu, anagaa ephraayimeeyula manyapradaeSamulOnunna timnatserahunu atanikichchiri. ataDu aa paTTaNamunu kaTTiMchi daanilO nivasiMchenu.

యెహో 19:51 యాజకుడైన ఎలియాజరును నూను కుమారుడైన యెహోషువయు ఇశ్రాయేలీయుల గోత్రములయొక్క పితరుల కుటుంబములలోని ముఖ్యులును షిలోహులోనున్న ప్రత్యక్షపు గుడారము నొద్ద యెహోవా సన్నిధిని చీట్లవలన పంపకము చేసిన స్వాస్థ్యములు ఇవి. అప్పుడు వారు దేశమును పంచిపెట్టుట ముగించిరి.


yehO 19:51 yaajakuDaina eliyaajarunu noonu kumaaruDaina yehOshuvayu iSraayaeleeyula gOtramulayokka pitarula kuTuMbamulalOni mukhyulunu shilOhulOnunna pratyakshapu guDaaramu nodda yehOvaa sannidhini cheeTlavalana paMpakamu chaesina svaasthyamulu ivi. appuDu vaaru daeSamunu paMchipeTTuTa mugiMchiri.

BIBLE Nestam
Disciples of JESUS

# yehOshuva

# adhyaayamu 20

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 20:1 మరియు యెహోవా యెహోషువకు సెలవిచ్చినదేమనగా

yehO 20:1 mariyu yehOvaa yehOshuvaku selavichchinadaemanagaa

యెహో 20:2 నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము తెలియకయే పొరబాటున ఒకని చంపిన నరహంతకుడు పారిపోవుటకు నేను మోషేనోట మీతో పలికించిన ఆశ్రయపురములను మీరు ఏర్పరచుకొనవలెను.

yehO 20:2 neevu iSraayaeleeyulatO iTlanumu teliyakayae porabaaTuna okani chaMpina narahaMtakuDu paaripOvuTaku naenu mOshaenOTa meetO palikiMchina aaSrayapuramulanu meeru aerparachukonavalenu.

యెహో 20:3 హత్య విషయమై ప్రతిహత్య చేయువాడు రాకపోవునట్లు అవి మీకు ఆశ్రయపురములగును.

yehO 20:3 hatya vishayamai pratihatya chaeyuvaaDu raakapOvunaTlu avi meeku aaSrayapuramulagunu.

యెహో 20:4 ఒకడు ఆ పురములలో ఒకదానికి పారిపోయి ఆ పురద్వారమునొద్ద నిలిచి, ఆ పురము యొక్క పెద్దలు వినునట్లు తన సంగతి చెప్పిన తరువాత, వారు పురములోనికి వానిని చేర్చుకొని తమయొద్ద నివసించుటకు వానికి స్థలమియ్యవలెను.

yehO 20:4 okaDu aa puramulalO okadaaniki paaripOyi aa puradvaaramunodda nilichi, aa puramu yokka peddalu vinunaTlu tana saMgati cheppina taruvaata, vaaru puramulOniki vaanini chaerchukoni tamayodda nivasiMchuTaku vaaniki sthalamiyyavalenu.

యెహో 20:5 హత్య విషయములో ప్రతిహత్య చేయువాడు వానిని తరిమినయెడల వానిచేతికి ఆ నరహంతుకుని అప్పగింపకూడదు; ఏలయనగా అతడు పొరబాటున తన పొరుగువాని చంపెనుగాని అంతకు మునుపు వానియందు పగపట్టలేదు.

yehO 20:5 hatya vishayamulO pratihatya chaeyuvaaDu vaanini tariminayeDala vaanichaetiki aa sarahaMtukuni appagiMpakooDadu; aelayanagaa ataDu porabaaTuna tana poruguvaani chaMpenugaani aMtaku munupu vaaniyaMdu pagapaTTalaedu.

యెహో 20:6 అతడు తీర్పు నొందుటకై సమాజము నెదుట నిలుచువరకును, తరువాత ఆ దినములోనున్న యాజకుడు మరణము నొందువరకును ఆ పురములోనే నివసింపవలెను. తరువాత ఆ నరహంతకుడు ఏ పట్టణమునుండి పారిపోయెనో ఆ పట్టణమునకును తన యింటికిని తిరిగిరావలెను.

yehO 20:6 ataDu teerpu noMduTakai samaajamu neduTa niluchuvarakunu, taruvaata aa dinamulOnunna yaajakuDu maraNamu noMduvarakunu aa puramulOnae nivasiMpavalenu. taruvaata aa narahaMtakuDu ae paTTaNamunuMDi paaripOyenO aa paTTaNamunakunu tana yiMTikini tirigiraavalenu.

యెహో 20:7 అప్పుడు వారు నఫ్తాలీయుల మన్యములోని గలిలయలో కెదెషును, ఎఫ్రాయిమీయుల మన్యమందలి షెకెమును, యూదా వంశస్థుల మన్యమందలి హెబ్రోనను కిర్యతర్బాను ప్రతిష్ఠపరచిరి.

yehO 20:7 appuDu vaaru naphtaaleeyula manyamulOni galilayalO kedeshunu, ephraayimeeyula manyamaMdali shekemunu, yoodaa vaMSasthula manyamaMdali hebrOnanu kiryatarbaanu pratishThaparachiri.

యెహో 20:8 తూర్పుదిక్కున యొర్దాను అవతల యెరికోనొద్ద రూబేనీయుల గోత్రములోనుండి మైదానము మీదనున్న అరణ్యములోని బేసెరును, గాదీయుల గోత్రములోనుండి గిలాదులోని రామోతును, మనష్షీయుల గోత్రములోనుండి బాషానులోని గోలానును నియమించిరి.

yehO 20:8 toorpudikkuna yordaanu avatala yerikOnodda roobaeneeyula gOtramulOnuMDi maidaanamu meedanunna araNyamulOni baeserunu, gaadeeyula gOtramulOnuMDi gilaadulOni raamOtunu, manashsheeyula gOtramulOnuMDi baashaanulOni gOlaanunu niyamiMchiri.


యెహో 20:9 పొరబాటున ఒకని చంపినవాడు సమాజము ఎదుట నిలువకమునుపు అక్కడికి పారిపోయి హత్యవిషయమై ప్రతిహత్య చేయువానిచేత చంపబడక యుండునట్లు ఇశ్రాయేలీయులకందరికిని వారిమధ్య నివసించు పరదేశులకును నియమింపబడిన పురములు ఇవి.

yehO 20:9 porabaaTuna okani chaMpinavaaDu samaajamu eduTa niluvakamunupu akkaDiki paaripOyi hatyavishayamai pratihatya chaeyuvaanichaeta chaMpabaDaka yuMDunaTlu iSraayaeleeyulakaMdarikini vaarimadhya nivasiMchu paradaeSulakunu niyamiMpabaDina puramulu ivi.

# yehOshuva

## adhyaayamu 21

# English Transliteration Parallel Bible




www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

యెహో 21:1 లేవీయుల పితరుల కుటుంబముల ప్రధానులు కనాను దేశమందలి షిలోహులో యాజకుడైన ఎలియాజరు నొద్దకును, నూను కుమారుడైన యెహోషువ యొద్దకును, ఇశ్రాయేలీయుల గోత్రములయొక్క పితరుల కుటుంబముల ప్రధానుల యొద్దకును వచ్చి

yehO 21:1 laeveeyula pitarula kuTuMbamula pradhaanulu kanaanu daeSamaMdali shilOhulO yaajakuDaina eliyaajaru noddakunu, noonu kumaaruDaina yehOshuva yoddakunu, iSraayaeleeyula gOtramulayokka pitarula kuTuMbamula pradhaanula yoddakunu vachchi

యెహో 21:2 మేము నివసించుటకు పురములను మా పశువులకు పొలములను ఇయ్యవలెనని యెహోవా మోషేద్వారా ఆజ్ఞాపించెననగా

yehO 21:2 maemu nivasiMchuTaku puramulanu maa paSuvulaku polamulanu iyyavalenani yehOvaa mOshaedvaaraa aaj~naapiMchenanagaa

యెహో 21:3 ఇశ్రాయేలీయులు యెహోవా మాటచొప్పున తమ స్వాస్థ్యములలో ఈ పట్టణములను వాటి పొలములను లేవీయులకిచ్చిరి.

yehO 21:3 iSraayaeleeyulu yehOvaa maaTachoppuna tama svaasthyamulalO ee paTTaNamulanu vaaTi polamulanu laeveeyulakichchiri.

యెహో 21:4 వంతుచీటి కహాతీయుల వంశముల పక్షముగా వచ్చెను. లేవీయులలో యాజకుడైన అహరోను వంశకుల పక్షముగా యూదా గోత్రికులనుండియు, షిమ్యోను గోత్రికులనుండియు, బెన్యామీను గోత్రికులనుండియు చీట్లవలన వచ్చినవి పదమూడు పట్టణములు.

yehO 21:4 vaMtucheeTi kahaateeyula vaMSamula pakshamugaa vachchenu. laeveeyulalO yaajakuDaina aharOnu vaMSakula pakshamugaa yoodaa gOtrikulanuMDiyu, shimyOnu gOtrikulanuMDiyu, benyaameenu gOtrikulanuMDiyu cheeTlavalana vachchinavi padamooDu paTTaNamulu.

యెహో 21:5 కహాతీయులలో మిగిలిన వంశకుల పక్షముగా ఎఫ్రాయిము గోత్రికులనుండియు, దాను గోత్రికులనుండియు, మనష్షే అర్ధగోత్రపువారినుండియు వంతుచీట్లవలన వచ్చినవి పది పట్టణములు.

yehO 21:5 kahaateeyulalO migilina vaMSakula pakshamugaa ephraayimu gOtrikulanuMDiyu, daanu gOtrikulanuMDiyu, manashshae ardhagOtrapuvaarinuMDiyu vaMtucheeTlavalana vachchinavi padi paTTaNamulu.

యెహో 21:6 ఇశ్శాఖారు గోత్రికులనుండియు, ఆషేరు గోత్రికులనుండియు, నఫ్తాలి గోత్రికులనుండియు, బాషానులోనున్న మనష్షే అర్ధగోత్రపువారినుండియు చీట్లవలన గెర్షోనీయులకు కలిగినవి పదమూడు పట్టణములు.

yehO 21:6 iSSaakhaaru gOtrikulanuMDiyu, aashaeru gOtrikulanuMDiyu, naphtaali gOtrikulanuMDiyu, baashaanulOnunna manashshae ardhagOtrapuvaarinuMDiyu cheeTlavalana gershOneeyulaku kaliginavi padamooDu paTTaNamulu.

యెహో 21:7 రూబేను గోత్రికులనుండియు, గాదు గోత్రికులనుండియు, జెబూలూను గోత్రికులనుండియు, వారి వంశములచొప్పున మెరారీయులకు కలిగినవి పండ్రెండు పట్టణములు.

yehO 21:7 roobaenu gOtrikulanuMDiyu, gaadu gOtrikulanuMDiyu, jebooloonu gOtrikulanuMDiyu, vaari vaMSamulachoppuna meraareeyulaku kaliginavi paMDreMDu paTTaNamulu.

యెహో 21:8 యెహోవా మోషే ద్వారా ఆజ్ఞాపించినట్లు ఇశ్రాయేలీయులు వంతు చీట్లవలన ఆ పట్టణములను వాటి పొలములను లేవీయులకిచ్చిరి.

yehO 21:8 yehOvaa mOshae dvaaraa aaj~naapiMchinaTlu iSraayaeleeyulu vaMtu cheeTlavalana aa paTTaNamulanu vaaTi polamulanu laeveeyulakichchiri.

యెహో 21:9 వారు యూదా వంశస్థుల గోత్రములోను షిమ్యోనీయుల గోత్రములోను చెప్పబడిన పేరులు గల యీ పట్టణములను ఇచ్చిరి.

yehO 21:9 vaaru yoodaa vaMSasthula gOtramulOnu shimyOneeyula gOtramulOnu cheppabaDina paerulu gala yee paTTaNamulanu ichchiri.

యెహో 21:10 అవి లేవీయులైన కహాతీయుల వంశములలో అహరోను వంశకులకు కలిగినవి, ఏలయనగా మొదట చేతికివచ్చిన వంతుచీటి వారిది.

yehO 21:10 avi laeveeyulaina kahaateeyula vaMSamulalO aharOnu vaMSakulaku kaliginavi, aelayanagaa modaTa chaetikivachchina vaMtucheeTi vaaridi.

యెహో 21:11 యూదా వంశస్థుల మన్యములో వారికి కిర్యతర్బా, అనగా హెబ్రోను నిచ్చిరి. ఆ అర్బా అనాకు తండ్రి దాని చుట్టునున్న పొలమును వారికిచ్చిరి.

yehO 21:11 yoodaa vaMSasthula manyamulO vaariki kiryatarbaa, anagaa hebrOnu nichchiri. aa arbaa anaaku taMDri daani chuTTununna polamunu vaarikichchiri.

యెహో 21:12 అయితే ఆ పట్టణముయొక్క పొలములను దాని గ్రామములను యెఫున్నె కుమారుడైన కాలేబునకు స్వాస్థ్యముగా ఇచ్చిరి.

yehO 21:12 ayitae aa paTTaNamuyokka polamulanu daani graamamulanu yephunne kumaaruDaina kaalaebunaku svaasthyamugaa ichchiri.

యెహో 21:13 యాజకుడైన అహరోను సంతానపువారికి వారు నరహంతకునికి ఆశ్రయపట్టణమైన హెబ్రోనును

yehO 21:13 yaajakuDaina aharOnu saMtaanapuvaariki vaaru narahaMtakuniki aaSrayapaTTaNamaina hebrOnunu

యెహో 21:14 దాని పొలమును లిబ్నాను దాని పొలమును యత్తీరును దాని పొలమును ఎష్టెమోయను దాని పొలమును హోలోనును దాని పొలమును

yehO 21:14 daani polamunu libnaanu daani polamunu yatteerunu daani polamunu eshTemOyanu daani polamunu hOlOnunu daani polamunu

యెహో 21:15 దెబీరును దాని పొలమును ఆయినిని దాని పొలమును యుట్టయును దాని పొలమును బేత్షెమెషును దాని పొలమును,

yehO 21:15 debeerunu daani polamunu aayinini daani polamunu yuTTayunu daani polamunu baetshemeshunu daani polamunu,

యెహో 21:16 అనగా ఆ రెండు గోత్రములవారినుండి తొమ్మిది పట్టణములను ఇచ్చిరి.

yehO 21:16 anagaa aa reMDu gOtramulavaarinuMDi tommidi paTTaNamulanu ichchiri.

యెహో 21:17 బెన్యామీను గోత్రమునుండి నాలుగు పట్టణములను అనగా గిబియోనును దాని పొలమును గెబను దాని పొలమును

yehO 21:17 benyaameenu gOtramunuMDi naalugu paTTaNamulanu anagaa gibiyOnunu daani polamunu gebanu daani polamunu

యెహో 21:18 అనాతోతును దాని పొలమును అల్మోనును దాని పొలమును ఇచ్చిరి.

yehO 21:18 anaatOtunu daani polamunu almOnunu daani polamunu ichchiri.

యెహో 21:19 యాజకులైన అహరోను వంశకుల పట్టణములన్నియు వాటి పొలములు పోగా పదమూడు పట్టణములు.

yehO 21:19 yaajakulaina aharOnu vaMSakula paTTaNamulanniyu vaaTi polamulu pOgaa padamooDu paTTaNamulu.

యెహో 21:20 కహాతీయుల వంశపువారైన లేవీయులకు, అనగా కహాతు సంబంధులలో మిగిలినవారికి వంతుచీట్లవలన కలిగిన పట్టణములు ఎఫ్రాయిము గోత్రమునుండి వారికియ్యబడెను.

yehO 21:20 kahaateeyula vaMSapuvaaraina laeveeyulaku, anagaa kahaatu saMbaMdhulalO migilinavaariki vaMtucheeTlavalana kaligina paTTaNamulu ephraayimu gOtramunuMDi vaarikiyyabaDenu.

యెహో 21:21 నాలుగు పట్టణములను, అనగా ఎఫ్రాయిమీయుల మన్యదేశములో నరహంతకునికొరకు ఆశ్రయపట్టణమైన షెకెమును దాని పొలమును గెజెరును దాని పొలమును

yehO 21:21 naalugu paTTaNamulanu, anagaa ephraayimeeyula manyadaeSamulO narahaMtakunikoraku aaSrayapaTTaNamaina shekemunu daani polamunu gejerunu daani polamunu

యెహో 21:22 కిబ్సాయిమును దాని పొలమును బేత్‌హోరోనును దాని పొలమును వారికిచ్చిరి.

yehO 21:22 kibsaayimunu daani polamunu baet^hOrOnunu daani polamunu vaarikichchiri.

యెహో 21:23 దాను గోత్రికులనుండి నాలుగు పట్టణములను, అనగా ఎత్తెకేను దాని పొలమును గిబ్బెతోనును దాని పొలమును

yehO 21:23 daanu gOtrikulanuMDi naalugu paTTaNamulanu, anagaa ettekaenu daani polamunu gibbetOnunu daani polamunu

యెహో 21:24 అయ్యాలోనును దాని పొలమును గత్రిమ్మోనును దాని పొలమును వారికిచ్చిరి.

yehO 21:24 ayyaalOnunu daani polamunu gatrimmOnunu daani polamunu vaarikichchiri.

యెహో 21:25 రెండు పట్టణములును, అనగా మనష్షే అర్ధగోత్రికులనుండి తానాకును దాని పొలమును గత్రిమ్మోనును దాని పొలమును ఇచ్చిరి.

yehO 21:25 reMDu paTTaNamulunu, anagaa manashshae ardhagOtrikulanuMDi taanaakunu daani polamunu gatrimmOnunu daani polamunu ichchiri.

యెహో 21:26 వాటి పొలములు గాక కహాతు సంబంధులలో మిగిలినవారికి కలిగిన పట్టణములన్నియు పది.

yehO 21:26 vaaTi polamulu gaaka kahaatu saMbaMdhulalO migilinavaariki kaligina paTTaNamulanniyu padi.

యెహో 21:27 లేవీయుల వంశములలో గెర్షోనీయులకు రెండు పట్టణములను, అనగా నరహంతకునికొరకు ఆశ్రయపట్టణమగు బాషానులోని గోలానును దాని పొలమును బెయెష్తెరాను దాని పొలమును ఇచ్చిరి.

yehO 21:27 laeveeyula vaMSamulalO gershOneeyulaku reMDu paTTaNamulanu, anagaa narahaMtakunikoraku aaSrayapaTTaNamagu baashaanulOni gOlaanunu daani polamunu beyeshTeraanu daani polamunu ichchiri.

యెహో 21:28 ఇశ్శాఖారు గోత్రికులనుండి నాలుగు పట్టణములను, అనగా కిష్యోనును దాని పొలమును దాబెరతును దాని పొలమును యర్మూతును దాని పొలమును

yehO 21:28 iSSaakhaaru gOtrikulanuMDi naalugu paTTaNamulanu, anagaa kishyOnunu daani polamunu daaberatunu daani polamunu yarmootunu daani polamunu

యెహో 21:29 ఏన్గన్నీమును దాని పొలమును ఇచ్చిరి.

yehO 21:29 aenganneemunu daani polamunu ichchiri.

యెహో 21:30 ఆషేరు గోత్రికులనుండి నాలుగు పట్టణములను, అనగా మిషెయలును దాని పొలమును అబ్దోనును దాని పొలమును

yehO 21:30 aashaeru gOtrikulanuMDi naalugu paTTaNamulanu, anagaa misheyalunu daani polamunu abdOnunu daani polamunu

యెహో 21:31 హెల్కతును దాని పొలమును రెహోబును దాని పొలమును ఇచ్చిరి.

yehO 21:31 helkatunu daani polamunu rehObunu daani polamunu ichchiri.

యెహో 21:32 నఫ్తాలి గోత్రికులనుండి మూడు పట్టణములను, అనగా నరహంతకునికొరకు ఆశ్రయపట్టణమగు గలిలయలోని కెదెషును దాని పొలమును హమ్మోత్దోరును దాని పొలమును కర్తానును దాని పొలమును ఇచ్చిరి.

yehO 21:32 naphtaali gOtrikulanuMDi mooDu paTTaNamulanu, anagaa narahaMtukunikoraku aaSrayapaTTaNamagu galilayalOni kedeshunu daani polamunu hammOtdOrunu daani polamunu kartaanunu daani polamunu ichchiri.

యెహో 21:33 వారి వంశములచొప్పున గెర్షోనీయుల పట్టణములన్నియు వాటి పొలములుగాక పదమూడు పట్టణములు.

yehO 21:33 vaari vaMSamulachoppuna gershOneeyula paTTaNamulanniyu vaaTi polamulugaaka padamooDu paTTaNamulu.

యెహో 21:34 లేవీయులలో మిగిలిన మెరారీయుల వంశములకు జెబూలూను గోత్రములనుండి నాలుగు పట్టణములను, అనగా యొక్నెయాము దాని పొలమును

yehO 21:34 laeveeyulalO migilina meraareeyula vaMSamulaku jebooloonu gOtramulanuMDi naalugu paTTaNamulanu, anagaa yokneyaamu daani polamunu

యెహో 21:35 కర్తాను దాని పొలమును దిమ్నాను దాని పొలమును నహలాలును దాని పొలమును ఇచ్చిరి.

yehO 21:35 kartaanu daani polamunu dimnaanu daani polamunu nahalaalunu daani polamunu ichchiri.

యెహో 21:36 రూబేను గోత్రికులనుండి నాలుగు పట్టణములను, అనగా బేసెరును దాని పొలమును యాహసును దాని పొలమును

yehO 21:36 roobaenu gOtrikulanuMDi naalugu paTTaNamulanu, anagaa baeserunu daani polamunu yaahasunu daani polamunu

యెహో 21:37 కెదెమోతును దాని పొలమును మేఫాతును దాని పొలమును ఇచ్చిరి.

yehO 21:37 kedemOtunu daani polamunu maephaatunu daani polamunu ichchiri.

యెహో 21:38 గాదు గోత్రికులనుండి నాలుగు పట్టణములును, అనగా నరహంతకునికొరకు ఆశ్రయపట్టణమగు గిలాదులోని రామోతును దాని పొలమును మహనయీమును దాని పొలమును

yehO 21:38 gaadu gOtrikulanuMDi naalugu paTTaNamulunu, anagaa narahaMtakunikoraku aaSrayapaTTaNamagu gilaadulOni raamOtunu daani polamunu mahanayeemunu daani polamunu

యెహో 21:39 హెష్బోనును దాని పొలమును యాజెరును దాని పొలమును ఇచ్చిరి.

yehO 21:39 heshbOnunu daani polamunu yaajerunu daani polamunu ichchiri.

యెహో 21:40 వారి వారి వంశములచొప్పున, అనగా లేవీయుల మిగిలిన వంశములచొప్పున అవన్నియు మెరారీయులకు కలిగిన పట్టణములు. వంతుచీటివలన వారికి కలిగిన పట్టణములు పండ్రెండు.

yehO 21:40 vaari vaari vaMSamulachoppuna, anagaa laeveeyula migilina vaMSamulachoppuna avanniyu meraareeyulaku kaligina paTTaNamulu. vaMtucheeTivalana vaariki kaligina paTTaNamulu paMDreMDu.

యెహో 21:41 ఇశ్రాయేలీయుల స్వాస్థ్యములో వాటి పల్లెలుగాక లేవీయుల పట్టణములన్నియు నలువది యెనిమిది.

yehO 21:41 iSraayaeleeyula svaasthyamulO vaaTi pallelugaaka laeveeyula paTTaNamulanniyu naluvadi yenimidi.

యెహో 21:42 ఆ పట్టణములన్నిటికి పొలములుండెను. ఆ పట్టణములన్నియు అట్లేయుండెను.

yehO 21:42 aa paTTaNamulanniTiki polamuluMDenu. aa paTTaNamulanniyu aTlaeyuMDenu.

యెహో 21:43 యెహోవా ప్రమాణము చేసి వారి పితరుల కిచ్చెదనని చెప్పిన దేశమంతయు ఆయన ఇశ్రాయేలీయుల కప్పగించెను. వారు దాని స్వాధీనపరచుకొని దానిలో నివసించిరి.

yehO 21:43 yehOvaa pramaaNamu chaesi vaari pitarula kichchedanani cheppina daeSamaMtayu aayana iSraayaeleeyula kappagiMchenu. vaaru daani svaadheenaparachukoni daanilO nivasiMchiri.

యెహో 21:44 యెహోవా వారి పితరులతో ప్రమాణముచేసిన వాటన్నిటి ప్రకారము అన్నిదిక్కులయందు వారికి విశ్రాంతి కలుగజేసెను. యెహోవా వారి శత్రువులనందరిని వారిచేతి కప్పగించియుండెను గనుక వారిలో నొకడును ఇశ్రాయేలీయులయెదుట నిలువలేకపోయెను. యెహోవా ఇశ్రాయేలీయులకు సెలవిచ్చిన మాటలన్నిటిలో ఏదియు తప్పియుండలేదు, అంతయు నెరవేరెను.

yehO 21:44 yehOvaa vaari pitarulatO pramaaNamuchaesina vaaTanniTi prakaaramu annidikkulayaMdu vaariki viSraaMti kalugajaesenu. yehOvaa vaari SatruvulanaMdarini vaarichaeti kappagiMchiyuMDenu ganuka vaarilO nokaDunu iSraayaeleeyulayeduTa niluvalaekapOyenu. yehOvaa iSraayaeleeyulaku selavichchina maaTalanniTilO aediyu tappiyuMDalaedu, aMtayu neravaerenu.

యెహో 21:45 యెహోవా ఇశ్రాయేలీయులకు సెలవిచ్చిన మాటలన్నిటిలో ఏదియు తప్పియుండలేదు, అంతయు నెరవేరెను.


yehO 21:45 yehOvaa iSraayaeleeyulaku selavichchina maaTalanniTilO aediyu tappiyuMDalaedu, aMtayu neravaerenu.

BIBLE Nestam
Disciples of JESUS

# yehOshuva

## adhyaayamu 22

# English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 22:1 యెహోషువ రూబేనీయులను గాదీయులను మనష్షే అర్ధగోత్రపువారిని పిలిపించి వారితో ఇట్లనెను

yehO 22:1 yehOshuva roobaeneeyulanu gaadeeyulanu manashshae ardhagOtrapuvaarini pilipiMchi vaaritO iTlanenu

యెహో 22:2 యెహోవా సేవకుడైన మోషే మీకాజ్ఞాపించినదంతయు మీరు చేసియున్నారు. మరియు నేను మీ కాజ్ఞాపించిన వాటన్నిటి విషయములో నా మాట వినియున్నారు.

yehO 22:2 yehOvaa saevakuDaina mOshae meekaaj~naapiMchinadaMtayu meeru chaesiyunnaaru. mariyu naenu mee kaaj~naapiMchina vaaTanniTi vishayamulO naa maaTa viniyunnaaru.

యెహో 22:3 బహుదినములనుండి నేటివరకు మీరు మీ సహోదరులను విడువక మీ దేవుడైన యెహోవా ఆజ్ఞననుసరించి నడిచియున్నారు.

yehO 22:3 bahudinamulanuMDi naeTivaraku meeru mee sahOdarulanu viDuvaka mee daevuDaina yehOvaa aaj~nananusariMchi naDichiyunnaaru.

యెహో 22:4 ఇప్పుడు మీ దేవుడైన యెహోవా మీ సహోదరులతో చెప్పినట్లు వారికి నెమ్మది కలుగజేసియున్నాడు. కాబట్టి మీరిప్పుడు యెహోవా సేవకుడైన మోషే యొర్దాను అవతల మీకు స్వాస్థ్యముగా ఇచ్చిన దేశములో మీ నివాసములకు తిరిగివెళ్లుడి.

yehO 22:4 ippuDu mee daevuDaina yehOvaa mee sahOdarulatO cheppinaTlu vaariki nemmadi kalugajaesiyunnaaDu. kaabaTTi meerippuDu yehOvaa saevakuDaina mOshae yordaanu avatala meeku svaasthyamugaa ichchina daeSamulO mee nivaasamulaku tirigiveLluDi.

యెహో 22:5 అయితే మీ పూర్ణహృదయముతోను మీ పూర్ణాత్మతోను మీ దేవుడైన యెహోవాను ప్రేమించుచు, ఆయన మార్గములన్నిటిలో నడుచుకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొనుచు, ఆయనను హత్తుకొని ఆయనను సేవించుచు, యెహోవా సేవకుడైన మోషే మీకాజ్ఞాపించిన ధర్మమును ధర్మశాస్త్రమును అనుసరించి నడుచుకొనుడి.

yehO 22:5 ayitae mee poorNahRdayamutOnu mee poorNaatmatOnu mee daevuDaina yehOvaanu praemiMchuchu, aayana maargamulanniTilO naDuchukonuchu, aayana aaj~nalanu gaikonuchu, aayananu hattukoni aayananu saeviMchuchu, yehOvaa saevakuDaina mOshae meekaaj~naapiMchina dharmamunu dharmaSaastramunu anusariMchi naDuchukonuDi.

యెహో 22:6 అతడీలాగు చెప్పిన తరువాత వారిని దీవించి వెళ్లనంపగా వారు తమ నివాసములకు పోయిరి.

yehO 22:6 ataDeelaagu cheppina taruvaata vaarini deeviMchi veLlanaMpagaa vaaru tama nivaasamulaku pOyiri.

యెహో 22:7 మోషే బాషానులో మనష్షే అర్ధగోత్రమునకును, యెహోషువ పడమటిదిక్కున యొర్దాను అద్దరిని వారి సహోదరులలో మిగిలిన అర్ధగోత్రమునకును స్వాస్థ్యములిచ్చిరి. మరియు యెహోషువ వారి నివాసములకు వారిని వెళ్లనంపినప్పుడు అతడు వారిని దీవించి వారితో ఇట్లనెను

yehO 22:7 mOshae baashaanulO manashshae ardhagOtramunakunu, yehOshuva paDamaTidikkuna yordaanu addarini vaari sahOdarulalO migilina ardhagOtramunakunu svaasthyamulichchiri. mariyu yehOshuva vaari nivaasamulaku vaarini veLlanaMpinappuDu ataDu vaarini deeviMchi vaaritO iTlanenu

యెహో 22:8 మీరు మిక్కిలి కలిమి గలవారై అతి విస్తారమైన పశువులతోను వెండితోను బంగారుతోను ఇత్తడితోను ఇనుముతోను అతివిస్తారమైన వస్త్రములతోను తిరిగి మీ నివాసములకు వెళ్లుచున్నారు. మీ శత్రువుల దోపుడు సొమ్మును మీరును మీ సహోదరులును కలిసి పంచుకొనుడి.

yehO 22:8 meeru mikkili kalimi galavaarai ati vistaaramaina paSuvulatOnu veMDitOnu baMgaarutOnu ittaDitOnu inumutOnu ativistaaramaina vastramulatOnu tirigi mee nivaasamulaku veLluchunnaaru. mee Satruvula dOpuDu sommunu meerunu mee sahOdarulunu kalisi paMchukonuDi.

యెహో 22:9 కాబట్టి రూబేనీయులును గాదీయులును మనష్షే అర్ధగోత్రపువారును యెహోవా మోషేద్వారా సెలవిచ్చిన మాటచొప్పున తాము స్వాధీనపరచుకొనిన స్వాస్థ్యభూమియైన గిలాదులోనికి వెళ్లుటకు కనాను దేశమందలి షిలోహులోనున్న ఇశ్రాయేలీయుల యొద్దనుండి బయలుదేరిరి. కనానుదేశమందున్న యొర్దాను ప్రదేశమునకు వచ్చినప్పుడు

yehO 22:9 kaabaTTi roobaeneeyulunu gaadeeyulunu manashshae ardhagOtrapuvaarunu yehOvaa mOshaedvaaraa selavichchina maaTachoppuna taamu svaadheenaparachukonina svaasthyabhoomiyaina gilaadulOniki veLluTaku kanaanu daeSamaMdali shilOhulOnunna iSraayaeleeyula yoddanuMDi bayaludaeriri. kanaanudaeSamaMdunna yordaanu pradaeSamunaku vachchinappuDu

యెహో 22:10 రూబేనీయులును గాదీయులును మనష్షే అర్ధగోత్రపువారును అక్కడ యొర్దాను దగ్గర ఒక బలిపీఠమును కట్టిరి. అది చూపునకు గొప్ప బలిపీఠమే.

yehO 22:10 roobaeneeyulunu gaadeeyulunu manashshae arthagOtrapuvaarunu akkaDa yordaanu daggara oka balipeeThamunu kaTTiri. adi choopunaku goppa balipeeThamae.

యెహో 22:11 అప్పుడు రూబేనీయులును గాదీయులును మనష్షే అర్ధగోత్రపువారును ఇశ్రాయేలీయుల యెదుటివైపున యొర్దాను ప్రదేశములో కనానుదేశము నెదుట బలిపీఠమును కట్టిరని ఇశ్రాయేలీయులకు వర్తమానము వచ్చెను.

yehO 22:11 appuDu roobaeneeyulunu gaadeeyulunu manashshae ardhagOtrapuvaarunu iSraayaeleeyula yeduTivaipuna yordaanu pradaeSamulO kanaanudaeSamu neduTa balipeeThamunu kaTTirani iSraayaeleeyulaku vartamaanamu vachchenu.

యెహో 22:12 ఇశ్రాయేలీయులు ఆ మాట వినినప్పుడు సమాజమంతయు వారితో యుద్ధము చేయుటకు షిలోహులో కూడి

yehO 22:12 iSraayaeleeyulu aa maaTa vininappuDu samaajamaMtayu vaaritO yuddhamu chaeyuTaku shilOhulO kooDi

యెహో 22:13 ఇశ్రాయేలీయులు గిలాదులోనున్న రూబేనీయుల యొద్దకును గాదీయుల యొద్దకును మనష్షే అర్ధగోత్రపువారి యొద్దకును యాజకుడగు ఎలియాజరు కుమారుడైన ఫీనెహాసును పంపిరి.

yehO 22:13 iSraayaeleeyulu gilaadulOnunna roobaeneeyula yoddakunu gaadeeyula yoddakunu manashshae ardhagOtrapuvaari yoddakunu yaajakuDagu eliyaajaru kumaaruDaina pheenehaasunu paMpiri.

యెహో 22:14 ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో ప్రతిదాని పితరుల కుటుంబపు ప్రధానుని, అనగా పదిమంది ప్రధానులను అతనితో కూడ పంపిరి, వారందరు ఇశ్రాయేలీయుల సమూహములలో తమ తమ పితరుల కుటుంబములకు ప్రధానులు.

yehO 22:14 iSraayaeleeyula gOtramulanniTilO pratidaani pitarula kuTuMbapu pradhaanuni, anagaa padimaMdi pradhaanulanu atanitO kooDa paMpiri, vaaraMdaru iSraayaeleeyula samoohamulalO tama tama pitarula kuTuMbamulaku pradhaanulu.

యెహో 22:15 వారు గిలాదుదేశములోనున్న రూబేనీయుల యొద్దకును గాదీయుల యొద్దకును మనష్షే అర్ధగోత్రపువారి యొద్దకును పోయి వారితో ఇట్లనిరి

yehO 22:15 vaaru gilaadudaeSamulOnunna roobaeneeyula yoddakunu gaadeeyula yoddakunu manashshae ardhagOtrapuvaari yoddakunu pOyi vaaritO iTlaniri

యెహో 22:16 యెహోవా సర్వ సమాజపువారు చెప్పుచున్నదేమనగా నేడు బలిపీఠమును కట్టుకొని నేడే యెహోవాను అనుసరించుట మాని, ఇశ్రాయేలీయుల దేవుని మీద మీరేల తిరుగుబాటు చేయుచున్నారు?

yehO 22:16 yehOvaa sarva samaajapuvaaru cheppuchunnadaemanagaa naeDu balipeeThamunu kaTTukoni naeDae yehOvaanu anusariMchuTa maani, iSraayaeleeyula daevuni meeda meeraela tirugubaaTu chaeyuchunnaaru?

యెహో 22:17 పెయోరు విషయములో మనము చేసిన దోషము మనకు చాలదా? అందుచేత యెహోవా సమాజములో తెగులు పుట్టెను గదా నేటివరకు మనము దానినుండి పవిత్రపరచుకొనకయున్నాము.

yehO 22:17 peyOru vishayamulO manamu chaesina dOshamu manaku chaaladaa? aMduchaeta yehOvaa samaajamulO tegulu puTTenu gadaa naeTivaraku manamu daaninuMDi pavitraparachukonakayunnaamu.

యెహో 22:18 మీరు ఈ దినమున యెహోవా వెంబడినుండి తొలగిపోవునట్టు నేడు యెహోవా మీద తిరుగబడి ద్రోహము చేసెదరేమి? ఆలాగైతె ఆయన ఇకమీదట ఇశ్రాయేలీయుల సర్వసమాజముమీద కోపపడును గదా?

yehO 22:18 meeru ee dinamuna yehOvaa veMbaDinuMDi tolagipOvunaTTu naeDu yehOvaa meeda tirugabaDi drOhamu chaesedaraemi? aalaagaite aayana ikameedaTa iSraayaeleeyula sarvasamaajamumeeda kOpapaDunu gadaa?

యెహో 22:19 మీ స్వాస్థ్యమైన దేశము అపవిత్రముగా నుండినయెడల యెహోవా మందిరముండు యెహోవా స్వాధీనదేశమునకు మీరు వచ్చి మా మధ్యను స్వాస్థ్యము తీసికొనుడి, మన దేవుడైన యెహోవా బలిపీఠము గాక వేరొక బలిపీఠమును కట్టుకొని యెహోవా మీద తిరుగబడకుడి, మా మీద తిరుగబడకుడి,

yehO 22:19 mee svaasthyamaina daeSamu apavitramugaa nuMDinayeDala yehOvaa maMdiramuMDu yehOvaa svaadheenadaeSamunaku meeru vachchi maa madhyanu svaasthyamu teesikonuDi, mana daevuDaina

yehOvaa balipeeThamu gaaka vaeroka balipeeThamunu kaTTukoni yehOvaa meeda tirugabaDakuDi, maa meeda tirugabaDakuDi,

యెహో 22:20 జెరహు కుమారుడైన ఆకాను ప్రతిష్ఠితమైన దాని విషయములో తిరుగబడినప్పుడు ఇశ్రాయేలీయుల సర్వసమాజము మీదికి కోపము రాలేదా? తన దోషమువలన ఆ మనుష్యుడొకడే మరణమాయెనా?

yehO 22:20 jerahu kumaaruDaina aakaanu pratishThitamaina daani vishayamulO tirugabaDinappuDu iSraayaeleeyula sarvasamaajamu meediki kOpamu raalaedaa? tana dOshamuvalana aa manushyuDokaDae maraNamaayenaa?

యెహో 22:21 అందుకు రూబేనీయులును గాదీయులును మనష్షే అర్ధగోత్రపువారును ఇశ్రాయేలీయుల ప్రధానులతో ఇచ్చిన ఉత్తరమేమనగా

yehO 22:21 aMduku roobaeneeyulunu gaadeeyulunu manashshae ardhagOtrapuvaarunu iSraayaeleeyula pradhaanulatO ichchina uttaramaemanagaa

యెహో 22:22 దేవుళ్లలో యెహోవా దేవుడు, దేవుళ్లలో యెహోవాయే దేవుడు; సంగతి ఆయనకు తెలియును, ఇశ్రాయేలీయులు తెలిసికొందురు, ద్రోహము చేతనైనను యెహోవామీద తిరుగుబాటు చేతనైనను మేము ఈ పని చేసినయెడల నేడు మమ్ము బ్రదుకనియ్యకుడి.

yehO 22:22 daevuLlalO yehOvaa daevuDu, daevuLlalO yehOvaayae daevuDu; saMgati aayanaku teliyunu, iSraayaeleeyulu telisikoMduru, drOhamu chaetanainanu yehOvaameeda tirugubaaTu chaetanainanu maemu ee pani chaesinayeDala naeDu mammu bradukaniyyakuDi.

యెహో 22:23 యెహోవాను అనుసరింపక తొలగిపోయి, దహనబలినైనను నైవేద్యమునైనను దానిమీద అర్పించుటకే గాని సమాధాన బలులను దానిమీద అర్పించుటకే గాని మేము ఈ బలిపీఠమును కట్టినయెడల యెహోవా తానే విమర్శ చేయునుగాక. వేరొక హేతువుచేతనే ఈ బలిపీఠమును కట్టితివిు.

yehO 22:23 yehOvaanu anusariMpaka tolagipOyi, dahanabalinainanu naivaedyamunainanu daanimeeda arpiMchuTakae gaani samaadhaana balulanu daanimeeda arpiMchuTakae gaani maemu ee balipeeThamunu kaTTinayeDala yehOvaa taanae vimarSa chaeyunugaaka. vaeroka haetuvuchaetanae ee balipeeThamunu kaTTitiviu.

యెహో 22:24 ఏమనగా రాబోవు కాలమున మీ సంతానపువారు మా సంతానపువారితో ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాతో మీకేమి సంబంధము?

yehO 22:24 aemanagaa raabOvu kaalamuna mee saMtaanapuvaaru maa saMtaanapuvaaritO iSraayaeleeyula daevuDaina yehOvaatO meekaemi saMbaMdhamu?

యెహో 22:25 రూబేనీయులారా గాదీయులారా, మీకును మాకును మధ్య యెహోవా యొర్దానును సరిహద్దుగా నియమించెను గదా యెహోవాయందు మీకు పాలేదియు లేదని చెప్పుటవలన మీ సంతానపువారు మా సంతానపువారిని యెహోవా విషయములో భయభక్తులులేని వారగునట్లు చేయుదురేమో అని భయపడి ఆ హేతువు చేతనే దీని చేసితివిు.

yehO 22:25 roobaeneeyulaaraa gaadeeyulaaraa, meekunu maakunu madhya yehOvaa yordaanunu sarihaddugaa niyamiMchenu gadaa yehOvaayaMdu meeku paalaediyu laedani cheppuTavalana mee saMtaanapuvaaru maa saMtaanapuvaarini yehOvaa vishayamulO bhayabhaktululaeni vaaragunaTlu chaeyuduraemO ani bhayapaDi aa haetuvu chaetanae deeni chaesitiviu.

యెహో 22:26 కాబట్టి మేము మనము బలిపీఠమును కట్టుటకు సిద్ధపరచుదము రండని చెప్పుకొంటిమి; అది దహనబలుల నర్పించుటకైనను బలి నర్పించుటకైనను కాదు.

yehO 22:26 kaabaTTi maemu manamu balipeeThamunu kaTTuTaku siddhaparachudamu raMDani cheppukoMTimi; adi dahanabalula narpiMchuTakainanu bali narpiMchuTakainanu kaadu.

యెహో 22:27 మన దహనబలుల విషయములోను బలుల విషయములోను సమాధానబలుల విషయములోను మనము యెహోవా సన్నిధిని ఆయన సేవచేయవలయు ననుటకు యెహోవాయందు మీకు పాలు ఏదియు లేదను మాట మీ సంతతివారు మా సంతతివారికి చెప్పజాలకుండునట్లు అది మాకును మీకును మన తరువాత మన మన తరములవారికిని మధ్య సాక్షియైయుండును.

yehO 22:27 mana dahanabalula vishayamulOnu balula vishayamulOnu samaadhaanabalula vishayamulOnu manamu yehOvaa sannidhini aayana saevachaeyavalayu nanuTaku yehOvaayaMdu meeku paalu aediyu laedanu maaTa mee saMtativaaru maa saMtativaariki cheppajaalakuMDunaTlu adi maakunu meekunu mana taruvaata mana mana taramulavaarikini madhya saakshiyaiyuMDunu.

యెహో 22:28 అందుకు మేము ఇకమీదట వారు మాతోనే గాని మా తరముల వారితోనే గాని అట్లు చెప్పినయెడల మేము మన పితరులు చేసిన బలిపీఠపు ఆకారమును చూడుడి; యిది దహనబలి నర్పించుటకు కాదు బలినర్పించుటకు కాదుగాని, మాకును మీకును మధ్య సాక్షియై యుండుటకే యని చెప్పుదమని అనుకొంటిమి.

yehO 22:28 aMduku maemu ikameedaTa vaaru maatOnae gaani maa taramula vaaritOnae gaani aTlu cheppinayeDala maemu mana pitarulu chaesina balipeeThapu aakaaramunu chooDuDi; yidi dahanabali narpiMchuTaku kaadu balinarpiMchuTaku kaadugaani, maakunu meekunu madhya saakshiyai yuMDuTakae yani cheppudamani anukoMTimi.

యెహో 22:29 ఆయన మందిరము నెదుటనున్న మన దేవుడైన యెహోవా బలిపీఠము తప్ప దహన బలులకైనను నైవేద్యములకైనను బలులకైనను వేరొక బలిపీఠమును కట్టునట్లు నేడు యెహోవాను అనుసరింపక తొలగిపోయినయెడల నేమి యెహోవామీద ద్రోహము చేసినయెడల నేమి మేము శాపగ్రస్తులమగుదుము గాక.

yehO 22:29 aayana maMdiramu neduTanunna mana daevuDaina yehOvaa balipeeThamu tappa dahana balulakainanu naivaedyamulakainanu balulakainanu vaeroka balipeeThamunu kaTTunaTlu naeDu yehOvaanu anusariMpaka tolagipOyinayeDala naemi yehOvaameeda drOhamu chaesinayeDala naemi maemu Saapagrastulamagudumu gaaka.

యెహో 22:30 ఫీనెహాసను యాజకుడును సమాజ ప్రధానులును, అనగా అతనితో ఉండిన ఇశ్రాయేలీయుల ప్రధానులును రూబేనీయులును గాదీయులును మనష్షీయులును చెప్పిన మాటలను విని సంతోషించిరి.

yehO 22:30 pheenehaasanu yaajakuDunu samaaja pradhaanulunu, anagaa atanitO uMDina iSraayaeleeyula pradhaanulunu roobaeneeyulunu gaadeeyulunu manashsheeyulunu cheppina maaTalanu vini saMtOshiMchiri.

యెహో 22:31 అప్పుడు యాజకుడైన ఎలియాజరు కుమారుడగు ఫీనెహాసు రూబేనీయులతోను గాదీయులతోను మనష్షీయులతోను మీరు యెహోవాకు విరోధముగా ఈ ద్రోహము చేయలేదు గనుక యెహోవా మన మధ్యనున్నాడని నేడు ఎరుగుదుము; ఇప్పుడు మీరు యెహోవా చేతిలోనుండి ఇశ్రాయేలీయులను విడిపించియున్నారని చెప్పెను.

yehO 22:31 appuDu yaajakuDaina eliyaajaru kumaaruDagu pheenehaasu roobaeneeyulatOnu gaadeeyulatOnu manashsheeyulatOnu meeru yehOvaaku virOdhamugaa ee drOhamu chaeyalaedu ganuka yehOvaa mana madhyanunnaaDani naeDu erugudumu; ippuDu meeru yehOvaa chaetilOnuMDi iSraayaeleeyulanu viDipiMchiyunnaarani cheppenu.

యెహో 22:32 యాజకుడైన ఎలియాజరు కుమారుడగు ఫీనెహాసును ప్రధానులును గిలాదులోని రూబేనీయుల యొద్దనుండియు, గాదీయుల యొద్దనుండియు ఇశ్రాయేలీయుల యొద్దకు తిరిగివచ్చి జనులకు ఆ మాట తెలియచెప్పగా

yehO 22:32 yaajakuDaina eliyaajaru kumaaruDagu pheenehaasunu pradhaanulunu gilaadulOni roobaeneeyula yoddanuMDiyu, gaadeeyula yoddanuMDiyu iSraayaeleeyula yoddaku tirigivachchi janulaku aa maaTa teliyacheppagaa

యెహో 22:33 ఇశ్రాయేలీయులు విని సంతోషించిరి. అప్పుడు ఇశ్రాయేలీయులు దేవుని స్తుతించి, రూబేనీయులును గాదీయులును నివసించు దేశమును పాడుచేయుటకు వారిమీద యుద్ధము చేయుట మానిరి.

yehO 22:33 iSraayaeleeyulu vini saMtOshiMchiri. appuDu iSraayaeleeyulu daevuni stutiMchi, roobaeneeyulunu gaadeeyulunu nivasiMchu daeSamunu paaDuchaeyuTaku vaarimeeda yuddhamu chaeyuTa maaniri.

యెహో 22:34 రూబేనీయులును గాదీయులును యెహోవాయే దేవుడనుటకు ఇది మనమధ్యను సాక్షియగునని దానికి ఏద అను పేరు పెట్టిరి.


yehO 22:34 roobaeneeyulunu gaadeeyulunu yehOvaayae daevuDanuTaku idi manamadhyanu saakshiyagunani daaniki aeda anu paeru peTTiri.

BIBLE Nestam
Disciples of JESUS

# yehOshuva

# adhyaayamu 23

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 23:1 చుట్టునున్న వారి శత్రువులలో ఎవరును వారిమీదికి రాకుండ యెహోవా ఇశ్రాయేలీయులకు నెమ్మది కలుగజేసినమీదట అనేక దినములైన తరువాత యెహోషువ బహు సంవత్సరములుగల వృద్ధుడాయెను.

yehO 23:1 chuTTununna vaari SatruvulalO evarunu vaarimeediki raakuMDa yehOvaa iSraayaeleeyulaku nemmadi kalugajaesinameedaTa anaeka dinamulaina taruvaata yehOshuva bahu saMvatsaramulugala vRddhuDaayenu.

యెహో 23:2 అప్పుడతడు ఇశ్రాయేలీయులనందరిని వారి పెద్దలను వారి ముఖ్యులను వారి న్యాయాధిపతులను వారి నాయకులను పిలిపించి వారితో ఇట్లనెను నేను బహు సంవత్సరములు గడచిన ముసలివాడను.

yehO 23:2 appuDataDu iSraayaeleeyulanaMdarini vaari peddalanu vaari mukhyulanu vaari nyaayaadhipatulanu vaari naayakulanu pilipiMchi vaaritO iTlanenu naenu bahu saMvatsaramulu gaDachina musalivaaDanu.

యెహో 23:3 మీ దేవుడైన యెహోవా మీ నిమిత్తము సమస్తజనములకు చేసినదంతయు మీరు చూచితిరి. మీ నిమిత్తము యుద్ధము చేసినవాడు మీ దేవుడైన యెహోవాయే.

yehO 23:3 mee daevuDaina yehOvaa mee nimittamu samastajanamulaku chaesinadaMtayu meeru choochitiri. mee nimittamu yuddhamu chaesinavaaDu mee daevuDaina yehOvaayae.

యెహో 23:4 చూడుడి, యొర్దాను మొదలుకొని తూర్పు దిక్కున మహాసముద్రము వరకు నేను నిర్మూలము చేసిన సమస్త జనముల దేశమును, మీ గోత్రముల స్వాస్థ్యముమధ్య మిగిలియున్న యీ జనముల దేశమును మీకు వంతుచీట్లవలన పంచిపెట్టితిని.

yehO 23:4 chooDuDi, yordaanu modalukoni toorpu dikkuna mahaasamudramu varaku naenu nirmoolamu chaesina samasta janamula daeSamunu, mee gOtramula svaasthyamumadhya migiliyunna yee janamula daeSamunu meeku vaMtucheeTlavalana paMchipeTTitini.

యెహో 23:5 మీ దేవుడైన యెహోవాయే వారిని మీ యెదుట నిలువకుండ వెళ్లగొట్టిన తరువాత మీ దేవుడైన యెహోవా మీతో సెలవిచ్చినట్లు మీరు వారి దేశమును స్వాధీనపరచుకొందురు.

yehO 23:5 mee daevuDaina yehOvaayae vaarini mee yeduTa niluvakuMDa veLlagoTTina taruvaata mee daevuDaina yehOvaa meetO selavichchinaTlu meeru vaari daeSamunu svaadheenaparachukoMduru.

యెహో 23:6 కాబట్టి మీరు మోషే ధర్మశాస్త్రగ్రంథములో వ్రాయబడినదంతటిని గైకొని అనుసరించుటకు మనస్సు దృఢము చేసికొని, యెడమకు గాని కుడికి గాని దానినుండి తొలగిపోక

yehO 23:6 kaabaTTi meeru mOshae dharmaSaastragraMthamulO vraayabaDinadaMtaTini gaikoni anusariMchuTaku manassu dRDhamu chaesikoni, yeDamaku gaani kuDiki gaani daaninuMDi tolagipOka

యెహో 23:7 మీయొద్ద మిగిలియున్న యీ జనుల సహవాసము చేయక వారి దేవతల పేళ్లను ఎత్తక వాటి తోడని ప్రమాణము చేయక వాటిని పూజింపక వాటికి నమస్కరింపక

yehO 23:7 meeyodda migiliyunna yee janula sahavaasamu chaeyaka vaari daevatala paeLlanu ettaka vaaTi tODani pramaaNamu chaeyaka vaaTini poojiMpaka vaaTiki namaskariMpaka

యెహో 23:8 మీరు నేటివరకు చేసినట్లు మీ దేవుడైన యెహోవాను హత్తుకొని యుండవలెను.

yehO 23:8 meeru naeTivaraku chaesinaTlu mee daevuDaina yehOvaanu hattukoni yuMDavalenu.

యెహో 23:9 యెహోవా బలముగల గొప్ప జనములను మీ యెదుటనుండి కొట్టివేసియున్నాడు, మీ యెదుట నేటివరకును ఏ మనుష్యుడును నిలిచియుండలేదు.

yehO 23:9 yehOvaa balamugala goppa janamulanu mee yeduTanuMDi koTTivaesiyunnaaDu, mee yeduTa naeTivarakunu ae manushyuDunu nilichiyuMDalaedu.

యెహో 23:10 మీ దేవుడైన యెహోవా మీకిచ్చిన మాటచొప్పున తానే మీకొరకు యుద్ధము చేయువాడు గనుక మీలో ఒకడు వేయిమందిని తరుమును

yehO 23:10 mee daevuDaina yehOvaa meekichchina maaTachoppuna taanae meekoraku yuddhamu chaeyuvaaDu ganuka meelO okaDu vaeyimaMdini tarumunu

యెహో 23:11 కాబట్టి మీరు బహు జాగ్రత్తపడి మీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను.

yehO 23:11 kaabaTTi meeru bahu jaagrattapaDi mee daevuDaina yehOvaanu praemiMpavalenu.

యెహో 23:12 అయితే మీరు వెనుకకు తొలగి మీయొద్ద మిగిలియున్న యీ జనములను హత్తుకొని వారితో వియ్యమంది, వారితో మీరును మీతో వారును సాంగత్యము చేసినయెడల

yehO 23:12 ayitae meeru venukaku tolagi meeyodda migiliyunna yee janamulanu hattukoni vaaritO viyyamaMdi, vaaritO meerunu meetO vaarunu saaMgatyamu chaesinayeDala

యెహో 23:13 మీ దేవుడైన యెహోవా మీ యెదుటనుండి యీ జనములను కొట్టివేయుట మానును. మీ దేవుడైన యెహోవా మీకిచ్చిన యీ మంచి దేశములో ఉండకుండ మీరు నశించువరకు వారు మీకు ఉరిగాను బోనుగాను మీ ప్రక్కలమీద కొరడాలుగాను మీ కన్నులలో ముళ్లుగాను ఉందురు.

yehO 23:13 mee daevuDaina yehOvaa mee yeduTanuMDi yee janamulanu koTTivaeyuTa maanunu. mee daevuDaina yehOvaa meekichchina yee maMchi daeSamulO uMDakuMDa meeru naSiMchuvaraku vaaru meeku urigaanu bOnugaanu mee prakkalameeda koraDaalugaanu mee kannulalO muLlugaanu uMduru.

యెహో 23:14 ఇదిగో నేడు నేను సర్వలోకుల మార్గమున వెళ్లుచున్నాను. మీ దేవుడైన యెహోవా మీ విషయమై సెలవిచ్చిన మంచి మాటలన్నిటిలో ఒక్కటియైనను తప్పియుండలేదని మీరు అనుభవపూర్వకముగా ఎరుగుదురు; అవి అన్నియు మీకు కలిగెను, వాటిలో ఒక్కటియైనను తప్పియుండలేదు.

yehO 23:14 idigO naeDu naenu sarvalOkula maargamuna veLluchunnaanu. mee daevuDaina yehOvaa mee vishayamai selavichchina maMchi maaTalanniTilO okkaTiyainanu tappiyuMDalaedani meeru anubhavapoorvakamugaa eruguduru; avi anniyu meeku kaligenu, vaaTilO okkaTiyainanu tappiyuMDalaedu.

యెహో 23:15 అయితే మీ దేవుడైన యెహోవా మీతో చెప్పిన మేలంతయు మీకు కలిగిన ప్రకారము మీ దేవుడైన యెహోవా మీ కిచ్చిన యీ మంచి దేశములో ఉండకుండ ఆయన మిమ్ము నశింపజేయువరకు యెహోవా మీ మీదికి కీడంతయు రాజేయును.

yehO 23:15 ayitae mee daevuDaina yehOvaa meetO cheppina maelaMtayu meeku kaligina prakaaramu mee daevuDaina yehOvaa mee kichchina yee maMchi daeSamulO uMDakuMDa aayana mimmu naSiMpajaeyuvaraku yehOvaa mee meediki keeDaMtayu raajaeyunu.

యెహో 23:16 మీరు మీ దేవుడైన యెహోవా మీకు నియమించిన ఆయన నిబంధనను మీరి యితర దేవతలను పూజించి వాటికి నమస్కరించినయెడల యెహోవా కోపము మీ మీద మండును గనుక ఆయన మీకిచ్చిన యీ మంచి దేశములో నుండకుండ మీరు శీఘ్రముగా నశించిపోవుదురు.

yehO 23:16 meeru mee daevuDaina yehOvaa meeku niyamiMchina aayana nibaMdhananu meeri yitara daevatalanu poojiMchi vaaTiki namaskariMchinayeDala yehOvaa kOpamu mee meeda maMDunu ganuka


aayana meekichchina yee maMchi daeSamulO nuMDakuMDa meeru Seeghramugaa naSiMchipOvuduru.

BIBLE Nestam
*Disciples of JESUS*

# yehOshuva

## adhyaayamu 24

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

యెహో 24:1 యెహోషువ ఇశ్రాయేలీయుల గోత్రముల వారినందరిని షెకెములో పోగుచేసి, వారి పెద్దలను వారి ప్రధానులను వారి న్యాయాధిపతులను వారి నాయకులను పిలిపింపగా వారు వచ్చి దేవుని సన్నిధిని నిలిచిరి.

yehO 24:1 yehOshuva iSraayaeleeyula gOtramula vaarinaMdarini shekemulO pOguchaesi, vaari peddalanu vaari pradhaanulanu vaari nyaayaadhipatulanu vaari naayakulanu pilipiMpagaa vaaru vachchi daevuni sannidhini nilichiri.

యెహో 24:2 యెహోషువ జనులందరితో ఇట్లనెను ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా చెప్పునదేమనగా ఆదికాలమునుండి మీ పితరులు, అనగా అబ్రాహాముకును నాహోరుకును తండ్రియైన తెరహు కుటుంబికులు నది (యూఫ్రటీసు) అద్దరిని నివసించి యితర దేవతలను పూజించిరి.

yehO 24:2 yehOshuva janulaMdaritO iTlanenu iSraayaeleeyula daevuDaina yehOvaa cheppunadaemanagaa aadikaalamunuMDi mee pitarulu, anagaa abraahaamukunu naahOrukunu taMDriyaina terahu kuTuMbikulu nadi (yoophraTeesu) addarini nivasiMchi yitara daevatalanu poojiMchiri.

యెహో 24:3 అయితే నేను నది అద్దరినుండి మీ పితరుడైన అబ్రాహామును తోడుకొని వచ్చి కనాను దేశమందంతట సంచరింపజేసి, అతనికి సంతానమును విస్తరింపజేసి, అతనికి ఇస్సాకును ఇచ్చితిని.

yehO 24:3 ayitae naenu nadi addarinuMDi mee pitaruDaina abraahaamunu tODukoni vachchi kanaanu daeSamaMdaMtaTa saMchariMpajaesi, ataniki saMtaanamunu vistariMpajaesi, ataniki issaakunu ichchitini.

యెహో 24:4 ఇస్సాకునకు నేను యాకోబు ఏశావుల నిచ్చితిని. శేయీరు మన్యములను స్వాధీనపరచుకొనునట్లు వాటిని ఏశావు కిచ్చితిని. యాకోబును అతని కుమారులును ఐగుప్తులోనికి దిగిపోయిరి.

yehO 24:4 issaakunaku naenu yaakObu aeSaavula nichchitini. Saeyeeru manyamulanu svaadheenaparachukonunaTlu vaaTini aeSaavu kichchitini. yaakObunu atani kumaarulunu aiguptulOniki digipOyiri.

యెహో 24:5 తరువాత నేను మోషే అహరోనులను పంపి, దాని మధ్యను నేను చేసిన క్రియలవలన ఐగుప్తీయులను హతముచేసి మిమ్మును వెలుపలికి రప్పించితిని.

yehO 24:5 taruvaata naenu mOshae aharOnulanu paMpi, daani madhyanu naenu chaesina kriyalavalana aigupteeyulanu hatamuchaesi mimmunu velupaliki rappiMchitini.

యెహో 24:6 నేను ఐగుప్తులోనుండి మీ తండ్రులను రప్పించినప్పుడు మీరు సముద్రమునొద్దకు రాగా ఐగుప్తీయులు రథములతోను రౌతులతోను మీ తండ్రులను ఎఱ్ఱసముద్రమువరకు తరిమిరి.

yehO 24:6 naenu aiguptulOnuMDi mee taMDrulanu rappiMchinappuDu meeru samudramunoddaku raagaa aigupteeyulu rathamulatOnu rautulatOnu mee taMDrulanu e~r~rasamudramuvaraku tarimiri.

యెహో 24:7 వారు యెహోవాకు మొఱ్ఱపెట్టినప్పుడు ఆయన మీకును ఐగుప్తీయులకును మధ్య చీకటి కల్పించి సముద్రమును వారిమీదికి రప్పించి వారిని ముంచివేసెను. ఐగుప్తు దేశములో నేను చేసినదానిని మీరు కన్నులార చూచితిరి. అటుతరువాత మీరు బహు దినములు అరణ్యములో నివసించితిరి.

yehO 24:7 vaaru yehOvaaku mo~r~rapeTTinappuDu aayana meekunu aigupteeyulakunu madhya cheekaTi kalpiMchi samudramunu vaarimeediki rappiMchi vaarini muMchivaesenu. aiguptu daeSamulO naenu chaesinadaanini meeru kannulaara choochitiri. aTutaruvaata meeru bahu dinamulu araNyamulO nivasiMchitiri.

యెహో 24:8 యొర్దాను అద్దరిని నివసించిన అమోరీయుల దేశమునకు నేను మిమ్మును రప్పించినప్పుడు వారు మీతో యుద్ధము చేయగా నేను మీచేతికి వారిని అప్పగించితిని, మీరు వారి దేశమును స్వాధీనపరచుకొంటిరి, వారు మీ యెదుట నిలువకుండ వారిని నశింపజేసితిని.

yehO 24:8 yordaanu addarini nivasiMchina amOreeyula daeSamunaku naenu mimmunu rappiMchinappuDu vaaru meetO yuddhamu chaeyagaa naenu meechaetiki vaarini appagiMchitini, meeru vaari daeSamunu svaadheenaparachukoMTiri, vaaru mee yeduTa niluvakuMDa vaarini naSiMpajaesitini.

యెహో 24:9 తరువాత మోయాబు రాజును సిప్పోరు కుమారుడునైన బాలాకు లేచి ఇశ్రాయేలీయులతో యుద్ధముచేసి మిమ్ము శపించుటకు బెయోరు కుమారుడైన బిలామును పిలువనంపగా

yehO 24:9 taruvaata mOyaabu raajunu sippOru kumaaruDunaina baalaaku laechi iSraayaeleeyulatO yuddhamuchaesi mimmu SapiMchuTaku beyOru kumaaruDaina bilaamunu piluvanaMpagaa

యెహో 24:10 నేను బిలాము మనవి విననొల్లనైతిని గనుక అతడు మిమ్మును దీవించుచునే వచ్చెను. అతని చేతినుండి నేనే మిమ్మును విడిపించితిని.

yehO 24:10 naenu bilaamu manavi vinanollanaitini ganuka ataDu mimmunu deeviMchuchunae vachchenu. atani chaetinuMDi naenae mimmunu viDipiMchitini.

యెహో 24:11 మీరు యొర్దాను దాటి యెరికో దగ్గరకు వచ్చినప్పుడు యెరికోకు యజమానులగు అమోరీయులు పెరిజ్జీయులు కనానీయులు హిత్తీయులు గిర్గాషీయులు హివ్వీయులు యెబూసీయులనువారు మీతో యుద్ధము చేయగా నేను వారిని మీచేతికప్పగించితిని.

yehO 24:11 meeru yordaanu daaTi yerikO daggaraku vachchinappuDu yerikOku yajamaanulagu amOreeyulu perijjeeyulu kanaaneeyulu heetteeyulu girgaasheeyulu hivveeyulu yebooseeyulanuvaaru meetO yuddhamu chaeyagaa naenu vaarini meechaetikappagiMchitini.

యెహో 24:12 మరియు నేను మీకు ముందుగా కందిరీగలను పంపితిని; నీ ఖడ్గము కాదు నీ విల్లు కాదు గాని అవే అమోరీయుల రాజుల నిద్దరిని తోలివేసెను. మీరు సేద్యము చేయని దేశమును

yehO 24:12 mariyu naenu meeku muMdugaa kaMdireegalanu paMpitini; nee khaDgamu kaadu nee villu kaadu gaani avae amOreeyula raajula niddarini tOlivaesenu. meeru saedyamu chaeyani daeSamunu

యెహో 24:13 మీరు కట్టని పట్టణములను మీకిచ్చియున్నాను. మీరు వాటిలో నివసించుచున్నారు. మీరు నాటని ద్రాక్షతోటల పండ్లను ఒలీవతోటల పండ్లను తినుచున్నారు.

yehO 24:13 meeru kaTTani paTTaNamulanu meekichchiyunnaanu. meeru vaaTilO nivasiMchuchunnaaru. meeru naaTani draakshatOTala paMDlanu oleevatOTala paMDlanu tinuchunnaaru.

యెహో 24:14 కాబట్టి మీరు యెహోవాయందు భయభక్తులు గలవారై, ఆయనను నిష్కపటముగాను సత్యముగాను సేవించుచు, మీ పితరులు నది అద్దరిని ఐగుప్తులోను సేవించిన దేవతలను తొలగద్రోసి యెహోవానే సేవించుడి.

yehO 24:14 kaabaTTi meeru yehOvaayaMdu bhayabhaktulu galavaarai, aayananu nishkapaTamugaanu satyamugaanu saeviMchuchu, mee pitarulu nadi addarini aiguptulOnu saeviMchina daevatalanu tolagadrOsi yehOvaanae saeviMchuDi.

యెహో 24:15 యెహోవాను సేవించుట మీ దృష్టికి కీడని తోచినయెడల మీరు ఎవని సేవించెదరో, నది అద్దరిని మీ పితరులు సేవించిన దేవతలను సేవించెదరో, అమోరీయుల దేశమున మీరు

నివసించుచున్నారే వారి దేవతలను సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి; మీరెవరిని సేవింప కోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము అనెను.

yehO 24:15 yehOvaanu saeviMchuTa mee dRshTiki keeDani tOchinayeDala meeru evani saeviMchedarO, nadi addarini mee pitarulu saeviMchina daevatalanu saeviMchedarO, amOreeyula daeSamuna meeru nivasiMchuchunnaarae vaari daevatalanu saeviMchedarO naeDu meeru kOrukonuDi; meerevarini saeviMpa kOrukoninanu naenunu naa yiMTivaarunu yehOvaanu saeviMchedamu anenu.

యెహో 24:16 అందుకు ప్రజలు యెహోవాను విసర్జించి యితర దేవతలను సేవించినయెడల మేము శాపగ్రస్తుల మగుదుము గాక.

yehO 24:16 aMduku prajalu yehOvaanu visarjiMchi yitara daevatalanu saeviMchinayeDala maemu Saapagrastula magudumu gaaka.

యెహో 24:17 ఐగుప్తుదేశమను దాసుల గృహములోనుండి మనలను మన తండ్రులను రప్పించి, మన కన్నులయెదుట ఆ గొప్ప సూచకక్రియలను చేసి, మనము నడిచిన మార్గములన్నిటిలోను, మనము వెళ్లిన ప్రజలందరిమధ్యను మనలను కాపాడిన యెహోవాయే మన దేవుడు.

yehO 24:17 aiguptudaeSamanu daasula gRhamulOnuMDi manalanu mana taMDrulanu rappiMchi, mana kannulayeduTa aa goppa soochakakriyalanu chaesi, manamu naDichina maargamulanniTilOnu, manamu veLlina prajalaMdarimadhyanu manalanu kaapaaDina yehOvaayae mana daevuDu.

యెహో 24:18 యెహోవా ఆ దేశములో నివసించిన అమోరీయులు మొదలైన ప్రజలందరు మనయెదుట నిలువకుండ వారిని తోలివేసినవాడు; యెహోవానే సేవించెదము; ఆయనయే మా దేవుడని ప్రత్యుత్తరమిచ్చిరి.

yehO 24:18 yehOvaa aa daeSamulO nivasiMchina amOreeyulu modalaina prajalaMdaru manayeduTa niluvakuMDa vaarini tOlivaesinavaaDu; yehOvaanae saeviMchedamu; aayanayae maa daevuDani pratyuttaramichchiri.

యెహో 24:19 అందుకు యెహోషువ యెహోవా పరిశుద్ధ దేవుడు, రోషముగల దేవుడు, ఆయన మీ అపరాధములను మీ పాపములను పరిహరింపనివాడు, మీరాయనను సేవింపలేరు.

yehO 24:19 aMduku yehOshuva yehOvaa pariSuddha daevuDu, rOshamugala daevuDu, aayana mee aparaadhamulanu mee paapamulanu parihariMpanivaaDu, meeraayananu saeviMpalaeru.

యెహో 24:20 మీరు యెహోవాను విసర్జించి అన్యదేవతలను సేవించినయెడల ఆయన మీకు మేలు చేయువాడైనను మనస్సు త్రిప్పుకొని మీకు కీడుచేసి మిమ్మును క్షీణింపజేయుననగా

yehO 24:20 meeru yehOvaanu visarjiMchi anyadaevatalanu saeviMchinayeDala aayana meeku maelu chaeyuvaaDainanu manassu trippukoni meeku keeDuchaesi mimmunu ksheeNiMpajaeyunanagaa

యెహో 24:21 జనులు అట్లు కాదు, మేము యెహోవానే సేవించెదమని యెహోషువతో చెప్పిరి.

yehO 24:21 janulu aTlu kaadu, maemu yehOvaanae saeviMchedamani yehOshuvatO cheppiri.

యెహో 24:22 అప్పుడు యెహోషువ మీరు యెహోవానే సేవించెదమని ఆయనను కోరుకొన్నందుకు మిమ్మునుగూర్చి మీరే సాక్షులై యున్నారనగా వారు మేము సాక్షులమే అనిరి.

yehO 24:22 appuDu yehOshuva meeru yehOvaanae saeviMchedamani aayananu kOrukonnaMduku mimmunugoorchi meerae saakshulai yunnaaranagaa vaaru maemu saakshulamae aniri.

యెహో 24:23 అందుకతడు ఆలాగైతే మీ మధ్యనున్న అన్యదేవతలను తొలగద్రోసి, ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాతట్టు మీ హృదయమును త్రిప్పుకొనుడని చెప్పెను.

yehO 24:23 aMdukataDu aalaagaitae mee madhyanunna anyadaevatalanu tolagadrOsi, iSraayaeleeyula daevuDaina yehOvaataTTu mee hRdayamunu trippukonuDani cheppenu.

యెహో 24:24 అందుకు జనులు మన దేవుడైన యెహోవానే సేవించెదము, ఆయన మాటయే విందుమని యెహోషువతో చెప్పిరి.

yehO 24:24 aMduku janulu mana daevuDaina yehOvaanae saeviMchedamu, aayana maaTayae viMdumani yehOshuvatO cheppiri.

యెహో 24:25 అట్లు యెహోషువ ఆ దినమున ప్రజలతో నిబంధన చేసి వారికి షెకెములో కట్టడను విధిని నియమించి

yehO 24:25 aTlu yehOshuva aa dinamuna prajalatO nibaMdhana chaesi vaariki shekemulO kaTTaDanu vidhini niyamiMchi

యెహో 24:26 దేవుని ధర్మశాస్త్రగ్రంథములో ఆ వాక్యములను వ్రాయించి పెద్ద రాతిని తెప్పించి యెహోవా పరిశుద్ధస్థలములోనున్న సిందూర వృక్షముక్రింద దాని నిలువబెట్టి

yehO 24:26 daevuni dharmaSaastragraMthamulO aa vaakyamulanu vraayiMchi pedda raatini teppiMchi yehOvaa pariSuddhasthalamulOnunna siMdoora vRkshamukriMda daani niluvabeTTi

యెహో 24:27 జనులందరితో ఇట్లనెను ఆలోచించుడి, యెహోవా మనతో చెప్పిన మాటలన్నియు ఈ రాతికి వినబడెను గనుక అది మనమీద సాక్షిగా ఉండును. మీరు మీ దేవుని విసర్జించినయెడల అది మీమీద సాక్షిగా ఉండును.

yehO 24:27 janulaMdaritO iTlanenu aalOchiMchuDi, yehOvaa manatO cheppina maaTalanniyu ee raatiki vinabaDenu ganuka adi manameeda saakshigaa uMDunu. meeru mee daevuni visarjiMchinayeDala adi meemeeda saakshigaa uMDunu.

యెహో 24:28 అప్పుడు యెహోషువ ప్రజలను తమ స్వాస్థ్యములకు వెళ్లనంపెను.

yehO 24:28 appuDu yehOshuva prajalanu tama svaasthyamulaku veLlanaMpenu.

యెహో 24:29 ఈ సంగతులు జరిగిన తరువాత నూను కుమారుడును యెహోవా దాసుడునైన యెహోషువ నూటపది సంవత్సరముల వయస్సు గలవాడై మృతినొందెను.

yehO 24:29 ee saMgatulu jarigina taruvaata noonu kumaaruDunu yehOvaa daasuDunaina yehOshuva nooTapadi saMvatsaramula vayassu galavaaDai mRtinoMdenu.

యెహో 24:30 అతని స్వాస్థ్యపు సరిహద్దులోనున్న తిమ్నత్సెరహులో అతడు పాతిపెట్టబడెను. అది ఎఫ్రాయిమీయుల మన్యములోని గాయషు కొండకు ఉత్తర దిక్కున నున్నది.

yehO 24:30 atani svaasthyapu sarihaddulOnunna timnatserahulO ataDu paatipeTTabaDenu. adi ephraayimeeyula manyamulOni gaayashu koMDaku uttara dikkuna nunnadi.

యెహో 24:31 యెహోషువ దినములన్నిటను యెహోషువ తరువాత ఇంక బ్రతికి యెహోవా ఇశ్రాయేలీయులకొరకు చేసిన క్రియలన్నిటిని ఎరిగిన పెద్దల దినములన్నిటను ఇశ్రాయేలీయులు యెహోవాను సేవించుచు వచ్చిరి.

yehO 24:31 yehOshuva dinamulanniTanu yehOshuva taruvaata iMka bratiki yehOvaa iSraayaeleeyulakoraku chaesina kriyalanniTini erigina peddala dinamulanniTanu iSraayaeleeyulu yehOvaanu saeviMchuchu vachchiri.

యెహో 24:32 ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనుండి తెచ్చిన యోసేపు ఎముకలను షెకెములో, అనగా యాకోబు నూరు వరహాలకు షెకెము తండ్రియైన హమోరు కుమారులయొద్ద కొనిన చేని భాగములో వారు పాతిపెట్టిరి. అవి యోసేపు పుత్రులకు ఒక స్వాస్థ్యముగా ఉండెను.

yehO 24:32 iSraayaeleeyulu aiguptulOnuMDi techchina yOsaepu emukalanu shekemulO, anagaa yaakObu nooru varahaalaku shekemu taMDriyaina hamOru kumaarulayodda konina chaeni bhaagamulO vaaru paatipeTTiri. avi yOsaepu putrulaku oka svaasthyamugaa uMDenu.

యెహో 24:33 మరియు అహరోను కుమారుడైన ఎలియాజరు మృతినొందినప్పుడు ఎఫ్రాయిామీయుల మన్యప్రదేశములో అతని కుమారుడైన ఫీనెహాసునకు ఇయ్యబడిన ఫీనెహాసుగిరిలో జనులు అతని పాతిపెట్టిరి.

yehO 24:33 mariyu aharOnu kumaaruDaina eliyaajaru mRtinoMdinappuDu ephraayeemeeyula manyapradaeSamulO atani kumaaruDaina pheenehaasunaku iyyabaDina pheenehaasugirilO janulu atani paatipeTTiri.